ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఒంగోలు

fb.com/vaartha Digital

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

2-9-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 212 పేజీలు: 12 వెల: 6.50

షాంఘై సహకార సదస్సులో నెగ్గిన భారత్ పంతం
రష్యా చమురు కొనుగోళ్లలో ఉల్లంఘనలు లేవు: భారత్ 9

## భూ విలయం!



సోమవారం అఫ్ఘానిస్థాన్‌లోని కునార్ ప్రాంతంలో పెను భూకంపం ధాటికి ఇళ్లు నేలమట్టమైన దృశ్యం

# అఫ్ఘాన్‌లో తీవ్ర భూకంపం

- మృతులు 800మంది పైనే
- 3 వేల మందికి పైగా గాయాలు
- పలు గ్రామాల్లో ఇళ్లు నేలమట్టం
- నాలుగు ప్రావిన్స్‌లకు భారీ నష్టం
- తీవ్ర సంక్షోభానికి గురైన అఫ్ఘాన్‌ను ఆదుకుంటాం: ప్రధాని మోడీ

**కాబూల్,సెప్టెంబరు 1:** అఫ్ఘానిస్థాన్‌లో ఘోర ప్రకృతి విపత్తు సంభవించింది. గంటల వ్యవధిలో ఐదుసార్లు భూకంపం రావడంతో భారీగా ప్రాననష్టం సంభవించింది. ఆదివారం రాత్రి 11.47 గంటల ప్రాంతంలో పాకిస్థాన్ సరి హద్దుల్లో ఉన్న కునార్ ప్రావిన్స్‌లో 6.0 తీవ్రతతో భారీ భూకంపం వచ్చింది. నంగర్హార్ ప్రావిన్స్‌లోని జలాలా బాద్‌కు 27 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నదని ఎన్‌సీఎస్ వెల్లడించింది. దీంతో కునార్, లాఘ్ మన్ ప్రావిన్సుల్లో భూ ప్రకంపనలు సంభవించాయి. చాలా చోట్ల భవనాలు కుప్ప కూలిపోయాయి. దీంతో ఇప్పటి వరకు 800 మందికి పైగా మరణించా౦ని మరో



>>2



భూకంపంలో తీవ్రంగా గాయపడినవారిని ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యం

# ప్రజారోగ్యానికి 'సంజీవని'

### బిల్ గేట్స్, టిసిఎస్ సహకారంతో కొత్తపథకం
### మూడేళ్లలో గాలేరు-నగరి పూర్తి
### ప్రజల అండదండలతో 30యేళ్ల సేవ చేశా
### నా బలం, బలగం ప్రజలే: సిఎం చంద్రబాబు



సోమవారం బోయినపల్లి ప్రజావేదిక సభలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

**రాజంపేట, సెప్టెంబరు1 ప్రభాతవార్త:** రామాయణంలో లక్ష్మణుడు స్పృహతప్పి పడిపోతే సంజీవని మొక్క తెస్తేనే బతుకుతాడని చెప్పారు. హనుమంతుడు సంజీవని మొక్క ఏదో తెలియక ఏకంగా పర్వతాన్ని తెచ్చాడు. సంజీవని మొక్కతో వైద్యం చేస్తే లక్ష్మణుడు బతికాడు. నేను కూడా రాష్ట్రంలో ప్రజల సంపూర్ణ ఆరోగ్యం కోసం బిల్ గేట్స్, టిసిఎస్ సహకారంతో సంజీవని పథకాన్ని త్వరలో ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. సంజీవని పథకం సక్సెస్ అయితే రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యానికి డోకా ఉండదు. తన జీవితంలో ఈ పథకం మధురమైన జ్ఞాపకంగా నిలిచిపోతుందని ఇంతకంటే జీవితంలో ఇంకేమి కోరుకోనని పేర్కొన్నారు. సోమవారం అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం బోయినపల్లిలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో చంద్రబాబు మాట్లాడుతూ నా బలం, బలగం ప్రజలే అన్నారు. రాష్ట్ర ప్రజల అండదండలతోనే సీఎంగా 30 ఏళ్లసేవ చేయగలిగానన్నారు. తన రాజకీయ జీవి తంలో నేను ఏనాడూ విశ్రాంతి తీసుకోలేదు. రాష్ట్ర ప్రజలకు బంగారు భవిష్యత్తు అందించాలనేదే నా ఆశయం అన్నారు. పేదవాడి జీవితాల్లో వెలుగులు నింపాలనేదే మా లక్ష్యం. అభివృద్ధి జరగాలి, ఆదాయం పెరగాలి.సంపద సృష్టించి అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఆర్థిక సంస్కరణలు అమలు చేస్తేనే మార్పులు వస్తాయి. రాయలసీమ ఇకనుంచి రాళ్లసీమ కాదు.రతనాల సీమ సంపద సృష్టించడం చేతనైతే సంక్షేమ పథకాలు అమలు చేయ వచ్చు. అప్పులు చేసిన ఏ కుటుంబం కూడా బాగుపడదు. జగన్ ఐదేళ్ల పాలనలో 10లక్షల కోట్లు అప్పుచేసి వెళ్లాడు. ఆదాయం పెంచుకున్నప్పుడే జీవితాల్లో మార్పుసాధ్యం. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా తెలుగువాళ్లు కనిపిస్తారు. ఉన్నతవిద్య, ఉపాధి, వ్యాపారాల కోసం విదేశాలకు వెళ్తున్నారు. రాష్ట్ర విభజన మనకు తర్వాత అనేక కష్టాలు వచ్చాయి 2014-19 మధ్య దేశంలో ఎక్కడా జరగని అభివృద్ధిని చేసి చూపించామన్నారు. వైసిపి వచ్చి విధ్వంసం సృష్టించింది. నేను నిలబెట్టడం, ఎవడో ఒకడు వచ్చి పడగొడుతున్నారు. ఇక ఇలా కొనసాగకూడదు. ప్రజల్లో మార్పు రావాలి. పనిచేసేవారికి అండగా నిలవాలి. మంచి ప్రభుత్వం ఏదో తెలుసుకోవాలి. మంచిని మంచి అనాలి. చెడును చెడు అనాలి. తప్పు చేస్తే ఉపేక్షించకూడదు.అప్పుడే ప్రజలకు మేలు జరుగుతుంది. రాష్ట్రంలో మరొకసారి విధ్వంసం,అరాచకాలు చేసే ప్రభుత్వం రాకుండా చూడాల్సిన బాధ్యత ప్రజలదే అన్నారు. ప్రజల కోసమే జనసేన, బిజెపిలతో చేతులు కలిపి రాష్ట్ర పునర్ నిర్మాణానికి ప్రతిన పూనామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలకు మళ్లీ స్వేచ్ఛ వచ్చింది.మొన్నటి ఎన్నికల్లో ప్రజలు కూడా ఎంతో విజ్ఞత చూపించారు.దేశాభివృద్ధికి ప్రధాని మోడీ అనేక సంస్కరణలు తెస్తున్నారు. దేశాభివృద్ధిలో మన రాష్ట్రం కీలకపాత్ర పోషించాలి.గత పాలకులు అధికారాన్ని స్వార్థ ప్రయోజనాలకు వాడుకున్నారు.మా పార్టీ ఎప్పుడూ ప్రజల కోసమే అధికారం ఉపయోగిస్తోంది. గత పాలకులు రాయలసీమలో రక్తంపారించారు. మేం వచ్చాక రాయలసీమలో సాగునీరు పారిస్తున్నాం.ఆడవాళ్లపై అఘాయిత్యాలు చేస్తే అదే మీకు చివరిరోజు అవుతుందని హెచ్చరించారు. కష్టాల్లో ఉన్న మామిడి రైతులను మేం ఆదుకున్నాం. కిలోకు నాలుగు రూపాయలు సబ్సిడీ ఇచ్చాం. అయితే మామిడికాయలు రోడ్డుపై పోసి వైసీపీ నేతలు డ్రామాలు ఆడారనిమండిపడ్డారు. మూడేళ్లలో గాలేరు నగరి ప్రాజెక్టును కడప, రాజంపేట

>>2

# కేన్సర్ రహిత రాష్ట్రం చేస్తాం

### విశాఖ కెజిహెచ్‌లో అత్యాధునికి వైద్య పరికరాలను ప్రారంభించిన మంత్రి సత్యకుమార్
### కర్నూలులో కేన్సర్ చికిత్సకు ప్రత్యేక చర్యలు
### వైద్యులు గిరిజన ప్రాంతాల్లో పనిచేయడానికి సిద్ధంగా ఉండాలి

**విశాఖపట్టం, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌ను క్యాన్సర్ రహిత రాష్ట్రంగా మార్చటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. దానిలో భాగంగానే విశాఖలోని కేజీహెచ్ తో పాటు రాష్ట్రంలోని పలు ఆసుపత్రుల్లో అభివృద్ధి చర్యలు చేపడుతున్నామని, నిధులు కేటాయిస్తున్నామని, వైద్యులను, సిబ్బందిని నియమిస్తున్నామని పేర్కొన్నారు. కేజీహెచ్ క్యాన్సర్ చికిత్సా కేంద్రంలో సుమారు రూ.42 కోట్లతో సమ కూర్చిన అధునాతన వైద్య పరికరాలను, స్క్రీనింగ్ యంత్రాలను ఆయన సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. వాటిలో లీనియర్ యాక్సిలరేటర్ (రూ.25 కోట్లు), సిటీ సిమ్యులేటర్ (రూ.9.5 కోట్లు), బ్రాకీథెరపీ (రూ.7.5 కోట్లు) ఉన్నాయి. దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ ఛైర్మన్ సీతంరాజు సుధాకర్, డీఎంఈ డా. రఘునందన్, కేజీహెచ్ సూపరింటెండెంట్ డా. ఐ.వాణి, అడ్మినిస్ట్రేటర్ బీవీ రమణ, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. సంధ్యాదేవి, సీఎస్ ఆర్ ఎంవో డా. శ్రీహరి, ఆంకాలజీ విభాగం వైద్యాధికారులు డా.ఎం. శ్రీనివాస్, డా. శిల్ప, పాండురంగా కుమారి భాగస్వామ్యమయ్యారు.ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ పలు అంశాలపై మీడియాతో మాట్లాడారు. ఉత్తరాంధ్ర ప్రజలకు ఆధునిక వైద్య సేవలు అందించేందుకు గాను రూ.45కోట్లతో, లీనియర్ యాక్సిలరేటర్, హెచ్.డి.ఆర్. బ్రాకీథెరపీ, సిటీ సిమ్యులేటర్లను అందుబాటు లోకి తీసుకొచ్చామన్నారు. దీంతో సర్జికల్ ఆంకాలజీ, మెడికల్ ఆంకాలజీ, రేడియేషన్ ఆంకాలజీ విభాగాలలో సేవలు అందుతాయని, ఇప్పటి వరకు ఇక్కడ సరైన సదుపాయాలు లేకపోవడం వల్ల, క్యాన్సర్ రోగులు ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సి

>>2



సోమవారం కెజిహెచ్‌లో అత్యాధునిక కేన్సర్ వైద్యపరికరాలను ప్రారంభిస్తున్న మంత్రి సత్యకుమార్

## ఇక స్వచ్ఛాంధ్ర అవార్డులు ప్రదానం

### ప్రభుత్వం నిర్ణయం

**విజయవాడ,సెప్టెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** పరిసరాల పరిశుభ్రత,చెత్త రీసైకిలింగ్ తదితరంశాల్లో ప్రజల్లో చైతన్యం పెంచేందుకు ఏపీ ప్రభుత్వం సిద్ధం అయ్యింది. స్వచ్ఛాంధ్ర పేరుతో ఇప్పటికే నగరాలు, పట్టణాలు, గ్రామాలను శుభ్రంగా మార్చే పనిలో ప్రభుత్వం ఉంది.ఈ క్రమంలో ఇప్పుడు స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర, జిల్లా స్థాయిలోస్వచ్ఛాంధ్ర ఆవార్డులు ప్రధానం చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పారిశుధ్యంపై శాఖల వారీగా తీసుకన్న రిపోర్టులు ఆధారంగా అవార్డుల ఎంపిక ఉటుందని ప్రభుత్వం ప్రకటించింది. 13 కేటగిరిలలో అవార్డులు ఇవ్వనున్నట్లు చెప్పుకొచ్చింది. ఎన్జీవోలు, స్వచ్ఛ రెసిడెన్సియల్ స్కూళ్లను గుర్తించి జిల్లా కలెక్టర్ నామినేషన్ మీద అవార్డులు అందజేస్తారని చెప్పింది. రాష్ట్ర స్థాయిలో 52అవార్డులు, జిల్లా స్థాయిలో 1421అవార్డులు అందించాలని భావిస్తున్నట్లు వివరించింది. స్వచ్ఛ ఆంధ్ర అవార్డులను అక్టోబర్ 2న నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. అవార్డుల ప్రధానానికి, ఎంపికకు నోడల్ ఏజెన్సిగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఉంటుందని వెల్లడించారు.

## వ్యవసాయ పంపుసెట్లకు సౌర విద్యుత్తు

### పిఎం కుసుమ్ మొదటి దశలో 3లక్షల కనెక్షన్లు
### మినీ సౌర ప్రాజెక్టులతో రూ.81 కోట్లు ఆదా: సిఎం చంద్రబాబు

**విజయవాడ,సెప్టెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయ పంపుసెట్లు సౌరవిద్యుత్తు కనెక్షన్లు ఇస్తామని ఏపీ చంద్రబాబు ప్రకటించారు. దీని వలన ఇంధన ఆదాతో పాటు మిగులు సౌరవిద్యుత్తును ఉత్పత్తి చేసారు.ఈ దిశలో రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగించాలన్నది సీఎం చంద్రబాబు ఇంధన శాఖకు ఆదేశాలు ఇచ్చారు. సీఎం ఆదేశాలను అనుసరించి పీఎం కుసుమ్ పథకం రెండో దశను 4 లక్షల వ్యవసాయ కనెక్షన్లకు అమలు చేయాలని ఇంధన శాఖ నిర్ణయించింది. దీని ప్రతిపాదనను అధికారులు కేంద్రానికి పంపారు. పీఎం కుసుమ్ మొదటి దశలో 3 లక్షల వ్యవసాయ కనెక్షన్లకు ఫీడర్ స్థాయిలో మినీ సౌర ప్రాజెక్టుల ఏర్పాటుకు ఇప్పటికే అధికారులు టెండరు ప్రక్రియను పూర్తి చేశారు. సంప్రదింపుల తర్వాత యూనిట్ తక్కువ ధరకు ఇచ్చేందుకు అంగీకరించిన కాంట్రాక్టర్లుకు అధికారులు ఎల్‌వోఏ ఇచ్చారు. మూడు డిస్కంల పరిధిలో కలిపి ఒక యూనిట్‌కు సగటున

>>2



సోమవారం టియాంగ్‌జిన్‌లో షాంఘై సదస్సుకు చైనా, రష్యా అధినేతలు జిన్‌పింగ్, పుతిన్‌తో కలిసి వస్తున్న ప్రధాని మోడీ

# ప్రపంచ పురోగతికి జిన్‌పింగ్ పంచ సూత్రాలు

### షాంఘై సదస్సుకు హాజరైన ప్రధాని మోడీ, రష్యా అధ్యక్షుడు పుతిన్
### మానవత్వ భవిష్యత్తుకోసం అన్ని దేశాలతో కలిసి పనిచేస్తామన్న చైనా అధ్యక్షుడు

**తియాంజిన్, సెప్టెంబరు 1:** షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సులో చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ మాట్లాడారు. గ్లోబల్ గవర్నెన్స్ ఇన్సియేటివ్ కోసం ఆయన ప్రతిపాదన చేశారు. చైనాలోని తియాంజిన్‌లో ఎస్‌సిఒ సమావేశాలు జరుగుతున్న విషయం తెలిసిందే. ప్రపంచవ్యాప్తంగా పరిపాలనా వ్యవస్థను సమాంతరంగా చేసేందుకు అన్ని దేశాలతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు

>>2

# తొలి ఐబిఎం క్వాంటం కంప్యూటర్‌కు గ్రీన్ సిగ్నల్

### ప్రభుత్వ ఉత్తర్వులు జారీ

**విజయవాడ,సెప్టెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ (ఏక్యూసీసీ)లో ఐబీఎం క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం (AP Government) ఉత్తర్వులు జారీచేసింది. అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటుపై ఇప్పటికే 50 ఎకరాలు కేటాయించింది సీఆర్డీఏ. ప్రభుత్వ సంస్థగా అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ (ఏక్యూసీసీ) ఏర్పాటు చేసింది వివిధ రంగాల్లో పరిశోధనలు, యూనివర్సిటీలు, స్టార్టప్‌లు, పరిశ్రమలు వినియోగించుకునేందుకు వీలుగా క్వాంటం వ్యాలీ సేవలు ఉండనున్నాయి. 2 వేల చదరపు అడుగుల్లో 133 క్యూబిట్, 5కే గేట్స్ క్వాంటం కంప్యూటర్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది ఐబీఎం సంస్థ. భద్రమైన నెట్‌వర్కింగ్, అధునాతన కూలింగ్ వ్యవస్థ, నిరంతర విద్యుత్ సరఫరాను క్వాంటం వ్యాలీకి అందించనుంది ఏపీ ప్రభుత్వం. చదరపు అడుగుకు రూ.30కే అద్దె చెల్లించే ప్రాతిపదికన రాయితీపై ఐబీఎం సంస్థకు కేటాయిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికి బదులుగా నాలు

>>2



## విజయవాడ ట్రాఫిక్‌కు 'అస్త్రం' యాప్

**విజయవాడ,సెప్టెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ వాసులునిత్యం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలకు చెక్‌ట్రాఫిక్ జామ్ పెట్టే దిశలో పోలీసు యంత్రాంగ చర్యలు చేపట్టింది. ట్రాఫిక్ చట్రంలో చిక్కుకున్నాక బయటకు వచ్చి వేరే మార్గంలో గమ్యస్థానం చేరాలన్నా సాధ్యంకాని పరిస్థితి. ఈ

>>2

# హైడ్రా తరహాలో ఆపరేషన్ 'స్వర్ణ'





### నదికి ఇరువైపులా అక్రమకట్టడాలు, కబ్జాలను తొలగిస్తాం
### తుడ నిధులు రూ.270కోట్లు ఎంపిడిఒ ఖాతాలకు మళ్లించి వైసిపి దోపిడీ
### వందరోజుల పాలనపై తుడ ఛైర్మన్ దివాకర్‌రెడ్డి

**తిరుపతి,సెప్టెంబరు 1ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ మహానగరం తరహాలో తిరుపతిజిల్లాలో ప్రధా నమైన 'స్వర్ణముఖినది' ప్రక్షాళనకు ఆపరేషన్ స్వర్ణ చేపడు తున్నామని తిరుపతి పట్టణా భివృద్ధి సంస్థ(తుడ)ఛైర్మన్ సి. దివాకర్‌రెడ్డి సంచలన నిర్ణయం వెల్లడించారు. తిరుపతి రూరల్ తొండవాడ నుండి శ్రీకాళహస్తి వరకు పవిత్రస్వర్ణముఖి నది పరిరక్షణకు కొత్త జిఒ తీసుకు వచ్చామన్నారు. ఆపరేషన్ స్వర్ణ తో నదికి పూర్వవైభవం తీసుకువస్తామని తెలిపారు. 130కిలోమీటర్లు పొడవున్న స్వర్ణముఖి వెంబడి గత వైసిపి హయాంలో భారీగా ఆక్రమణలు జరిగాయని వ్యాఖ్యానించారు. నదికి ఇరువైపులా భూములు కబ్జాచేసి అమ్మే శారని ఆరోపించారు. వంకలు, చెరువులను తప్పుడు పత్రాలు సృష్టించి దోచుకు న్నారన్నారు.గత వైసిపి పాలకమండలి ఐదేళ్ళలో తుడ నిధులు 270కోట్లు రూపాయలు ఎంపిడిఒ ఖాతాలకు మళ్ళించి దోచుకున్నారని పేర్కొన్నారు. 'ఆపరేషన్ స్వర్ణ' పేరుతో చేపడుతున్నప్రక్షాళన అభివృద్ధిపై,తుడ ఛైర్మన్‌గా వందరోజుల పరిపాలనపై సోమవారం ఉదయం ఛైర్మన్ సి.దివాకర్ రెడ్డి

>>2

## ఎపి బార్ లైసెన్స్‌కు మరో నోటిఫికేషన్

**విజయవాడ,సెప్టెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లాలో బార్ల కేటాయింపు తొలి దశ ముగిసింది. ఇటీవల నిర్వహించిన డ్రాలో అధికారులు మొత్తం 130 బార్లకు గాను 62 బార్లను కేటాయించారు. అధిక ఫీజులు, మద్యం దుకాణాలతో పోటీ కారణంగా తీసుకునేందుకు చాలా మంది వెనకడుగు వేశారు. కేవలం 62 బార్ల మాత్రమే లాటరీ ద్వారా డ్రా తీశారు. మద్యం వ్యాపారులు ఒకరితో ఒకరు చేతులు కలిపి సిండికేట్ అయ్యారు.దాంతో అనుకున్నంతగా బార్ లైసెన్స్ లాటరీ ప్రక్రియకు అనుకున్నంత స్పందన రాలేదు.గవర్నర్‌పేట కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డులోని ఒక హోటల్‌లో బార్ల మేనేజర్లు గతవారం సమావేశమై ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పోటీ చేయడం లాభ దాయకం కాదని వారు అంగీకరించారు. దీని కారణంగా 57 బార్లకు

>>2



సోమవారం గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజును మర్యాదపూర్వకంగా కలిసిన పోలీసు అధికారి

## పైడితల్లి అమ్మవారిని దర్శించుకున్న గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు

**విజయనగరం, సెప్టెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీ పైడితల్లి అమ్మవారిని గోవా రాష్ట్ర గవర్నర్,ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్‌గజపతిరాజు సోమవారం సందర్శించుకున్నారు. గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించి తొలిసారిగా జిల్లాకు విచ్చేసిన అశోక్‌గజపతి, అమ్మవారిని సతీసమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ అధికారులు అధికార లాంఛనాలతో స్వాగతం పలికారు. పూజారులు ప్రత్యేక ఆశీర్వచనం పలికి, అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం అశోక్ గజపతిరాజును పలువురు ఉన్నతాధికారులు కలిశారు.

# కేన్సర్ రహిత రాష్ట్రం చేస్తాం

>> వచ్చేదని, ఇక నుంచి కేజీహెచ్ లో ఆధునిక చికిత్సలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. కేజీహెచ్ తో పాటు రాష్ట్రంలోని కర్నూలులో కూడా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, దీనికిగాను కేంద్రం ఇప్పటికే నిధులు కూడా కేటా యించిందని వివరించారు. క్యాన్సర్ లక్షణాలున్న వారిని గుర్తించేందుకు తరలో ప్రత్యేక సర్వే చేస్తామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా క్యాన్సర్ ఒక పెద్ద సవాలుగా మారిందని, 2022 ఐసీఎంఆర్ సర్వే ప్రకారం భారతదేశంలో 15 లక్షల కొత్త కేసులు నమోదయ్యాయని, 8.84 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారని మంత్రి వెల్లడించారు. డబ్ల్యూ.హెచ్.వో. గణాంకాల (2022) ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 73వేల మంది క్యాన్సర్ బారిన పడ్డారని వివరించారు. దేశంలో రోజుకు 16వేల మంది క్యాన్సర్ వల్ల ప్రాణాలు కోల్పోతున్నారని విచారం వ్యక్తం చేశారు. దీన్ని ఎదుర్కొనేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయని మంత్రి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తరఫున క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటు చేశామని, ప్రధాని మోదీ ఆధ్వర్యంలో కర్నూలులో సమగ్ర క్యాన్సర్ చికిత్సా కేంద్రం ఏర్పాటు చేసుందుకు గతంలో నిధులు కేటాయించామని ఉద్ఘాటించారు.

**క్యాన్సర్ వల్ల ముగ్గురు కుటుంబ సభ్యులను కోల్పోయాను:** క్యాన్సర్ మహమ్మారి వల్ల మా కుంటుంబంలో ముగ్గురు వ్యక్తులను కోల్పోయానని వైద్య కళాశాల సెంటినరీ భవనంలో వైద్య విద్యార్థులు, వైద్యులతో జరిగిన మీట్ గ్రీట్ సమావేశంలో మంత్రి భావోద్వేగానికి గురయ్యారు. అమ్మ, సోదరుడు, అక్క వేరువేరు సమయాల్లో ప్రాణాలు విడిచారని వివరించారు. ఈ ఘటనలు నన్నెంతగానో కలచివేశాయని, అందుకే క్యాన్సర్ మహమ్మారిపై ప్రజా ప్రతినిధిగా పోరాటం చేస్తున్నాని అన్నారు. ఈ రంగంలో నిష్ణాతులను తయారు చేసుందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకెళ్తామని, వైద్యులు, సిబ్బందికి సర్వేపై ప్రత్యేక శిక్షణా తరగతుల్ని నిర్వహిస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. అయితే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించటంలో క్యాన్సర్ను జయించటంలో వైద్యులు, విద్యార్థులు అంకితభావంతో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అలాగే వైద్యులు మైదాన ప్రాంతాలతో పాటు, గ్రామీణ, గిరిజన గ్రామాల్లో కూడా పని చేయడానికి సిద్ధంగా ఉండాలని హితవు పలికారు. రోజువారీ మార్పులు, ఆధునిక పరిజ్ఞానంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, కొత్త విషయాలను నేర్చుకోవాలని సూచించారు. ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, విష్ణుకుమార్ రాజు, ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ చైర్మన్ సీతంరాజు సుధాకర్ మాట్లాడుతూ వైద్య వృత్తి పవిత్రమని, ప్రజలకు నాణ్యమైన సేవ అందించడంలో అంకితభావం అవసరమని పేర్కొన్నారు.కార్యక్రమాల్లో స్థానిక కార్పొరేటర్ అప్పలరత్నం, ఆంకాలజీ విభాగం వైద్యాధికారులు పి. మాధురి, పవన్ కుమార్, పుష్ప, వైద్య కళాశాల పూర్వ విద్యార్థులు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎపి బార్ లైసెన్స్‌కు మరో నోటిఫికేషన్

>>ఒక్కొక్కరే నాలుగేసి దరఖాస్తులు వేసి ఏకగ్రీవంగా పొందారు. అలాగే 5 బార్లకు మాత్రమే లాటరీ తీసి కేటాయించారు. బార్లను పొందిన మేనేజర్లు వెంటనే ప్రాథమిక రుసుములు చెల్లించాల్సి ఉంది. ఆదివారంతో గడువు ముగుస్తుండడంతో చాలా మంది వెంటనే డబ్బులు చెల్లించారు. అయితే 62 బార్లకు గాను 60 మంది ఒక్కొక్కరూ రూ.33 లక్షలు వరకు ప్రభుత్వానికి చెల్లించారు. బార్లు పొందిన వారు రూ.30 లక్షలు బ్యాంకు గ్యారంటీ ఇవ్వాల్సి ఉందని తెలిపారు. దీనికి ఇంకా 15 రోజులు మాత్రమే గడువు ఉండడంతో వాటిని సిద్ధం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు.ఎన్టీఆర్ జిల్లాలో 55 బార్లకు ఒక్క దరఖాస్తు కూడా రాలేదు. వీటికి మరోసారి ప్రభుత్వం నోటిఫికేషన్ ఇవ్వనుంది. ఈ బార్లకు దరఖాస్తులు రాకపోవడంపై అధికారులు దృష్టి సారించారు.గత నెలాఖరులో నిర్వహించిన బార్ల కేటాయింపులో ఒక బార్‌కు రెండు మాత్రమే అప్లికేషన్‌లు రాగా ఒకే ఒక దరఖాస్తు వచ్చిన బార్లు 12 ఉన్నాయి. నిబంధనల ప్రకారం వీటికి లాటరీ తీయలేదు. వీటి కోసం దరఖాస్తుదారులకు మరికొంత గడువు ఇచ్చారు. రెండు దరఖాస్తులే వచ్చిన బార్‌కు మరో రెండు వచ్చాయి. దీంతో దీన్ని కేటాయించేందుకు మార్గం సుగమం అయింది. ఒకే దరఖాస్తు వచ్చిన మూడు బార్లకు కూడా నాలుగేసి దరఖాస్తులు రావడంతో వాటిని కూడా కేటాయిస్తారు. మిగిలిన 9 మందికి కూడా దరఖాస్తులు వస్తే వాటన్నింటినీ కేటాయిస్తామని అధికారులు ప్రకటించారు.

**ఆసక్తి చూపని వ్యాపారులు:** దీని ఫలితంగా సగానికి పైగా బార్లు తెరుచుకోవు. దీంతో లైసెన్స్ రూపంలో వచ్చే ఆదాయాన్ని ప్రభుత్వం కోల్పోతుంది.ఇకరాష్ట్రంలో నేటి నుంచి నూతన బార్ పాలసీ అమల్లోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో ఉదయం 10.00 గంటల నుంచి అర్ధరాత్రి 12.00 గంటల వరకు బార్లు తెరచి ఉండనున్నాయి. ఈ విధానం సోమవారం నుంచి అంటే.. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి అమల్లోకి రానుంది. దీంతో దేశంలోని అన్ని ముఖ్య నగరాలలో దాదాపుగా ఇదే విధానం అమలు అవుతోంది. దాంతో ఆ యా నగరాల జాబితాలో ఆంధ్రప్రదేశ్ సైతం చేరినట్లు అయింది.

## విజయవాడ ట్రాఫిక్‌కు 'అస్త్రం' యాప్

>> ఇబ్బందులను తగ్గించేందుకు నగర పోలీసు కమిషనర్ రాజశేఖర్ బాబు ఏఐ ఆధారిత టెలిగ్రామ్ యాప్ ను రూపొందిస్తున్నారు. త్వరలో దీనిని లాంఛనంగా ప్రారంభించనున్నారు. విజయవాడలో రహదారులపై వాహనదారులకు కష్టాలు తప్పటం లేదు. రద్దీ సమయాల్లో రహదార్లపై ట్రాఫిక్ జామ్ తో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. పెరిగిన ట్రాఫిక్ కు అనుగుణంగా రోడ్ల విస్తరణ జరగకపోవడం, రోడ్లపై చిరువ్యాపారులు షాపులు పెట్టడం, రోడ్లపైనే వాహనాలు పార్కింగ్ చేయడం వంటి సమస్యలతో విజయవాడ ప్రజలు నిత్యం నరకం చూస్తున్నారు. గంటల తరబడి ట్రాఫిక్‌లో ఇరుక్కుని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చోదకుల కష్టాలను తీర్చేందుకు సిటీ పోలీసులు వినూత్న ప్రణాళికను సిద్ధం చేశారు. ఇప్పటివరకు పోలీసు సిబ్బంది మాత్రమే ఉపయోగిస్తున్న ఖిఅస్త్రంఖి అనే ఏఐ టూల్ ఇకపై పౌరులకూ యాప్ రూపంలో అందుబాటులోకి రానుంది.

## జిన్‌పింగ్ పంచ సూత్రాలు

>> జిన్‌పింగ్ తెలిపారు. మానవత్వ భవిష్యత్తు కోసం ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు ఆయన చెప్పారు. జిజిఐ ప్రతిపాదన కోసం ఆయన అయిదు సూత్రాలను తెలిపారు. సార్వభౌమ సమానత్వం కోసం కట్టుబడి ఉండాలన్నారు. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. బహుళ జాతీయ వాతాన్ని అనుసరించాలన్నారు. ప్రజా కేంద్ర వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. వాస్తవమైన చర్యలను తీసుకోవడంపై ఫోకస్ పెట్టాలని జిన్‌పింగ్ అన్నారు. గ్లోబల్ గవర్నెన్స్ అంశంలో చైనా చేసిన ప్రతిపాదనకు రష్యా మద్దతు తెలిపింది. పక్షపాతం లేనటువంటి ప్రపంచ సుపరిపాలనా వ్యవస్థను రూపొందించే అంశంలో చైనాకు అండగా నిలవనున్నట్లు రష్యా చెప్పింది. ఈ ప్రయత్నంలో చైనాకు సహకరించనున్నట్లు పుతిన్ తెలిపారు. ఎస్‌సీవో సమావేశాలకు ప్రతినిధులు భారీ సంఖ్యలో హాజరయ్యారని, దీని ఆధారంగా అందరికీ నిజమైన ఆసక్తి ఉన్నట్లు అర్థమవుతోందని పుతిన్ పేర్కొన్నారు. 2001లో ఎస్‌సీవో ఏర్పాటు తర్వాత యురేసియన్ దేశాల్లో శాంతి, సామరస్యం వెల్లివిరిసిందన్నారు. గ్లోబల్ గవర్నెన్స్ వ్యవస్థ ఏర్పాటులో ఎస్‌సీవో ముఖ్య భూమిక పోషిస్తుందని ఆశిస్తున్నట్లు పుతిన్ తెలిపారు.

**భారత్‌ను దుమ్మెత్తిపోసిన ట్రంప్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత్‌తో తమ దేశ వాణిజ్య సంబంధాల నేపథ్యంలో తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇరు దేశాల మధ్య వాణిజ్యం 'ఏకపక్ష విపత్తు'గా మారిందని ఆయన సోమవారం సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికా కంపెనీలపై భారత్ అత్యధిక సుంకాలు విధిస్తుండడం, రష్యా నుంచి చమురు, ఆయుధాలు కొనుగోలు చేయడం వంటి అంశాలపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చైనాలోని తియాంజిన్‌లో షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ) సదస్సులో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌లతో భారత ప్రధాని నరేంద్ర మోడీ సమావేశమైన అనంతరం ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్ సోషల్ వేదికగా ఆయన భారత్‌పై విరుచుకుపడ్డారు. దశాబ్దాలుగా ఇలాంటి ఒక వైపు వాణిజ్యం కొనసాగుతోందని ట్రంప్ ఆరోపించారు. భారత్ మనకు భారీగా సరుకులు అమ్ముతుంది, కానీ మనం వారికి చాలా తక్కువగా విక్రయిస్తున్నాం. ఇది పూర్తిగా ఒకవైపు బంధం అని తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యధిక సుంకాలను భారత్ విధిస్తోందని, దీనివల్ల అమెరికా కంపెనీలు భారత మార్కెట్‌లో నిలదొక్కుకోలేకపోతున్నాయని ఆయన విమర్శించారు. అమెరికా నుంచి కాకుండా రష్యా నుంచి భారత్ తన చమురు, సైనిక అవసరాలను తీర్చుకోవడంపై కూడా ట్రంప్ మండిపడ్డారు.

# అఫ్ఘాన్‌లో తీవ్ర భూకంపం

>> 3000 మందికిపైగా గాయపడ్డారని తాలిబన్ ప్రభుత్వం ప్రకటించింది. భూకంపం ప్రభావం కునార్ ప్రావిన్స్‌లో అత్యధికంగా ఉన్నది. మృతుల్లో 610 మంది ఈ ప్రావిన్స్‌కు చెందినవారే ఉన్నారు. నంగర్హార్ ప్రావిన్స్‌లో 12 మంది ఉన్నారని అధికారులు తెలిపారు. ఎనిమిది కిలోమీటర్ల లోతున కేంద్రీకృతం అయి ఉంది. ఆదివారం అర్ధరాత్రి 11.47 గంటలప్రాంతంలో భూకంపం సంభవించినట్లు అధికారులు తెలిపారు. ఎక్కువగా కునార్‌ప్రావిన్స్‌కే అపారనష్టం వాటిల్లింది. భూకంపం ధాటికి పలు గ్రామాల్లోని ఇండ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయని వార్డక్ ప్రావిన్స్ మాజీ మేయర్ జరీఫా ఘఫ్వారీ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. విపత్తు ధాటికి కునార్, నోరిస్థాన్, నంగర్హార్ ప్రావిన్సులు తీవ్రంగా నష్టపోయాయన్నారు. ఇండ్లు కూలిపోవడంతో పలు కుటుంబాలు వీధిన పడ్డాయని చెప్పారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులు తీవ్ర గాయాలపాలై ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బాధితుల పరిస్థితి దుర్భరంగా ఉందని, కునార్ ప్రజలకు సహాయం అవసరమని వెల్లడించారు. ప్రతి ఐదు నిమిషాలకు ఒకరు చొప్పున బాధితులు దవాఖానలో చేరుతున్నారని డాక్టర్ ములాదాద్ తెలిపారు. ఆయన కునార్ ప్రావిన్స్ రాజధాని అసదాబాద్‌లో ఉన్న ప్రావిన్సియల్ దవాఖానలో సేవలు అందిస్తున్నారు. ఇప్పటివరకు మహిళలు, చిన్నారులు సహా 188 మంది క్షతగాత్రులు దవాఖానలో చేరారని వెల్లడించారు. ఇలాంటి పరిస్థితిని గతంలో తామెప్పుడూ చూడలేదని, హాస్పిటల్‌లో అత్యవసర పరిస్థితి విధించామని తెలిపారు. ప్రస్తుతం భూకంప ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, మృతుల సంఖ్య మరింత పెరగవచ్చని అధికారులు తెలిపారు. కాగా, గతేడాది అఫ్ఘానిస్థాన్‌లో వరుసగా సంభవించిన భారీ భూకంపాల వల్ల 1000 మందికిపైగా మరణించారు.

**అఫ్ఘాన్‌ను అన్నివిధాలా ఆదుకుంటాం: మోడీ:** తీవ్రస్థాయి భూకంపంతో అన్నివిధాలా నష్టపోయిన అఫ్ఘానిస్తాన్‌ను ఆదుకుంటామని ప్రధానిమోడీ స్పష్టంచేసారు. 800 మందికిపైగా ప్రజలు ప్రాణాలు కోల్పోవడంపై ప్రధాని మోడీ దిగ్ర్భాంతిని వ్యక్తంచేసారు. విపత్తులో కుటుంబసభ్యులు, సన్నిహితులను కోల్పోయిన వారికి శక్తినివ్వాలని, గాయపడిన వారు సత్వరమే కోలుకోవాలని భగవంతుడినిప్రార్థిస్తున్నట్లు తెలిపారు. భూకంపధాటికి తీవ్రంగా నష్టపోయిన అఫ్ఘాన్‌కు అనినక్రాల మానవతాసాయం అందించి ఆదేశాన్ని ఆదుకునేందుకు భారత్ సిద్ధంగా ఉందన్నారు.

**వందలమంది మృతి ఎంతో కలిచివేసింది...క్రికెటర్ రహ్మనుల్లా:** భూకంపం కారణంగా తమ దేశంలో



భూకంపం ధాటికి కుప్పకూలిన ఇళ్లు

వందలమంది మరణించినట్లు వార్త తెలిసి తాను చలించిపోయానని క్రికెటర్ రహ్మనుల్లా గుర్బాజ్ పోస్టుపెట్టారు. బాధితులకుటుంబాల కోసం ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. గాయపడిన వారు సత్వరమే కోలుకోవాలని ఆకాక్షించారు. క్షతగాత్రులకు సత్వర సాయం అందించేందుకు ప్రభుత్వ ప్రైవేటు రంగాలు ముందుకురావాలని ఆయన కోరారు.

### వారం - వర్జ్యం

02-09-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
దశమి రా.3.51
మూల రా.9.47
వర్జ్యం : ఉ.7.54-ఉ.9.35
దు.ఉ.8.24-9.14, 2) రా.11.19-12.09
శుభసమయం:ఉ.6.15-7.00, సా.4.30-5.15
రాహుకాలం - మ.3.00-4.30

### వార్తాఫలం

**మేషం :** ఇంటాబయటా అనుకూల వాతావరణం నెలకొంటుంది. నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**వృషభం:** ఉద్యోగులు పదోన్నతులు పొందుతారు. అనుకోని ఆహ్వానాలు అందుకుంటారు.

**మిథునం:** శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**కర్కాటకం :** దీర్ఘకాలిక సమస్యలు తీరతాయి. వివాదాలకు దూరంగా వుండండి.

**సింహం:**భూములు, ఇల్లు కొనుగోలు యత్నాలు ఫలిస్తాయి. భాగస్వామ్య వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

**కన్య :** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమవుతాయి. ఋణాలు తీరుస్తారు.

**తుల :** ముఖ్యమైన వ్యవహారాలు సకాలంలో పూర్తి చేస్తారు. చర్చా గోష్టులలో పాల్గొంటారు.

**వృశ్చికం:**సకుటుంబంగా వివాహాది శుభకార్యాలకు హాజరవుతారు. బంధువుల కలయిక.

**ధనుస్సు:** ఎక్కువ అనుకూల వాతావరణం నెలకొని ఉండటం ఆనందానికి కారణం అవుతుంది.

**మకరం:** ఉద్యోగంలో నూతన బాధ్యతలు స్వీకరిస్తారు. ఇంటా బయట ప్రోత్సాహం.

**కుంభం:**ఇంటి యందు జరిగే శుభకార్యాలలో స్వల్ప విభేదాలు తలెత్తే సూచన.

**మీనం :** ముఖ్య విషయాలలో పెద్దల సలహాలు తీసుకుంటారు. క్రీడారంగం యందు ఆసక్తి కలిగియుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## వ్యవసాయ పంపుసెట్లకు సౌరవిద్యుత్తు

>> రూ.3.17 చొప్పున గుత్తేదారులు కోట్ చేశారు. ప్రస్తుతం ఆ కనెక్షన్లకు ఉచిత విద్యుత్ పథకం కింద ప్రభుత్వం రాయితీగా చెల్లించే మొత్తంతో పోలిస్తే మినీ సౌర ప్రాజెక్టుల ద్వారా వచ్చే విద్యుత్ తీసుకోవడం వల్ల ప్రతీ సంవత్సరం రూ.81 కోట్లు ఆదా అవుతుందని అధికారులు లెక్కించారు.

పీపీఏ వ్యవధిలో 25 సంవత్సరాల్లో రూ.2,035 కోట్లు ఆదా అవుతుందని అంచనా. మూడు డిస్కంలలోనూ కలిపి 1,162.80 మెగా వాట్ల విద్యుత్ అందుబాటులోకి రానుంది. రెండో దశ ప్రాజెక్టును 2026 నుంచి కేంద్రం అమలు చేయనుంది. వీటి ద్వారా 2027- 28 నుంచి విద్యుత్ అందుబాటులోకి రానుందని వెల్లడించారు. విద్యుత్ కొనుగోలు ఒప్పందం అమలులో ఉండే 25 సంవత్సరాల్లో సుమారు రూ.6,351 కోట్లు ఆదా అవుతుందని అధికారులు లెక్కలు తేల్చారు. ఈ ప్రాజెక్ట ప్రతిపాదనను అధికారులు కేంద్రానికి పంపించారు. ఫీడర్ స్థాయిలో మినీ సౌర ప్రాజెక్టుల ఏర్పాటు వల్ల విద్యుత్ పంపిణీ, సరఫరా, టెక్నాలజీ నష్టాలు భారీగా తగ్గుతాయని వారు తెలుపుతున్నారుపీఎం కుసుమ్ కింద మొదటిదశలో 3 లక్షల వ్యవసాయ కనెక్షన్లకు సరిపడా విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రాజెక్టులను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. దీని కోసం 1185 మెగావాట్ల ప్రాజెక్టుల ఏర్పాటుకు డీపీఆర్‌లను కేంద్రానికి సర్కార్ పంపింది. తర్వాత మరో 2 లక్షల కనెక్షన్లకు సరిపడా ప్రాజెక్టులకు అనుమతి తీసుకోవాలన్నది ప్రభుత్వ ఆలోచన. దశలవారీగా 3725 మెగావాట్ల మేర మినీ సౌర విద్యుత్ ప్రాజెక్టులు అందుబాటులోకి తేవాలని సర్కార్ భావిస్తోంది. మొదటిదశలో ప్రతిపాదించిన ప్రాజెక్టుల ఏర్పాటుకు టెండర్ల ప్రక్రియ చేపట్టింది. ఈ పథకం కింద ఏర్పాటు చేసే ప్రాజెక్టులకు కేంద్రం మెగావాట్‌కు రూ.1.04 కోట్లు రాయితీ కింద అందించనుంది.

## హైడ్రా తరహాలో ఆపరేషన్ 'స్వర్ణ'

>> కార్యాలయంలో మీడియాప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలపై, గత తుడ పాలకమండలి దోపిడీ, అక్రమాలపై వ్యాఖ్యలు చేశారు. తుడ చైర్మన్‌గా వందరోజుల్లో అనేక సంస్కరణలు చేపట్టానన్నారు. ఎన్నోఏళ్ళుగా పరిష్కారంకాని తిరుపతి రూరల్ శెట్టిపల్లి భూములకు త్వరలోనే పరిష్కారం లభిస్తుందన్నారు. అక్కడ ప్లాట్ యజమానులకు 50-50నిష్పత్తిలో ,రైతులకు 30-70 నిష్పత్తిలో పంపకాలు జరుగుతాయన్నారు. తుడ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా దాదాపు 850మంది పంచాయతి కార్యదర్శులకు, మండల ఎంపిడిఒలకు తుడ లేఔట్స్ అప్రూవల్ భవనాలు అనుమతులపై శిక్షణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామని సగర్వంగా తెలిపారు. ఇప్పుడు ఆపరేషన్ స్వర్ణ పేరుతో నదిని ప్రక్షాళన చేపట్టేందుకు కార్యాచరణ రూపొందించామన్నారు.ఈ సత్‌కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారాచంద్ర బాబునాయుడు, రాష్ట్రమంత్రి నారాలోకేశ్, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ సహకారం అందించడం సంతోషకరమన్నారు. రెండు పుణ్యక్షేత్ర పట్టణాల మధ్య ఉన్న పవిత్రస్వర్ణముఖినది పరిరక్షణకు చర్యలు తీసుకుం టున్నామన్నారు. గత వైసిపి నేతలు స్వర్ణముఖి బఫర్‌జోన్‌కూడా పట్టించుకోకుండా కబ్జాచేశారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా నదిని అభివృద్ధిచేయడానికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ ప్రణాళికలతో డ్రోన్ల ద్వారా నదిపై సమగ్ర సర్వేచేసి నదికి ఇరువైపులా అక్రమకట్టడాలు, కబ్జాలను తొలగిస్తామని, ఎంతటివారైనా ఉపేక్షించేదిలేదని దివాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. నది బఫర్‌జోన్‌లో స్థలాలు విక్రయించనవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. గత వైసిపి నేతల పాపంతోనే స్వర్ణముఖికి కష్టాలు వచ్చాయన్నారు. తుడ,నగరపాలిక ,ఇరిగేషన్‌శాఖల అధికారులతో కమిటీ వేసి ఆక్రమణలను తొలగిస్తామని తుడ చైర్మన్ ప్రకటన చేశారు. తుడ నిధులతో 40కోట్ల రూపాయలతో తుమ్మలగుంటలో స్పోర్ట్స్‌కాంప్లెక్స్ కట్టారని,ఆ నిధులు పూర్తిగా వ్యర్థం అయ్యాయన్నారు. గత ఐదేళ్ళలో తుడలో జరిగిన నిధుల అక్రమాలపై విజిలెన్స్ విచారణ పూర్తయిందని,ప్రభుత్వానికి నివేదిక పంపామన్నారు. రాష్ట్రంలో సంచలనం రేకెత్తించిన మద్యం స్కామ్‌లో తుడ వాహనాలు వినియోగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. తుడలో జిరాక్స్‌కాఫీల వద్దనుండి విమాన టిక్కెట్లు, వాహనాలు వినియోగం అంతా కుంభకోణమేనని సంచలన వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం తుడను నాశనం చేసిందని, ఒక్కపైసా కూడా నిధులు లేదన్నారు. ప్రభుత్వం నుండి నిధులు ఆశించకుండా తుడ స్వయంప్రతిపత్తిగా నిధుల సమీకరణకు ప్రయత్నాలు చేస్తున్నామని, తిరుపతి నగరంలో స్టార్ హోటళ్ళ నిర్మాణాలకు అనుమతులిచ్చామని దివాకర్‌రెడ్డి చెప్పారు. తిరుపతిలో పెట్టుబడులు పెట్టమని పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. సూరప్పకశంలో తుడ ప్లాట్ల ధరలు తగ్గించి అమ్మకానికి వేలం నిర్వ హిస్తున్నామని చైర్మన్ చెప్పారు. తుడను రాబోయే రోజుల్లో మరింతగా అభివృద్ధిచేసేందుకు కృషి చేస్తున్నట్లు దివాకర్‌రెడ్డి తెలిపారు.



సోమవారం బోయినపల్లిలో లబ్ధిదారుని ఇంటి వద్ద పింఛను అందిస్తున్న సిఎం చంద్రబాబు

# ప్రజారోగ్యానికి 'సంజీవని'

>>మీదుగా కోదూరుకు నీళ్ల తీసుకెళ్తాం. రాజంపేటలో వ్యవసాయం తగ్గింది.తాను సీఎంగా బాధ్యత స్వీకరించి నేటికి 30సంవత్సరాలు అయిందని, ఈరోజు రాజంపేటలో ప్రజల మధ్యన గడపడం జీవితంలో మర్చిపోనని పేర్కొన్నారు. రాజంపేట అభివృద్ధి బాధ్యత తనదేనన్నారు. ఉద్యానపంటలు పెరిగాయి. ప్రపంచంలోనే రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దుతామన్నారు. మొన్నటివరకు సిద్ధం.. సిద్ధం.. అని వైసీపీ నేతలు ఎగిరిపడ్డారు.అసెంబ్లీకి వచ్చేందుకు, అభివృద్ధిపై చర్చకు సిద్ధమా? మొన్న జరిగిన పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికలపై చర్చకు సిద్ధమా? వివేకా హత్య, కోడికత్తి డ్రామా, గులకరాయి నాటకాలపై చర్చకు సిద్ధమా. అసెంబ్లీకి రండి ఏ విషయమైనా తేల్చుకుందాం అంటూ సీఎం సవాల్ విసిరారు. అంతరం పి4 పథకం కింద దత్తత తీసుకున్న వారిని అభినందించి జ్ఞాపికలతో సత్కరించారు. అంతకుముందు రాజంపేట మండల పర్యటనకు వచ్చిన సీఎంకు హేలీపాడ్ వద్ద రాష్ట్ర మంత్రులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,బీసీ జనార్దన్ రెడ్డి, అసెంబ్లీ ఇన్చార్జి జగన్మోహన్ రాజు, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి, రాష్ట్ర కల్లుగీత ఆర్థిక సహకార సంస్థ మాజీ డైరెక్టర్ కొమర వెంకట నర్సయ్య, రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త జనసేన నేత ఎల్లటూరు శ్రీనివాసరాజు, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి తదితరులు స్వాగతం పలికారు.

## తొలి ఐబిఎం క్వాంటం కంప్యూటర్

>>గేళ్ల పాటు ఏడాదికి 365 గంటల ఫ్రీ కంప్యూటింగ్ టైమ్‌ను ప్రభుత్వానికి కేటాయించనుంది ఐబీఎం సంస్థ. ప్రభుత్వ సంస్థలు, విద్య పరమైన అంశాలకుగానూ ఈ కంప్యూటింగ్ టైమ్‌ను కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. విట్ యూనివర్సిటీ క్యాంపస్‌లో రూ.6 కోట్ల వ్యయంతో మరో చిన్న క్వాంటం కంప్యూటర్‌ను ఏర్పాటు చేయనుంది బెంగుళూరుకు చెందిన స్టార్టప్ సంస్థ క్యూపై ఏఐ. ఈ మేరకు ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఐపిఎస్ సంజయ్‌కి 3 రోజుల ఎసిబి కస్టడీ

**విజయవాడ,సెప్టెంబరు1,ప్ర:భాతవార్తప్రతినిధి:** పలు నేరాల్లో నిందితునిగా ఉన్న ఐపిఎస్ అధికారి సంజయ్‌ను 3 రోజుల ఏసీబీ కస్టడీకి ఏసీబీ కోర్టు అనుమతించింది.సంజయ్‌పై నేరాభియోగాల రీత్యా ఆయన వెంటనే ఏసీబీ కోర్టులో లొంగిపోవాలని సుప్రీం కోర్టు ఆదేశించింది.ఈ క్రమంలో ఆయన ఇటీవల విజయవాడ ఏసీబీ కోర్టులో లొంగిపోయారు.ఆయనకు ఏసీబి కోర్టు రెండు వారాలు రిమాండ్ విధించింది.ఈ క్రమంలో ఆయనను కస్టడీ అప్పగించాలని విచారణాధికారులు ఏసీబీ కోర్టును కోరారు.

### ప్రభుత్వ రహదారుల్లో నడపకపోతే మోటారు వాహనాల

## పన్ను చెల్లించక్కర్లేదు : సుప్రీం కోర్టు కీలక తీర్పు

**విజయవాడ.సెప్టెంరు 1,ప్రభాతవార్తప్రతినిధి:**ఆంధ్రప్రదేశ్ మోటారు వెహికల్ ట్యాక్సేషన్ చట్టం-1963 కింద మోటారు వాహనాల పన్నుపై సుప్రీం కోర్టు కీలక తీర్పు వెలువరించింది. పబ్లిక్ ప్లేసెస్ (ప్రభుత్వ మౌలిక సదుపాయాలైన)రహదారులు,జాతీయరహదారులు)లో వాహనాం నడపకుండా కేవలం ప్రైవేటు స్థలాలకు పరిమితమైతే సదరు వాహన యజమాని పన్ను చెల్లించనక్కర్లేదని పేర్కొంది.ఆంధ్రప్రదేశ్ లోని రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్(ఆర్ఐఎన్ఎల్)కు రవాణా సేవలు అందిస్తున్న సంస్థకు సంబంధించిన కేసిది.ఇందులో సదరు సంస్థ ఆర్ఎన్ఎల్ స్థలంలోనే వాహనాలను నడుపుతున్నామని, పబ్లిక్ పే ్లసెస్‌లో వినియోగించడం లేదని, కాబట్టి మోటారు వాహనాల పన్ను నుంచి మినహాయింపు ఇవ్వాలని సంబంధిత ఆంధ్రప్రదేశ్ అధికారులను కోరింది. అనంతరం కేసు ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు చేరింది. పబ్లిక్ ప్లేసెస్‌లో వాహనాలు నడపడం లేదన్న సంస్థ వాదనతో న్యాయస్థానం కూడ ఏకీభవించింది. సంస్థ కట్టిన రూ.22,71,700 పన్నును తిరిగి చెల్లించాలని ఆదేశించింది. దీంతో అధికారులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు.సర్వోన్నత న్యాయస్థానం కూడ హైకోర్టు తీర్పుతో ఏకీభవించింది. ప్రభుత్వ స్థలాల్లో వాహనాన్ని నడపకపోతే,ఆ కాలానికి సదరు వాహన యజమానిపై మోటారు వాహనాల పన్ను భారం మోపడం సరికాదంది. రోడ్లు,జాతీయ రహదారులు తదితర మౌలిక సదుపాయాలు వాడుకుంటేనే పన్ను చెల్లించాలని జస్టిస్ మనోజ్ మిశ్ర,జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌ల ధర్మాసనం తీర్పు వెలువరించింది. ఏపీ మోటార్ వెహికల్ ట్యాక్సేషన్ చట్టం 1963 లోని పబ్లిక్ ప్లేసెస్‌ను నిర్వచించే నిబంధన 3ను ఉటంకిస్తూ ఈ పదాన్ని ఆలోచించే చట్టంలో ఉంచారని ధర్మాసనం తెలిపింది.

## సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్

### 10న అనంతపురంలో మహాసభ

### రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడి



**అనంతపురం, సెప్టెంబరు 1 ప్రభాత వార్త బ్యూరో :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అవుతున్నాయని, హామీ ఇవ్వకున్నా మత్స్యకార భరోసా పథకాన్ని అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పయ్యా వుల కేశవ్ ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు విజయవంతం అవుతున్న నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఆధ్వ ర్యంలో ఈనెల పదో తేదీన అనంతపురంలో పెద్ద బహిరంగ సభలో నిర్వహి స్తున్నట్లు, ఈ సభకు రాష్ట్రంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు హాజర వుతున్నట్లు ఆయన వెల్లడించారు. సోమవారం అనంతపురంలోని రహదారుల భవనాలు శాఖ అతిథి గృహంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నాయకులతో పదో తేదీ నిర్వహించబోయే సభ, ఇతర ఏర్పాట్ల గురించి సమీక్ష జరిగింది. సమీక్ష తర్వాత అనంతపురం జిల్లా ఇన్చార్జి టీజీ భరత్ , ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి పయ్యావుల కేశవ్ విలేకరులతో మాట్లా డుతూ గత ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం నుంచి రాష్ట్రం కొలుకుంటుంది ప్రజలు తెలివైన నిర్ణయం తీసుకొని కూటమిని గెలిపించడమే ఇందుకు కారణం అన్నారు. రాష్ట్రంలో పింఛన్‌లు గత ప్రభుత్వంలో 42 లక్షల మందికి ఇస్తుంటే మేము 62 లక్షలకి ఇస్తున్నాం అని వెల్లడించారు. అనంతపురంలో కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన జరిగే మహాసభ అనంతపురం లో రాంనగర్ 80 ఫీట్ రోడ్ ఎక్స్టెన్షన్లో జిఎంఆర్ ఇంద్రప్రస్తా వద్ద జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మంత్రి సవిత, ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, బికె పార్థసారథి, ఎమ్మెల్యేలు కాల్వ శ్రీనివాసులు, పరిటాల సునీత, సురేంద్రబాబు, గుమ్మనూరు జయరాం, కందికుంట వెంకటప్రసాద్, దగ్గుబాటి ప్రసాద్ ,టిడిపి జిల్లా నేతలు వెంకట శివుడు యాదవ్, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, పరిటాల శ్రీరామ్, జనసేన జిల్లా అధ్యక్షులు అయిన అహుడా చైర్మన్ టీసీ వరుణ్, బిజెపి జిల్లా నేతలు సంధింటి శ్రీనివాసులు, తదితర కూటమి నేతలు పాల్గొన్నారు.

02-09Pg3exHMNWJQEV 3RD_02-09Pg3exHMNWJQEV.qxd 9/1/2025 11:58 PM Page 1



# ఏడుకొండలస్వామికి సాలకట్ల బ్రహ్మోత్సవాలు - 23న అంకురార్పణ

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ఈ ఏడాది సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు మాత్రమే నిర్వహిస్తున్నారు. ఏడుకొండలస్వామికి ప్రతిరోజూ అనేక రకాల సేవలు, కైంకర్యాలు జరుగుతుంటాయి. వీటిల్లో సంవత్సరానికోసారి జరిగే తొమ్మిదిరోజుల బ్రహ్మోత్సవాలకు ఎంతో ప్రాముఖ్యత వుంది. సాక్షాత్తు బ్రహ్మదేవుడే కలియుగానికి విచ్చేసి దేవదేవునికి ఉత్సవాలు నిర్వహిస్తాడని ప్రతీతి. భక్తులు కూడా లక్షలాదిమంది ఈ తొమ్మిదిరోజులు తిరుమలలోనే వుండి తమ ఇష్టదైవం వాహన సేవల్లో పాల్గొంటూ ముక్తికోసం తపిస్తుంటారు. కన్యా మాసం (భాద్రపదంలో) సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 24వతేదీ నుండి అక్టోబర్ 2వతేద వరకు జరిపించేలా తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి, ఆగమ సలహామండలి, అర్చకులు నిర్ణయించారు. సాలకట్ల బ్రహ్మోత్సవాలకు 23వతేదీ మంగళవారం సాయంత్రం అంకురార్పణం, 24న బుధవారం సాయంత్రం ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుడతారు.. ప్రతిరోజూ ఉదయం వాహనసేవ 8గంటలకు ప్రారంభమవుతుంది. రాత్రి వాహనసేవ 7గంటలకు అరంభమవుతుంది. తొలివాహనసేవగా 24వతేదీ రాత్రి పెద్దశేషవాహన సేవ ,అదేరోజురాత్రి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. వాహనసేవల్లో తొలిరోజు రాత్రి పెద్దశేషవాహనం, ఐదవరోజు రాత్రి గరుడవాహనం, 29న స్వర్ణరథం, అక్టోబర్ 2న చక్రస్నానం ప్రధాన ఘట్టాలు



| తేదీ | ఉదయం | రాత్రి |
|---|---|---|
| 24 బుధవారం | ధ్వజారోహణం | పెద్దశేషవాహనం |
| 25 గురువారం | చిన్నశేషవాహనం | హంస వాహనం |
| 26 శుక్రవారం | సింహవాహనం | ముత్యపుపందిరివాహనం |
| 27 శనివారం | కల్పవృక్షవాహనం | సర్వభూపాలవాహనం |
| 28 ఆదివారం | మోహనీఅవతారం | గరుడవాహనం |
| 29 సోమవారం | హనుమంతవాహనం, | స్వర్ణరథం గజవాహనం |
| 30 మంగళవారం | సూర్యప్రభవాహనం | చంద్రప్రభ వాహనం |
| అక్టోబర్ 1 బుధవారం | రథోత్సవం | అశ్వవాహనం |
| 2 గురువారం | పల్లకీ ఉత్సవం, | చక్రస్నానం ధ్వజావరోహణం |


## ఆంధ్ర ప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏపిసిఆర్డిఏ)

లెనిన్ సెంటర్, గవర్నరుపేట్, విజయవాడ - 520002

### నోటీసు

ఫైల్ నెంబర్: MAU61-DP0AMRV(OTH)/39/2025-DP:

ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ చట్టం 2014 నందు సెక్షన్ 39(1) మరియు 41(3) అధికారముల ప్రకారం, విజయవాడలో ఉన్న APCRDA కార్యాలయం, ప్రస్తుతం ఈ క్రింది గౌరవనీయులైన ఎన్. జి. టి. కి సంబంధించి పర్యావరణ క్లియరెన్స్, సి. ఎఫ్. ఇ. యొక్క షరతులను క్యాపిటల్ సిటీ ఉప చట్టాలలో చేర్చాలని ప్రతిపాదించింది. ప్రతిపాదిత ఈ ప్రకటన పబ్లిష్ అయిన తేదీ నుండి 30 రోజుల వ్యవధిలోగా ఏవైనా అభ్యంతరాలు/సూచనలు ఉన్న వ్యక్తులు లేదా సంస్థలు వాటిని రాతపూర్వకంగా క్రింది చిరునామాకు పంపవచ్చు:కమిషనర్, APCRDA, లెనిన్ సెంటర్, గవర్నర్ పేట్, విజయవాడ - 520002. అభ్యంతరాలు లేదా సూచనలు పంపే వారు వారి పేరు, చిరునామా, టెలిఫోన్/ఫ్యాక్స్ నంబరు మరియు ఈమెయిల్ చిరునామా తప్పనిసరిగా ఇవ్వాలి. సంప్రదించడానికి అవసరమైన వివరాలు లేకపోతే, అభ్యంతరాలు లేదా సూచనలు పరిగణనలోకి తీసుకోబడవు. ఈ క్రింది వివరములు క్యాపిటల్ సిటీ ఉప చట్టాలలో చేర్చాలని ప్రతిపాదించిడమైనది.

**పర్యావరణ క్లియరెన్స్ పరిస్థితి-:**

| పరిమితి | పరిస్థితి | అమరావతి క్యాపిటల్ సిటీ జోనింగ్ రెగ్యులేషన్లకు ప్రతిపాదిత సవరణ |
|---|---|---|
| నీటి నిర్వహణ | ఇసి యొక్క షరతు 6-ప్రతిపాదకుడు వర్షపునీటి సేకరణ నిర్మాణాల నిర్మాణాన్ని నిర్ధారించాలి మరియు ఆ ప్రాంతంలో భారీ వర్షాలను పరిగణనలోకి తీసుకోవడం ద్వారా వర్షపునీటి నిల్వ మరియు వినియోగ వ్యవస్థను ప్రోత్సహించాలి. AP-CRDA & CA యొక్క ఉప చట్టాలలో చేర్చడం ద్వారా ప్రతిపాదకులు వీటిని తప్పనిసరి చేస్తారు. | రూల్ 606 (1) AP బిల్డింగ్ రూల్స్ 2017 తో సర్దుబాటు చేయండి. రూల్ 606 (1) ను ఈ క్రింది విధంగా చదవవచ్చు "1. జల వనరులు, రైల్వేలు, విద్యుత్ లైన్లు, విమానాశ్రయం, చమురు/గ్యాస్ పైప్లైన్లు, వారసత్వ నిర్మాణాలు, మతపరమైన నిర్మాణాలు మరియు ఈఐఏ నోటిఫికేషన్ సమీపంలో అభివృద్ధి కార్యకలాపాలను పరిమితం చేస్తూ ఎన్జీటీ జారీ చేసిన అన్ని ప్రస్తుత చట్టాలు/నియమాలు మరియు ఆదేశాలు అన్ని జోన్లలో అనుసరించబడతాయి, ఉదాహరణకు ఎ) వర్షపునీటి సేకరణ నిర్మాణం వినియోగం మరియు ప్లాట్ పరిమాణంతో సంబంధం లేకుండా అన్ని భవనాలకు అందించ బడుతుంది. G.O.Ms. No.119, dt: 28/03/2017 మరియు దాని ఉప-తదుపరి సవరణల ద్వారా జారీ చేయబడిన AP బిల్డింగ్ రూల్స్, 2017 ను చూడండి. బి) ఆంధ్రప్రదేశ్ నీరు, భూమి మరియు చెట్ల చట్టం, 2002 లోని నిబంధనలు వర్తించే చోట అటువంటి సైట్లు మరియు పథకాలతో పాటించబడతాయి. సి)రాజధాని నగరం మరియు AGC ప్రాంతంలో అభివృద్ధి అనుమతి దరఖాస్తులు IGBC/ECBC/GRIHA/EDGE నిబంధనలకు అనుగుణంగా ఉండాలి, ఇది శక్తి సామర్థ్యం, వనరులను సముచితంగా వినియోగించుకోవడంలో సహాయపడుతుంది మరియు MAU61-DP0AMRV(OTH)/39/2025-DP 1/4275324/2025 స్థిరమైన పునరుత్పాదక శక్తిని ప్రోత్సహిస్తుంది. దీనికి సంబంధించి ఒక సర్టిఫికెట్ దరఖాస్తు సమర్పణ సమయంలో సర్టిఫైడ్ నిపుణుడి నుండి అధికారానికి సమర్పించబడుతుంది. డి) 200 చదరపు మీటర్లు మరియు అంతకంటే ఎక్కువ వర్షపాతం ఉన్న ప్లాట్లోని అన్ని నివాస, వాణిజ్య, సంస్థాగత అభివృద్ధి. పునర్వినియోగం కోసం నీటి నిల్వ ట్యాంకులు. G.O.Ms.No.119, dt:28/03/2017 ద్వారా జారీ చేయబడిన AP భవన నియమాలు, 2017 మరియు దాని తదుపరి సవరణలను చూడండి. రోజుకు కనీసం 15,000 లీటర్లు మరియు అంతకంటే ఎక్కువ నీటిని విడుదల చేసే అన్ని భవనాలు లేదా 25 నివాస యూనిట్లు మరియు అంతకంటే ఎక్కువ ఉన్న ప్రాంగణాలు వ్యర్థ జలాల రీసైక్లింగ్ వ్యవస్థను కలిగి ఉండాలి. రీసైకిల్ చేసిన నీటిని ఉద్యానవన ప్రయోజనాల కోసం మరియు ఫ్లషింగ్ ప్రయోజనాల కోసం ఉపయోగించాలి. దీనికి సంబంధించి ఒక సర్టిఫికెట్ను ఎంప్యానెల్డ్ సర్టిఫైడ్ నిపుణుడు సమర్పించాలి. |
| | EC యొక్క 8వ నిబంధన - ప్రతిపాదకుడు తక్కువ ప్రవాహ ప్లంబింగ్ను ప్రోత్సహించాలి సమర్థవంతమైన ఫిక్చర్లు, సెన్సార్లు, ఆటో వాల్వ్లు, పీడనాన్ని తగ్గించే పరికరాలు టాయిలెట్లు, కుళాయిలు ఎరేటర్లు మరియు నీటిని సంరక్షించడానికి షవర్ హెడ్లు ఇవి. ప్రతిపాదకుడు ఈ మార్గదర్శకాలను బైలాస్లో చేర్చాలి. | నియమం 606 (2) కు జోడించు: NBC మరియు AP భవన నియమాలతో సమ్మతి నియమం 606 (2) ని ఇలా చదవవచ్చు "2. ఈ నిబంధనలలో చేర్చబడని భవనం అవశ్యకతలు మరియు ప్రమాణాలు ఆంధ్ర ప్రదేశ్ భవన నియమాలు, 2017 ద్వారా నిర్వహించబడతాయి మరియు జాతీయ భవన నియమావళికి అనుగుణంగా ఉండాలి. "3. డెవలపర్ వాష్ బేసిన్ కుళాయిలు, బాత్ మరియు ఇతర కుళాయిలు, షవర్ హెడ్లు మొదలైన వాటిలో తక్కువ ప్రవాహ ప్లంబింగ్ సమర్థవంతమైన ఫిక్చర్లు, సెన్సార్లు, పీడనం తగ్గించేవి స్థాపించాలి. ఈ విషయంలో సర్టిఫికెట్ను ఎంప్యానెల్డ్ సర్టిఫైడ్ నిపుణుడు సమర్పించాలి. |
| గాలి & శక్తి | EC యొక్క షరతు 11 - ప్రతిపాదకుడు DG సెట్లు MoEF & CC ద్వారా పర్యావరణం (రక్షణ) నియమాలలో సూచించబడిన శబ్దం మరియు ఉద్గార నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలి. | నియమం 606: EP నిబంధనల ప్రకారం MoEFCC నిబంధనలకు కట్టుబడి ఉండటం ఇన్కార్పొరేషన్ నియమం 606.10ని ఈ క్రింది విధంగా చదవవచ్చు "DG సెట్లు ఇన్స్టాల్ చేయబడినవి పర్యావరణంలో (రక్షణ) నియమాలులో MoEF & CC సూచించిన శబ్దం మరియు ఉద్గార నిబంధనలకు అనుగుణంగా ఉండాలి. OC కోసం దరఖాస్తు చేస్తున్నప్పుడు GoI యొక్క అధీకృత ఏజెన్సీలచే ఆమోదించబడిన DG సెట్లను సమర్పించాలి. |
| | EC యొక్క షరతు 13 - ప్రతిపాదకుడు అన్ని భవనాల ద్వారా సౌర ఫలకాలను ఏర్పాటు చేయాలని నిర్ధారించుకోవాలి, దీని కోసం పైకప్పు పైభాగంలో కనీసం 1/3 వంతు కేటాయించాలి. ఇది సౌర హీటర్ల సంస్థాపనకు అదనంగా ఉంటుంది. ప్రతిపాదకుడు ఈ మార్గదర్శకాలను ఉప-చట్టాలలో చేర్చాలి. | నియమం 606: EP నిబంధనల ప్రకారం MoEFCC నిబంధనలకు కట్టుబడి ఉండటం ఇన్కార్పొరేషన్ నియమం 606.11ని ఈ క్రింది విధంగా చదవవచ్చు "సోలార్హీటర్ల సంస్థాపనతో పాటు భవనాల పైకప్పులో కనీసం 1/3 వంతు కేటాయించడం ద్వారా డెవలపర్ సౌర ప్యానెల్లను ఇన్స్టాల్ చేయాలి" అనేది 300 చదరపు మీటర్ల కంటే తక్కువ విస్తీర్ణంలో ఉన్న వ్యక్తిగత నివాస భవనాలు తప్ప అన్ని భవనాలకు తప్పనిసరి. |
| | EC యొక్క షరతు 14 - ప్రతిపాదకుడు శక్తి సామర్థ్య మార్గదర్శకాలను (శక్తి పరిరక్షణ నిర్మాణ కోడ్) చేర్చాలి. అన్ని మూలధన సముదాయాలు, వాణిజ్య, సంస్థాగత మరియు ప్రధాన నివాస సముదాయాలు గ్రీన్ భవన భావనలను అనుసరించి నిర్మించాలి మరియు శక్తి సామర్థ్యం, తక్కువ కార్బన్ పాదముద్ర, వనరుల పరిరక్షణ మొదలైన వాటిని నిర్ధారించాలి. ప్రతిపాదకుడు శక్తి యొక్క అన్ని పెద్ద వినియోగదారులు పునరుత్పాదక శక్తి ద్వారా వారి డిమాండ్లో ఎక్కువ భాగాన్ని తీర్చాలని మరియు శిలాజ ఇంధనాల వాడకాన్ని నివారించాలని నిర్ధారించుకోవాలి; ప్రతిపాదకుడు వీటిని ఉప-చట్టాలలో చేర్చాలి. | నియమం 606(1)లో ప్రతిపాదించబడిన సవరణ మరియు ఈ క్రింది విధంగా చదవబడింది "CC మరియు AGC ప్రాంతంలోని అభివృద్ధి అనుమతి దరఖాస్తులు IGBC/ECBC/GRIHA/EDGE ని పాటించాలి ఇది శక్తి సామర్థ్యంసామర్థ్యం, వనరుల యొక్క వాంఛనీయ వినియోగం మరియు స్థిరమైన పునరుత్పాదక శక్తిని ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. భవన నిర్మాణ అనుమతిని ఆమోదించే సమయంలో ధృవీకరించబడిన నిపుణుడి నుండి ఈ విషయంలో ఒక సర్టిఫికెట్ను అధికారానికి సమర్పించాలి." నియమం 606: MoEF ఫ్లై యాష్ నోటిఫికేషన్లకు అనుగుణంగా నిర్మాణం. ఈ విషయంలో దరఖాస్తుదారుడు OC సమయంలో దరఖాస్తుదారుడు దీనికి సంబంధించిన సర్టిఫికెట్ను సమర్పించాలి |
| ఘన వ్యర్థాలు | EC యొక్క షరతు 20 ప్రతిపాదకుడు ఫ్లై యాష్ను ఉపయోగించాలని నిర్ధారించుకోవాలి. నిర్మాణ ప్రయోజనాల కోసం ఫ్లై యాష్ ఇటుకలు, PPC సిమెంట్, కాంక్రీట్ మొదలైన వాటితో సహా లోతట్టు ప్రాంతాలు, రోడ్డు కట్టలను సమం చేయడం / పునరుద్ధరించడం, వరదలు పడిన ప్రాంతాలలో ప్లాట్ఫారమ్లను పెంచడం మరియు ఫ్లై యాష్ ఆధారిత ఉత్పత్తులను ఉపయోగించడం వంటివి ఫ్లై యాష్కు అనుగుణంగా ఉండాలి. పర్యావరణం (రక్షణ) చట్టం కింద MoEF జారీ చేసిన నోటిఫికేషన్. ప్రతిపాదకుడు నిర్మాణ సంస్థలు బై-చట్టాలలో ఫ్లై యాష్ వాడకాన్ని చేర్చాలి. | నియమం 606: MoEF ఫ్లై యాష్ నోటిఫికేషన్లకు అనుగుణంగా నిర్మాణం. ఈ విషయంలో దరఖాస్తు దారుడు OC సమయంలో దరఖాస్తుదారుడు దీనికి సంబంధించిన సర్టిఫికెట్ను సమర్పించాలి. |
| జీవావరణ శాస్త్రం & వారసత్వం | EC యొక్క షరతు 13 - అమరావతి రాజధాని నగరం మరియు చుట్టుపక్కల ఉన్న అన్ని పురావస్తు, సాంస్కృతిక మరియు పర్యావరణపరంగా సున్నితమైన ప్రాంతాలు (అనగా నదీముఖద్వారాలు, మడ అడవులు, రాతి తీరాలు, గుహలు మొదలైనవి) తగినంతగా రక్షించబడి సంరక్షించబడాలి. ఉండవల్లి గుహల రక్షణ కోసం ప్రతిపాదకుడు తగిన చర్యలు తీసుకోవాలి. ASI నిబంధనల ప్రకారం ఉండవల్లి గుహల చుట్టూ 100 నుండి 300 మీటర్ల వరకు అభివృద్ధి కార్యకలాపాలు లేని జోన్గా ప్రతిపాదకుడు ప్రకటించాలి. | నియమం 606: ASI నోటిఫికేషన్ AMASR చట్టం కింద సమ్మతి విలీన నియమం 606.13 ను ఈ క్రింది విధంగా చదవవచ్చు పురాతన స్మారక చిహ్నాలు మరియు పురావస్తు ప్రదేశాలు మరియు అవశేషాలు చట్టం, 1958 కు విరుద్ధంగా ఎటువంటి అభివృద్ధి కార్యకలాపాలు జరగకూడదు |
| | EC యొక్క షరతు 15 & 26 - గ్రీన్ బెల్టుల అభివృద్ధి, గ్రీన్ కారిడార్లు, అవెన్యూ ప్లాంటేషన్లు మొదలైనవి బహుళ ఉపయోగాలు కలిగిన స్థానిక జాతులతో మాత్రమే చేయాలి మరియు నాటకంస్థానిక జాతుల వైవిధ్యాన్ని ప్రభావితం చేయకూడదు మరియు కార్బన్ నిల్వలను పెంచడానికి సహాయపడుతుంది రోడ్ల పక్కన మరియు బహిరంగ ప్రదేశాలలో లోతుగా పాతుకుపోయిన పెద్ద ఆకులను నాటడం వాయు కాలుష్య కారకాలను సింక్లుగా పనిచేసేలా అభివృద్ధి చేయాలి. | నియమం 606: తోటల పెంపకం పచ్చదనంపై APCRDA సలహా కమిటీ మార్గదర్శకాల ప్రకారం లక్షణాలు ఇన్కార్పొరేషన్ నియమం 606.14 ను ఈ క్రింది విధంగా చదవవచ్చు "పచ్చదనంపై APCRDA సలహా కమిటీ మార్గదర్శకాల ప్రకారం డెవలపర్లు బహిరంగ ప్రదేశాలలో స్థానిక మరియు లోతుగా పాతుకుపోయిన చెట్లతో పచ్చదనాన్ని అభివృద్ధి చేయాలి. |
| విపత్తు నిర్వహణ | EC యొక్క షరతు 2 - ప్రతిపాదకుడు నగరం యొక్క స్థానం (క్లాస్ III భూకంప జోన్) ను పరిగణనలోకి తీసుకొని భూకంప ప్రతిస్పందన నిర్వహణ ప్రణాళికను సిద్ధం చేయాలి. ప్రతిపాదకుడు ఉప-చట్టాలలో (సైస్మిక్ జోన్ III) భవనాల నిర్మాణ రూపకల్పన అవసరాలను చేర్చాలి | నియమం 606: రాజధాని నగర జోన్ను భూకంప నిరోధక జోన్ IIIగా పరిగణించడం నిర్మాణ విశ్లేషణ. నియమం 606.4ని ఇలా చదవవచ్చు "భవనం మరియు నిర్మాణాలు భూకంప నిరోధకతకు అనుగుణంగా రూపొందించబడాలి రాజధాని నగరాన్ని భూకంప నిరోధక జోన్ III మరియు గాలి భారంగా పరిగణించాలి. నిర్మాణ ఇంజనీర్ ఇచ్చిన నిర్మాణ స్థిరత్వ ధృవీకరణ పత్రం భవనాలను భూకంపం మరియు గాలి భారాలకు నిరోధకతను కలిగి ఉండేలా చేయడానికి భవనాల రూపకల్పన మరియు నిర్మాణంలో నిబంధనలను పాటించారని పేర్కొనాలి (వర్తించే నిర్మాణాల విషయంలో)". |
| నిర్మాణం దశ యంత్రణలు | EC యొక్క షరతు 2 - ప్రతిపాదకుడు నిర్మాణ దశలో కాలుష్య సమస్యలను తగ్గించడానికి కట్టుబడి ఉన్న విధంగా కింది ఉపశమన చర్యలను నిర్ధారించాలి. పేర్చబడిన లేదా రవాణా చేయబడిన అన్ని వదులుగా ఉన్న పదార్థాలకు టార్పాలిన్లు వంటి తగిన కవరింగ్ అందించాలి. దుమ్ము ఉత్పత్తి అయ్యే అవకాశం ఉన్న ప్రదేశంలో నీటిని చల్లాలి. ఈ పరికరాల నుండి వాయు ఉద్గారాలు డిజైన్ స్పెసిఫికేషన్లలో నిర్వహించబడేలా నిర్మాణ పరికరాలను క్రమం తప్పకుండా నిర్వహించాలి మరియు సర్వీస్ చేయాలి. యంత్రాలపై ఇన్సులేటింగ్ క్యాప్లు మరియు శబ్ద మూలం నుండి నిష్క్రమణ వద్ద సహాయాలు. కంప్రెసర్లు, జనరేటర్ మొదలైన పని ప్రదేశాలను చుట్టడానికి సన్నని రబ్బరు / సీసం షీట్ వంటి డంపింగ్ పదార్థాలను ఉపయోగించడం. ఇన్లెట్ మరియు అవుట్లెట్ మఫ్లర్లను అందించాలి. ఇయర్మఫ్లు కార్మికులకు అందించాలి మరియు కార్మికులు వాటిని ఉపయోగించుకునేలా చేయాలి. రాత్రి సమయంలో శబ్దం కలిగించే కార్యకలాపాలను సాధ్యమైనంత వరకు పరిమితం చేయాలి, దీనివల్ల కార్మికులపై మరియు పొరుగువారిపై పర్యావరణ ప్రభావం తక్కువగా ఉంటుంది | నియమం 606: పర్యావరణ నిర్వహణ చర్యలు నియమం 606.15 ని ఇలా చదవవచ్చు నిర్మాణ దశలో కాలుష్యాన్ని డెవలపర్ తగ్గించాలి ధూళి అణచివేత మరియు పలాయన ఉద్గార నియంత్రణ చర్యలు, శబ్ద నియంత్రణ అడ్డంకులను ఉపయోగించి చర్యలు, మఫ్లర్లు, నీటి కాలుష్య నియంత్రణ తాత్కాలిక మురుగునీటి శుద్ధి కోసం STP లను ఏర్పాటు చేయడం ద్వారా చర్యలు కార్మిక శిబిరం మరియు బురద నుండి అధీకృత సౌకర్యం వద్ద పారవేయడం, సంబంధిత నిర్వహణ నియమాల ప్రకారం ఘన వ్యర్థాల నిర్వహణ మరియు నీటిని అధీకృత సౌకర్యాలకు అప్పగించడం, భద్రత మరియు సైట్లోని కార్మికులకు ప్రాథమిక సౌకర్యాల కోసం పని-నిర్దిష్ట PPE అనుసరించి, పూర్తి చేసిన ధృవీకరణ పత్రంతో పాటు ఆధారాలతో నివేదించాలి. దీనికి సంబంధించి ఒక సర్టిఫికేట్ను ఎంపానెల్డ్ సర్టిఫైడ్ నిపుణుడు సమర్పించాలి. |
| జనరల్ EC షరతులు | EC యొక్క సాధారణ షరతు 2 - పర్యావరణ సమస్యల ఉల్లంఘనకు ప్రతిపాదకుడు ఉప-చట్టాలు/నిబంధనలలో శిక్షా నిబంధనను చేర్చాలి. అన్ని వాటాదారులలో నిరంతర పర్యావరణ అవగాహనను నిర్ధారించడానికి ప్రతిపాదకుడు సరైన అంతర్ దృష్టి యంత్రాంగాన్ని కూడా సృష్టించాలి. | నియమం 606: EC వయోలేషన్లకు చట్టపరమైన అమలు సామర్థ్యం నియమం 606.17 ను క్రింది విధంగా చదవవచ్చు పర్యావరణ పరిస్థితులను ఉల్లంఘించినందుకు శిక్షా నిబంధనలు ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ జారీ చేయబడకపోవడానికి దారితీస్తుంది |
| **నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ షరతులు** | | |
| పరామితి | NGT షరతు | ప్రతిపాదిత సవరణ |
| ఘన వ్యర్థాలు | షరతు సంఖ్య 5: ప్రతిపాదిత నిర్మాణాలలోని అన్ని బల్క్ మున్సిపల్ ఘన వ్యర్థాల జనరేటర్లు, నివాస మరియు నివాసేతర నిర్మాణాలు, తప్పనిసరిగా వ్యర్థాలను మూలం వద్ద వేరు చేసి, ప్రాంగణంలో కంపోస్టింగ్ లేదా బయో-మీథనేషన్ ద్వారా మొత్తం బయోడిగ్రేడబుల్ వ్యర్థాలను ప్రాసెస్ చేయాలి. | నియమం 606: ఘన వ్యర్థాల నిర్వహణ బల్క్ జనరేటర్ల ద్వారా నియమం 606.16 ని ఇలా చదవవచ్చు బల్క్ జనరేటర్లు (రోజుకు 100 కిలోల ఉత్పత్తి చేసేవి) - వాణిజ్య సముదాయాలు, సంస్థలు మరియు నివాస సముదాయాలు 50 కుటుంబాలు ప్రాంగణంలో ప్రాసెస్ చేయడానికి తగిన సేంద్రీయ వ్యర్థాల ప్రాసెసింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేయాలి |
| **CFE షరతులు** | | |
| డ్యూయల్ ప్లంబింగ్ వ్యవస్థ | షరతు సంఖ్య 4: డ్యూయల్ ప్లంబింగ్ వ్యవస్థను అవలంబించాలి మరియు మంచినీటిని నిల్వ చేయడానికి మరియు శుద్ధి చేసిన వ్యర్థ జలాలను నిల్వ చేయడానికి ప్రత్యేక ట్యాంకులు అందించాలి. | నియమం 606: ద్వంద్వ ప్లంబింగ్ వ్యవస్థ నియమం 606.18ని ఇలా చదవవచ్చు 50 నివాస యూనిట్లు, సంస్థాగత మరియు వాణిజ్య ప్రాజెక్టులు కలిగిన అన్ని నివాస భవనాలలో ద్వంద్వ ప్లంబింగ్ మంచినీరు మరియు శుద్ధి చేసిన వ్యర్థ జలాల సరఫరా కోసం వ్యవస్థను డెవలపర్ ప్రత్యేక నిల్వ ట్యాంకులతో పాటు ఏర్పాటు చేయాలి. డెవలపర్ NBC నిబంధనలు మరియు CPHEEO మాన్యువల్ ప్రకారం ద్వంద్వ ప్లంబింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి |
| గృహ నీటి నియోగాన్ని అంచనా వేయడానికి మరియు ఫ్లషింగ్ కోసం ప్రత్యేక మీటర్లు | షరతు నెం.6: గృహ మరియు ఫ్లషింగ్ ప్రయోజనాల కోసం ఉపయోగించే నీటి పరిమాణాన్ని అంచనా వేయడానికి అవసరమైన పైప్లైన్తో ప్రత్యేక మీటర్లు అందించబడతాయి. | నియమం 606.18 (i) ని ఇలా చదవవచ్చు గృహ మరియు ఫ్లషింగ్ ప్రయోజనాల కోసం నీటి వినియోగాన్ని అంచనా వేయడానికి ద్వంద్వ ప్లంబింగ్ వ్యవస్థలో ఫ్లో మీటర్లను ఏర్పాటు చేయాలి. |
| మురుగు నీటి శుద్ధి పునర్వి నియోగం నిబంధనలు | షరతు సంఖ్య 8: ఆన్సైట్ మురుగునీటి శుద్ధి వ్యవస్థలు పునర్వినియోగ నిబంధనలకు అనుగుణంగా తాజా CPHEEO నిబంధనల ప్రకారం శుద్ధిని నిర్ధారించాలి మరియు శుద్ధి చేయబడిన వ్యర్థ జలాలను ప్రాంగణంలోనే తిరిగి ఉపయోగించాలి. | నియమం 606.18 (ii) ని ఇలా చదవవచ్చు స్థాపించబడిన అన్ని STPలు తాజా CPHEEO పునర్వినియోగ నిబంధనలకు అనుగుణంగా తగిన ద్వితీయ మరియు తృతీయ శుద్ధి వ్యవస్థలను ఏర్పాటు చేయాలి. శుద్ధి చేయబడిన వ్యర్థ నీటిని ప్రాంగణంలో ఫ్లషింగ్, ఉద్యానవనం మరియు ఇతర ప్రయోజనాల కోసం తిరిగి ఉపయోగించాలి. |
| టాప్ నేల సంరక్షణ | షరతు సంఖ్య 20: నిర్మాణ కార్యకలాపాల సమయంలో తవ్విన అన్ని పై మట్టిని ప్రాజెక్ట్ సైట్లోని ఉద్యానవన/ప్రకృతి దృశ్యం అభివృద్ధిలో ఉపయోగించడానికి నిల్వ చేయాలి. | నియమం 606: పైన నేల సంరక్షణ నియమం 606.19 ని ఈ క్రింది విధంగా చదవవచ్చు డెవలపర్ పై మట్టిని 30 సెం.మీ లోతు వరకు సంరక్షించి, తోటపని ప్రయోజనాల కోసం తిరిగి ఉపయోగించుకోవాలి. దరఖాస్తుదారు సమర్పించిన సమయంలో దరఖాస్తుదారు నుండి ఒక సర్టిఫికేట్ సమర్పించాలి |
| సందర్శకుల వాహనాల పార్కింగ్ | షరతు సంఖ్య 49: ప్రతిపాదకుడు సందర్శకుల వాహనాలకు తగినంత పార్కింగ్ స్థలాన్ని అందించాలి. | షరతు సంఖ్య 49: ప్రతిపాదకుడు సందర్శకుల వాహనాలకు తగినంత పార్కింగ్ స్థలాన్ని అందించాలి. |

Sd/- **కమీషనర్, ఏ.పి.సి.ఆర్.డి.ఏ.,** విజయవాడ.


## లోక కళ్యాణానికి వినాయక హోమాలు-పూజలు

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**

లోక కళ్యాణార్థం ప్రతి ఏడాది ఇక్కడి బేరివారి మండపం వద్ద నిర్వహించే వినాయక చవితి బ్రహ్మోత్సవాల్లో భాగంగా వినాయక హోమాలు సోమవారం భక్తి శ్రద్దలతో నిర్వహించారు. రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు, వరాజీ శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ కోలా ఆనంద్ కుమార్ సారధ్యంలో ఇక్కడ భారీ ఎత్తున నవగ్రహ హోమాల్ని ఏర్పాటు చేశారు. 1994 నుంచి ఇక్కడి బేరివారి మండపం వద్ద హోమాలు నిర్వహించటం ఆనవాయితి. పంటలకు నిలయమైన జిల్లాలోని తూర్పు మండలాల్లో వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు పండాలని గాదులు నిండాలని, ప్రజలు అభివృద్ధి పథంలో నడవాలని హోమాలు నిర్వహించినట్లు స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి, కోలా ఆనంద్ కుమార్ వివరించారు. ఈ నేపధ్యంలో సోమవారం ఉదయం నుంచి బేరి వారి మండపం వద్ద భారీ ఎత్తున రెండు హోమ గుండాలను ఏర్పాటు చేసి వేదపండితులు పర్యవేక్షణలో ప్రత్యేకంగా రప్పించిన వేదపండితుల వేదఘోషతో పట్టణం దద్దరిల్లింది. హోమాల పొగతో పునీతమైంది. ఈ ప్రాంతాల్లో ఓ వైపు వర్షాభావం మరో వైపు రైతులకు గిట్టుబాటు ధరల్లేక తల్లడిల్లుతున్నారు. ఈ పరిస్థితిల్లో ప్రకృతిని పూజించటమే శరణ్యంగా హోమాలు నిర్వహిస్తున్నారు. సాధారణంగా వర్షాల కోసం శ్రీకాళహస్తీశ్వ రాలయంలో వరుణ జపం నిర్వహించటం ఆనవాయితి. సాంప్రదాయబద్దంగా ఈ జపాన్ని నిర్వహించటం మృత్యుంజయ ఆలయం వద్ద అభిషేకం నిర్వహిస్తే వర్షాలుసమృద్ధిగా కురుస్తాయనే నమ్మకం ఈ ప్రాంతాల్లో ఉంది. సోమవారం పట్టణ నడిబొడ్డులోని బేరివారి మండపం వద్ద వినాయక హోమాల్ని నిర్వహించారు. వేద పండితులు శాస్త్రోక్తంగా పూజలు, హోమాలు జరిపి వినాయకుని ప్రార్ధించారు. రాష్ట్ర బిజెపి నాయకుడు కోలా ఆనంద్ సారధ్యంలో నిర్వహించిన కార్యక్రమాలకు బిజెపి నాయకులు కార్యకర్తలతో పాటు కూటమి నాయకులు సహాకరించారు. పట్టణ ప్రముఖులు హాజరై వినాయకుని ప్రార్థించారు. ఉదయం నుంచి హోమాలు నిర్వహించి మధ్యాహ్నం పూర్ణాహుతి గావించారు. నిలువెత్తు వినాయకునికి పూజలు జరిపారు. ఈ కార్యక్రమాల్లో మాజీ శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు, తెలుగుదేశం నాయకులు విజయకుమార్, దుర్గా ప్రసాద్ బిజెపి నాయకులు పట్టణ ప్రముఖులు హాజరయ్యారు. వినాయక హోమాల సందర్భంగా బేరివారి మండపం వద్ద కోలా ఆనంద్ సారధ్యంలో భారీ ఎత్తున సహాపంక్తి భోజనాల్ని ఏర్పాటు చేశారు. వేలాది మందికి ఇక్కడ భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు ట్రాఫిక్‌ను మధ్యాహ్నం వరకు వివంసి సర్కిల్ నుంచి అనుమతించలేదు.

ట్రాఫిక్‌ను క్రమబద్దీకరించటంలో పట్టణ సిఐడి. గోపి, ట్రాఫిక్ నిర్వాహకులు వారి సహచరులు పర్యవేక్షిం చారు.

పట్టణంలో పలు చోట్ల ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద ప్రతిరోజూ అన్నదానాలు నిర్వహిస్తున్నారు. ఆదివారం 150 చోట్ల నిమజ్జనం కార్యక్రమాలు జరిపారు.

తెలుగుగంగ కాలువలో నిమజ్జనానికి సంబంధించి సిఐలు నాగార్జున్‌రెడ్డి, తిమ్మయ్య,డి.గోపిలు ప్రణాళికా బద్దగా వ్యవహారించారు.


BAJAJ FINSERV

## బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**

**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, అయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డిఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా" మరియు "ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;

(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;

(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;

(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు

(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.

(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్ళాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.

(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(08-10-25) అక్కయ్యపాలెం జీఎల్; PI90SGL13040063, 13075299, 13181375, 13209284, 13394299. అనకపల్లి భార్గవి ప్లాజా జీఎల్: PBV8SGL12851211, 12879964, 12912650, 13040643, 13169663, 13159200, 13161805, 13160365, 13344117, 13370295, 13387859. అనంతపుర్ కల్యాణ్‌దుర్గ్ రోడ్ I; PIV9SGL12909280, 13229396, 13270710, 13292384. అనంతపుర్ సుభాష్ రోడ్ I: PGA7SGL12601431, 12860782, 12859890, 12939330, 12936017, 12996536, 13158520, 13162316, 13181590, 13253418, 13246075, 13272637, 13356650. బద్వేల్ ఫోర్ రోడ్ సర్కల్ I; PJU6SGL12490693, 13031877, 13343050. బొబ్బిలి పెద్ద బజార్ మైన్ రోడ్ I; PKI4SGL12906083, 13068162, 13268882, 13269366. చిరాల సంత బజార్ I; PEJ9SGL13058146, 13179683, 13254450. దాబాగార్డెన్స్ జీఎల్; PI55SGL13299516. (09-10-25) ద్వారకానగర్ జీఎల్; PI52SGL12898394, 12954574, 13016941, 13066305, 13104983, 13104573, 13165249, 13258391, 13300295, 13290595, 13315917, 13325245, 13353854. ఏలూరు వసంత్ మహల్ స్ట్రీట్ జీఎల్; PEG8SGL13347830. గుడివాడ బిజిఎల్; P563SGL13337796. గూడూర్; P5N7GOL5498224, 11077555. గుంటూర్ అరుండేల్ పేట్ జీఎల్; PEK1SGL13344997. హెచ్‌బీ కాలోనీ జీఎల్; PI58SGL12852671, 13162467, 13210345, 13311269. హిందూపూర్ లక్ష్మి ఎన్‌క్లేవ్ జీఎల్; PEG4SGL12932577, 12960028, 12951259, 12998117, 13012179, 13035476, 13101846, 13182913, 13225217, 13321570. జంగారెడ్డిగూడెమ్ ఏలూరు మైన్ రోడ్ జీఎల్; PGH1SGL13010784, 13143850, 13289348, 13392092. కదిరి ఎన్‌టీఆర్ సర్కల్ I; PIW8SGL12859767, 13159411, 13167173, 13338781, 13363840, 13370520, 13370276. (10-10-25) కాకినాడ జగన్నాయిక్‌పూర్ జీఎల్; PBW1SGL13034276, 13128283. కంచర పాలెం జీఎల్; PI54SGL12912628, 12910063, 12955734, 12987786, 13141503, 13158353, 13272750, 13288398, 13379798. కాశీబుగ్గ కేటీ రోడ్ జీఎల్; PEG5SGL12646890, 12833220, 12892596. కొత్తపేట గుంటూర్; P73FSGL12853276, 13031588, 13229816. కూర్మన్నపాలెం జీఎల్; PI57SGL12908622, 13083048, 13093596, 13126417, 13116525, 13116243, 13281039, 13335379, 13355859, 13362350. కర్నూల్ గాంధీ నగర్ జీఎల్; PBW2SGL13208313, 13255371. మదనపల్లె ఎన్‌టీఆర్ సర్కల్ I; PEG6SGL11857664, 12961411, 12979701, 13000344, 13000536, 13068931, 13068448, 13167442, 13181826, 13257462, 13259250, 13296645, 13335311. మధురవాడ జీఎల్; PI93SGL13076828, 13145850, 13211270. (13-10-25): ముర్రిపాలెం జీఎల్; PI94SGL12970477. నంద్యాల్ శ్రీనివాస్ నగర్ జీఎల్; PEO1SGL13000476, 13206190, 13229880, 13374245. నరసారావుపేట్ అరుండేల్ పేట్ జీఎల్; PEO2SGL13190099, 13288322, 13369931. నర్సీపట్నం మైన్ రోడ్ I; PIW7SGL12941386, 13063733, 13117207, 13249680. నెల్లూర్ బీజీఎల్; P468SGL13158528, 13157677, 13321695. నెల్లూర్ జీఎల్; P19ISGL12859085, 12932978, 13076797, 13391950. నెల్లూర్ స్టోన్‌హౌస్‌పేట్ జీఎల్; PXB4SGL12939992, 12974312, 13084664, 13085954, 13315207, 13358061. నెల్లూర్ వేదయపాలెం జీఎల్; PXB5SGL12430358, 12430770, 12953871, 12994794, 13123172, 13124676, 13270526. కొత్త గాజువాక జీఎల్; PI53SGL12889537, 12890462, 13098964, 13122964, 13122657, 13135230, 13162415, 13225195, 13345111. (14-10-25) పాత గాజువాక జీఎల్; PB47SGL13059359, 13159002, 13185919, 13357745. ఒంగోలె కర్నూల్ రోడ్ జీఎల్; PEJ8SGL11930110, 12853886, 12873178, 12890373, 12896817, 13054126, 13096076, 13158045, 13177588, 13182919, 13257286, 13354160, 13373376. పెద్దవాల్టైర్ జీఎల్; PI56SGL12936985, 13029094, 13103190, 13205441, 13360660, 13389584. పెందుర్తి జీఎల్; PI92SGL12861205, 12872567, 12870809, 12881330, 12936970, 12928070, 13228340, 13313358, 13370402. పీలేరు కడప రోడ్ జీఎల్; PEG3SGL12374557, 12382044, 12673275, 12669504, 12875942. రైల్వే కోడూరు నేతాజీ రోడ్ జీఎల్; PGC5SGL12853957, 12853457, 12870542, 12890785, 12904880, 13029368, 13026007, 13080783, 13093926, 13100529, 13205535, 13200980, 13229649, 13249427, 13248907, 13290823, 13313798. రాజమండ్రి దేవీ చౌక్ జీఎల్; PBW3SGL13145020. రవీంద్ర నగర్ జీఎల్; PI95SGL12889910, 12911642, 12993672, 12997703, 13122837, 13161230, 13189940, 13294690, 13374456. (15-10-25) రాయచోటి బంగ్లో రోడ్ జీఎల్; PBW4SGL12663024, 12716834, 12834504, 12970338, 12996691, 12994769, 13041762, 13057275, 13073201, 13073150, 13183016, 13225529, 13296202, 13324548, 13341902, 13360848, 13372849, 13371472. శ్రీకాకుళం రామ లక్ష్మణ జీఎల్; PBW5SGL13205070, 13361051. శ్రీకాళహస్తి మైన్ రోడ్ I; PGC6SGL12854963, 12874090, 12932440, 13268081, 13359762, 13395358. శృంగవరపు కోట కస్పా వీధి జీఎల్; PBW6SGL12547455, 13095248. సూళ్లూర్‌పేట పాండు రంగ స్ట్రీట్ జీఎల్; PBW7SGL12855012, 12853789, 12977183, 13010450, 13038918, 13064298, 13073455, 13159573, 13318625, 13317193, 13317766, 13314321, 13353780, 13360925. తాడిపత్రి కృష్ణ పురం జీఎల్; PBW8SGL12940338, 12933578, 12949647, 12978201, 12979614, 12992748, 13059273, 13097622, 13124359, 13138500, 13143074, 13186858, 13182734, 13271578, 13377692. తణుకు వేలుపురు రోడ్; PLH8SGL13014776, 13158164. తగరపువలస భీమిలి రోడ్ I; PIW6SGL13107045. తిరుపతి బైరాగి పట్టెడ జీఎల్; PMB8SGL12804645. (16-10-25) తిరుపతి బీజీఎల్: P442SGL12960389, 13018377, 13117979, 13185582, 13205702, 13206791, 13206184, 13207079, 13206470. తిరుపతి లీలమహల్ జీఎల్; PNB1SGL12853666, 12928975, 12980860. తిరుపతి ఆర్‌సీ రోడ్ జీఎల్; PNB2SGL13123747. తిరుపతి తిలక్ రోడ్ జీఎల్; PMB9SGL12909940. తుని సినిమా రోడ్ జీఎల్; PBW9SGL12914315, 13191276. విజయవాడ అజీత్ సింహ్ నగర్ జీఎల్; PLB9SGL12856541, 12872565, 12935412, 13097905, 13189156, 13238095, 13235799, 13271079. విజయవాడ భవానీపురం జీఎల్; PMB1SGL12898331, 12898875, 12958332, 12958299, 13036877, 13062021, 13093782, 13227566, 13280197. విజయవాడ ఎలూరు రోడ్ జీఎల్; PMB2SGL12794290. విజయవాడ గవర్నర్‌పేట్ జీఎల్; PMB7SGL13254171. (17-10-25) విజయవాడ ఇబ్రాహింపట్నం జీఎల్; PMB6SGL12853932, 12858228, 12906067, 12939225, 12931843, 12949652, 13012405, 13105218, 13237365. విజయవాడ లబ్బీపేట్ జీఎల్; PGA8SGL12860336, 12888128, 13100517, 13156704, 13279639, 13274608, 13271182, 13369177. విజయవాడ వన్ టౌన్ జీఎల్; PMB3SGL12868502, 12914314, 13077702, 13184505, 13253672. విజయవాడ రామవరపాడు జీఎల్; PMB5SGL13097094. విజయవాడ సత్యనారాయణపురం జీఎల్; PMB4SGL12780406, 12956171, 12972068, 13142489, 13163807, 13163330, 13238094. వైజాగ్ బీజీఎల్; P408SGL12858104, 12857728. వైజాగ్ గోపాల్పట్నం జీఎల్; PB91SGL12529939, 12552004, 12609386, 12689404, 12879067, 13035689, 13093507, 13122397, 13166540, 13187084, 13187526, 13278941, 13341300, 13394388. విజయనగరం ఏ జీ రోడ్ జీఎల్; PBX1SGL12876766, 13138303, 13192903, 13214871, 13215527, 13236265, 13295983, 13317944, 13317807, 13318192, 13316528, 13316842, 13317392, 13335062, 13374039. విజయనగరం ఎంజీ రోడ్ జీఎల్; PCZ4SGL12892579, 12990234, 13063406, 13086183, 13246581, 13316357.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

# వార్త

ఎత్తైన పర్వతాలను ఎక్కేందుకు ఎలా వంగి నడుస్తామో ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కొంత అణకువతో మెలగాలి.

- ఎమర్సన్

# ప్రజారోగ్యాన్ని పీలుస్తున్నదెవరు?

జనారోగ్యమే జాతి మహాభాగ్యమనే లక్ష్యంతో దేశ ప్రజలను పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసేందుకు స్వాతంత్య్రం వచ్చినప్పటి నుండి లక్షలాదికోట్ల రూపాయలు ఖర్చుచేశాం, చేస్తూనే ఉన్నాం.అటు కేంద్ర ప్రభుత్వం కానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు లెక్కలేనన్ని పథకాలు ప్రవేశపెట్టాయి. మన రాజ్యాంగ నిర్మాతలు ప్రజారోగ్యం విషయంలో పాలకులు తీసుకోవాల్సిన చర్యల గూర్చి రాజ్యాంగంలో పొందుపరిచారు. స్వాతంత్య్రం వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా నేటికీ అందరికీ ఆరోగ్యవసతులు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయనే చెప్పొచ్చు. ప్రజారోగ్యంపై దాడులు కొనసాగుతున్నాయి. ఎంతో ఆధునిక విజ్ఞానం సముపార్జించుకున్నామని విర్రవీగే మానవజాతికి ప్రకృతి విసురుతున్న సవాళ్లకు వారూవీరు అనితేడా లేకుండా అందరూ బలైపోతున్నారు.ఆ శక్తి ముందు మానవుడు ఎప్పుడూ తలదించుకోవాలనే వాస్తవాన్ని చాటుతూ వ్యాధులు ప్రబలిపోతున్నాయి. కొత్త కొత్త మందులు, చికిత్సలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సంపాదించుకుంటున్నా అంతకు రెట్టింపు స్థాయిలోకొత్తకొత్త వ్యాధులు వస్తున్నాయి. కోట్లాది మంది రోగపీడితులు అవుతున్నారు. లక్షలాది మంది ప్రాణాలు వదులుతున్నారు. ఏరోగం ఎవరిని కబళిస్తుందో చెప్పలేని వింత పరిస్థితులు ఏర్పడుతున్నాయి. మొన్న చెన్నైలో 39యేళ్ల వైద్యనిపుణుడు ఆస్పత్రిలో రోగులను పరిశీలిస్తూ గుండెపోటుతో మరణించాడు.ఆయన గుండెకు సంబంధించిన వైద్యనిపుణుడే. అలాంటి రోగులకు సేవలు అందిస్తూనే ఆయనే కన్నుమూశారు. ఇలాంటి సంఘటనలు ఎన్నో చోటు చేసుకుం టున్నాయి. కారణాలు ఎన్నో చెబుతున్నారు. మొన్నటివరకు ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా బారినపడినవారు వాడిన మందుల ప్రభావం నుండి ఇప్పటికీ కోలుకోలేకపోతున్నారు. ఇవికాక దోమల ద్వారా వస్తున్న వ్యాధులు అన్నీఇన్నీ కావు. గత రెండు నెలలుగా దేశంలో కొన్ని ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలు కుంభవృష్టి, వరదలతో జనజీవనం అతలాకుతలం అవుతున్నది. వ్యాధులు విజృంభించిపోతున్నాయి. దోమలను నియంత్రించడం సాధ్యం కావడంలేదు. శ్రీకాకుళం, విజయనగరం తదితర జిల్లాల్లో వస్తున్న విషజ్వరాలు దోమల వల్లనే సోకుతున్నాయని చెబుతున్నారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, తదితర రాష్ట్రాల నుంచి వస్తున్న దోమలను నియంత్రించలేకపోతున్నారు. వాటిపై పిచికారి చేస్తున్న మందులు అంతగా పనిచేయడం లేదని, ఆ దోమల్లో రెసిస్టెంట్స్ పెరిగిపోయిందని వైద్యవర్గాలే చెబుతున్నాయి. ఇక గతంలోవచ్చిన స్వైన్‌ఫ్లూ, ఎబోలా, చికెన్‌గున్యా, అన్నింటికంటే మించి డెంగ్యూ ఇలా ఒకటేమిటి రకరకాల విషజ్వరాలు విస్తరిస్తూనే ఉన్నాయి. అయితే ఈ వ్యాధుల నుండి రోగనిరోధక శక్తి ఉన్నవారు బయటపడే అవకాశా లున్నట్లు డాక్టర్లు చెబుతున్నారు. ఒక్క అల్లోపతి డాక్టర్లేకాదు,ఆయుర్వేద, హోమియో,తదితర అన్నిరంగాల డాక్టర్లు, వైద్యరంగ నిపుణులు శరీరంలో ఇమ్యూనిటీ పెంచుకోవాలని సూచనలు ఇస్తున్నారు. ఈ విషయం ఇప్పుడు కొత్తగా చెప్పడంలేదు. ఏనాటి నుంచో చెబుతున్నారు. అయితే ప్రజలకు వాస్తవాలు తెలిసి కూడా రోగనిరోధక శక్తి ఎందుకు పెంచుకోలేకపోతున్నారు. రోగాలకు కారణాలు ఏమిటి? కారకులు ఎవరు? తదితర అంశాలు పరిశీలించాల్సిన తరుణమిది. రోగనిరోధక శక్తి ఒక్క రోజులోనో,వారంలోనో, నెల రోజుల్లోనో పెరిగేదికాదు.బాల్యం నుంచి సమతుల్యమైన మంచి పోషకవిలువలు కలిగిన పౌష్టికాహారం అందించాలి.ఏ మేరకు అందిస్తున్నామో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. పౌష్టికాహార లోపంతో ప్రధానంగా నిరుపేదలు అల్లాడిపోతున్నారు. పౌష్టికాహారం సంగతి దేవుడెరుగు. అర్థాకలితో అలమటిస్తున్న వారు భారత్‌లో కోట్ల సంఖ్యలో ఉన్నారు.వారిలో రోగ నిరోధక శక్తి ఎలా వస్తుంది? ఎక్కడి నుంచి వస్తుంది? మరొకపక్క కాలుష్యం ప్రజారోగ్యాన్ని కాటువేస్తున్నది.కాలుష్య నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు దాదాపు కాగితాలకే పరిమితమవుతున్నాయి. వాయు, నీటి కాలుష్యాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. వర్ష, చలికాలాలు వస్తున్నాయంటే ప్రజలు భయపడే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో వాయుకాలుష్యం అదుపు తప్పిపోవడంతో పాఠశాలలకు సెలవులు ఇవ్వాల్సిన పరిస్థితులు యేటా చూస్తూనే ఉన్నారు. ఎందరో అనారోగ్యానికి బలైపోతున్నారు. చలికాలంలో ఈ కాలుష్యాన్ని భరించలేక ఏకంగా నగరాన్ని వదిలి దూరప్రాంతాలకు వెళ్తున్న కుటుంబాలు ఇటీవల పెరిగిపోతున్నాయి. ఒక ఢిల్లీయే కాదు. భారతదేశంలో దాదాపు వంద నగరాలకుపైగా ఈ కాలుష్యపు కోరలో చిక్కుకొని అతలాకుతలం అవుతున్నాయి.కాలుష్యాన్ని తగ్గించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం కావడంలేదు.మరొకపక్క వాహనాలు వదులుతున్న పొగ దీనికి తోడవుతున్నది. ఇంకొకపక్క ధూమపానం కూడా ప్రజారోగ్యాన్ని కాటేస్తున్నది. భారత్‌లో ఇరవైకోట్ల మందికిపైగా పొగాకు అలవాటు పడ్డారు. ఇందులో బీడిలు తాగేవారే ఎక్కువ. బీడిలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్ల మైనర్లు కూడా ఈ బీడిలకు అలవాటుపడడం ఆందోళన కలిగిస్తున్నది. బీడి, చుట్టా, సిగరెటు, హుక్కా, రూపేరేఖలు, విలాసాల్లో తేడాలే కానీ వాటన్నిటికి మూలం పొగాకు. ప్రపంచవ్యాప్తంగా అనారోగ్య కారణాల్లో ధూమపానం ఇప్పుడు రెండోస్థానానికి చేరింది.ఇలాంటివెన్నో ప్రజల అనారోగ్యానికి కారణాలవుతున్నాయి. రోగనిరోధక శక్తి తగ్గిపోతున్నది. ఇలాంటి పరిస్థితుల్లో రోగనిరోధక శక్తి ఎలా పెరుగుతుందో, ఎలా పెంచుకోవాలో పాలక పెద్దలు మనసుపెట్టి ఆలోచించాలి.

> అంధుని చేతికి ఆసరాగా ఊతకర్ర ఎంత అవసరమో, ఆపదలో ఉన్న వారికి ధైర్యం అంత అవసరం.



రామకృష్ణ పరమహంస

> అధికారం ఉంటేనే గొప్పవారు కారు. దాన్ని వినియోగించే తీరును బట్టి గొప్పవారు అవుతారు.



ఆస్కార్‌వైల్డ్

# ప్రజావాక్కు



## పెరుగుతున్న సైబర్ నేరాలు

ఇటీవలి కాలంలో సాంకేతికత విస్తృతంగా అందుబాటులోకి రావడంతో స్మార్ట్‌ఫోన్లు, ఇంటర్నెట్, డిజిటల్ చెల్లింపులుపెరిగినప్పటికీ, వాటితోపాటు సైబర్ నేరాలు కూడా ఆందోళనకర స్థాయికి చేరాయి. జాతీయ సగటు సైబర్ క్రైమ్ రేటు 4.8 శాతం కాగా, తెలంగాణలో ఇది 40.3 శాతానికి పెరిగి దేశంలో అగ్రస్థానంలో నిలవడం గంభీరమైన సమస్య. సైబర్ నేరాల ధోరణులు మరింత దారుణంగా మారాయి. హైదరాబాద్‌లో ఐటీ ఉద్యోగి క్రిప్టో పెట్టుబడుల పేరుతో 2.8 కోట్లు కోల్పోవడం, కర్ణాటకలో రిటైర్డ్‌ఉద్యోగి 50లక్షలు దోచేయబడడం,ఢిల్లీలో విద్యార్థిని వ్యక్తిగత సమాచారం కోల్పోవడం వంటి సంఘటనలు దీనికి నిదర్శనాలు. బిఎస్ఎన్ఎల్ డేటా లీకులు మన సైబర్ భద్రతా లోపాలను బహిర్గతం చేశాయి.

- సి.సాయిరుత్విక్, శ్రీకాకుళం

## యూరియా కొరతతో ఇబ్బందులు

యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యం రాష్ట్రవ్యాప్తంగా ఉన్నది. ఎందుకు ఈ పరిస్థితి దాపురించింది. అంటే ప్రణాళిక లోపం అని చెప్పక తప్పదు. యూరియా స్టాక్ పాయింట్స్ నిర్మించుకుంటే ఆ సమస్య రాకపోయేది. వర్షాకాలంలో రైతులకు అవసరం అయిన వస్తువులలో యూరియా ఒకటి. మరి ఎందుకు అవసరానికి యూరియా లేకపోతే ఏమి లాభం అని రైతులు చెపుతున్న మాటలు విచారం కలిగిస్తున్నాయి. గత దశాబ్ద కాలంలో ఎన్నడూ ఈ పరిస్థితి దాపురించలేదు అని రైతులే చెపుతున్న పరిస్థితి ఉంది. ఇప్పటికైన ఒక ఐఎఎస్ సారథ్యంలో కమిటని ఏర్పాటుచేసి సమస్య పరిష్కారం చెయ్యాలి.

- భారత అవినాష్, జనగామ

## పెంచుడేనా తగ్గింపు లేదా?

దేశంలో నిత్యావసర వస్తువుల సరుకుల ధరలు పెంచుడే గాని తగ్గింపు లేదు. సిలిండర్, పెట్రోల్, డీజిల్, బంగారం, కూరగాయలు, వస్తువులు, ఆహార పదార్థాలపై జీఎస్టీ, చార్జీలు, బ్యాంక్ రుణాల వడ్డీ రేట్లు ఒకటేమిటి అన్నీ పెరిగి సామాన్యుడు,మధ్యతరగతి ప్రజలు అవస్థలు పడు తున్నారు. కావున ప్రభుత్వం ధరల నియంత్రణ మార్గం వెతకాలి. సామాన్యులకు ఊరట కల్పించాలి.

- డి.చాంద్ బాషా, కర్నూలు

## మోడీ చైనా పర్యటన

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, భారత్‌పై విధించిన 50 శాతం టారిఫ్‌లు మన దేశ ఆర్థికవ్యవస్థపై కొంత మేరకు ప్రతికూల ప్రభావం పడేది. కొంతమేరకు వాస్తవమే అయినా కూడా ఇలాంటి సంక్షోభ సమయంలోనే మన సత్తా ఏంటో చాటాలి. ముఖ్యంగా మనం అమెరికాకు ఎగుమతి చేసే వస్త్ర పరిశ్రమ, ఆక్వా పరిశ్రమలఎగుమతులను రీరూట్ చేసుకోవాలి. అమెరికా పొగరు అణచటానికి త్వరలో చైనాలో తీయంజిన్ వేదికగా జరగనున్న షాంఘై సహకారం సదస్సు (ఎస్.సి.ఓ ) లో చైనా ప్రధాని జిన్‌పింగ్‌తో పాటు భారత ప్రధాని మోడీ, రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో పాటు వర్తమాన దేశాలు పాల్గొంటున్నాయి. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సుంకాలతో భారత్‌పై విరుచుకుపడుతున్న వేళ మోడీ చైనా పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

-వెగ్గళం శ్రీనివాస్, హైదరాబాద్

## స్టడీ సర్కిల్ ఎంతో చేయూత

ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలలోని నిరుద్యోగ పట్టభద్రులు ఎందరో తెలివైన వారున్నారు. ఉన్నత స్థాయి ప్రవేశ పరీక్షలకు దూరంగా ఉన్న నగరాలలో కోచింగ్ కోసం, ప్రస్తుతం లక్షలో ఖర్చు భరించే స్తోమత లేదు. ఈ క్రమంలో అటువంటి కుటుంబాల పిల్లలకు ప్రభుత్వం నిర్వహిస్తున్న స్టడీ సర్కిల్స్ ఎంతో చేయూత. వాటిని ఇంకా అభివృద్ధి చేయడం అవసరం. ఉత్తరాంధ్రకు ఉన్న సెంటర్‌ను బలోపేతం చేయుటకు అభ్యర్థులు విన్నపం ఇవ్వడం ఎంతో సమంజసం. రాష్ట్ర సంక్షేమ శాఖ వీటికి ప్రాధాన్యం ఇచ్చి ఔత్సాహిక విద్యార్థులకు మంచి ఆఫీసర్లుగా తీర్చి దిద్దగలదు. ఈ ఘనత ప్రభుత్వానికి సహాయం చేసే వ్యక్తులకు చెందుతుంది. కృషిని ప్రోత్సహించే ఆలోచనే ఉపాధిని సృష్టిస్తుంది.

-బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

## లడ్డూను వేలం వేయొద్దు

ఈ మధ్యన అనేకులు గణేశ నవరాత్రులలో భాగంగా దేవునికి సమర్పించిన లడ్డూ ప్రసాదాన్ని బహిరంగంగా వేలం వేయటం వెనుక ఆధ్యాత్మిక అంశం కన్నా వ్యాపార, ప్రచార ధోరణి కనిపిస్తోంది. అసలు దేవుడి ప్రసాదాన్ని బహిరంగంగా వేలం వేయటం అన్నది ఎంతవరకు సబబు. లడ్డూను వేలంలో కొనుకున్న సదరు వ్యక్తి ఆ లడ్డూను తన మిత్ర పరివారానికి పంచుకుంటాడు తప్ప నిమజ్జనం రోజున దర్శించుకున్న భక్తుడికి అందకుండా పోతోంది. భక్తులకు పంచాలి.

-కప్పగంతు వెంకట రమణమూర్తి, సికింద్రాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఆర్థిక అగ్నిపరీక్షలు ఎదుర్కొనక తప్పదు!

**చైనాతో సంబంధాలు ఇనుమడింప చేసుకోవటం కూడా కత్తిమీద సాము లాంటిదే. పాకిస్థాన్‌కు లాభం ఎల్లప్పుడూ చేకూర్చాలనే చైనా ఎత్తుగడను భారత దేశం నిజాయితీగా వ్యవహరిస్తూ ఎదుర్కోక తప్పదు.అదేవిధంగా అమెరికా దూరంగా జరగడంతో వచ్చే నష్టాన్ని పూడ్చుకోడానికి చైనాకు మరింత దగ్గరయినా ప్రమాదమేనని గత అనుభవాలు చెప్పకనే చెప్తున్నాయి. అందువల్లనే ప్రధాని మోడీ రష్యా, జపాన్‌లతోపాటు ఈస్ట్, వెస్ట్ ఆసియా దేశాలతో కూడా అన్నిరకాల సంబంధాలను మెరుగుపర్చే దిశలో అడుగులు వేస్తున్నారు. దేశ సరిహద్దుల చుట్టూ ఉన్న ఇరుగుపొరుగు దేశాలను కూడా మరింత స్నేహభావంతో చూడకతప్పదు. అమెరికన్ సుప్రీంకోర్టు తీర్పు,కాంగ్రెస్ విధానం, ట్రంప్‌కు వ్యతిరేకంగా ఉంటే ట్రంప్ ప్రచండ వేగానికి కళ్లెం పడ్డట్లే.అంతర్జాతీయ వ్యవహారాలు ఒక పట్టున తేలేవికావు కానీ స్వలాభాపేక్ష లేని భారత్ విధానాలకు అంతిమంగా విలువలతోపాటు విజయం కూడా దక్కాలని ఆశించటం తప్పేమీ కాదు.**



రావులపాటి సీతారాం రావు

యుయస్‌లోని కోర్టులు 'చెక్స్ అంటే బాలెన్స్‌న్స్' సూత్రాన్ని కచ్చితంగా పాటిస్తున్నాయని అక్కడి హైకోర్టు తీర్పు డొనాల్డ్ ట్రంప్ వివిధ దేశాల మీద విధించిన టారిఫ్ విషయంలో చెప్పకనే చెబుతున్నది.ప్రజాస్వామ్యం సక్రమ రీతిలో పాటించడానికి అధికారాలను లెజిస్లేచర్, జ్యూడిషియరీ, పాలనా వ్యవస్థ మధ్య విభజించి దేశాన్ని పాలించాలనేసూత్రాన్ని ఫెడరల్ వ్యవస్థలో తు.చతప్పకుండా పాటించడానికి అమెరికా ప్రయత్నిస్తున్నందుకు, (అమెరికా అనుసరిస్తున్న విదేశాంగ విధానాలు ఏ విధంగా ఉన్నా) తప్పకుండా భారత్ లాంటి దేశాలు గుర్తించాలి. సుంకాలు విధించడంలో అమెరికా ప్రసిడెంట్ తన పరధులు దాటారని కోర్టు స్పష్టపర్చిన నేపథ్యంలో, పై కోర్టులో ఈ విషయంలో అప్పీలు చేస్తున్నందువల్ల,తన నిర్ణయం యధావిధిగా పాటించకతప్పదు అని మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్న ట్రంప్‌ను చూసి జాలిపడక తప్పదు. నాయకుడికి ప్రజలు విధానాల విషయంలో పట్టువిడుపులు ఉండక తప్పదని విజ్ఞులు చెబుతున్నా వినకుండా మొండిగా ఉన్న ట్రంప్‌ను అసమర్థ నాయకుడిగా వేలెత్తి భవిష్యత్తులో చూపిస్తుంది. ప్రధాని మోడీ దిగ్విజయంగా బలంగా ఉన్న చైనా, జపాన్, రష్యా దేశాలతో సంబంధాలు అనుకూల రీతిలో పునరుద్ధరించుకొనే ప్రయత్నాలను దేశవాసులు హర్షించకతప్పదు. మోడీ ప్రజానాయకుడిగా భేషజాలకుపోకుండా ఈ విషయాలలో అమోఘమైన ప్రజ్ఞాపాటవాలను వెలికితీయడం గమనార్హం. ఇప్పటి వరకూ ట్రంప్ విధించిన 50 శాతం టారిఫ్ విషయంలో భారత్, నిర్మాణాత్మక పరిణితిని ప్రదర్శించింది. యు.యస్. అధికారులు, పాలకులు రెచ్చగొట్టే విధంగా నప్రకటనలు చేస్తున్నప్పటికిని, తొణకని రీతిలో భారత్ తన సహజ రీతి నిబ్బరాన్ని ప్రదర్శిస్తూ టారిఫ్ విధానంలో దేశానికి మేలు చేకూర్చే విధంగా నిర్ణయాలు తీసుకోటానికి సిద్ధంగా ఉండటం విదేశాలు కూడా గమనించి, అదే రీతిలో తాము కూడా ట్రంప్‌కు లొంగకుండా నిర్ణయాలు తీసుకొనేందుకు సిద్ధంగా ఉండటం భారత్ స్థితిప్రజ్ఞతను గుర్తించినట్లయింది. అదే విధంగా అమెరికాలో ఇదివరకు తలపెట్టిన ఆర్థిక ఒడంబడికలను కాదనటం లేదు. ఇంకా అవి పరిగణనలోనే ఉన్నాయన్న అభిప్రాయాన్ని కలుగచేయడం వల్ల అమెరికా ఆ ట్రేడ్ డీల్‌ను ఏ విధంగా పరిష్కరించాలో తెలియక కుడితిలో పడ్డ ఎలుకలా కొట్టుమిట్టాడుతున్నది. 25 శాతం పెనాల్టీని సుంకాలపై విధించినా, ట్రేడ్ డీల్‌ను అధికారికంగా భారత్ కాదనకుండా ప్రాప్తకాలజ్ఞాతను ప్రదర్శిస్తున్నది. ఒక విధంగా రానున్న కాలంలో భారత్‌ను ఆర్థికంగా నష్టపరిచేట్లు ఉన్నా, ఆచరణాత్మక విధానాలు పరిగణనలోకి తీసుకుంటూ నష్టం కలగకుండా ఏ విధంగా ఈ టారిఫ్ సమస్యను అధిగమించాలో నిగూఢంగా అనేక ప్రతిపాదనలను ఆలోచిస్తున్నది. ఆ క్రమంలోనే చైనా,రష్యా, జపాన్‌లతో ఆర్థిక, వాణిజ్య సంబంధాలను మెరుగుపర్చుకొనేందుకు ఆ ప్రభుత్వాలతో సంప్రదింపులు జరుపుతున్నది. టారిఫ్‌ల రూపంలో నష్టపోయే వ్యాపార సంస్థలను భారత ప్రభుత్వం నిరుత్సాహపర్చకుండా ప్రభుత్వం తలపెట్టున్న విధానాలు నష్టాలు లేకుండా, మేలు చేకూరుస్తాయన్న ఆశావహ దృక్పథాన్ని కల్పించడానికి ప్రయత్నిస్తుండడం విశేషం.




డొనాల్డ్ ట్రంప్‌ను ఫెడరల్ అప్పీల్స్ కోర్టు ప్రసిడెంట్‌కు అడ్డగోలుగా అపరిమితమైన టారిఫ్‌లు ప్రతి దేశం మీద విధించే న్యాయసమ్మతమైన హక్కు లేదని చెప్పటం, టారిఫ్ విధింపబడ్డ దేశాలకు ఒక విధంగా ఊరట లభించే విషయమే! ప్రసిడెంట్‌కు ఉన్న అత్యవసర అధికారాలను అతిక్రమించటమే ఈ విధమైన టారిఫ్‌లు విధించటాన్ని కాంగ్రెసు ఒప్పుకుంటుందని మేము భావించటం లేదు అని ఫెడరల్ కోర్టు ఇచ్చిన రూలింగ్‌లో చెప్పటం గమనార్హం! పదకొండు మందితో కూడిన ఫెడరల్ కోర్టు బెంచి 7-4 తేడాతో ఈ తీర్పు ఇవ్వటం జరిగింది. అయితే మిడ్ అక్టోబర్ వరకూ ప్రసిడెంట్ సుప్రీం కోర్టుకు అప్పీలుకు వెళ్లేంతవరకూ ఈ సుంకాల చెల్లింపు విధానం ఆచరణలో ఉంటుందని భావించవచ్చు. సుప్రీం ఈ జడ్జిమెంట్‌ను అంగీకరిస్తే అమెరికా పూర్తిగా నాశనం అవుతుందని ట్రంప్ భావిస్తూ సుప్రీంకోర్టు తన విధానాలనే ఒప్పుకొనే తీర్పు వస్తుందని ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. ఏదిఏమైతేనేం ఈ గడ్డు సమస్యను భారత్ ఏ విధంగా ఎదుర్కొంటుందో అని దేశంలోనూ, బయటా చర్చనీయాంశంగా మారింది.ప్రధానిమోడీ నిజానికి డొనాల్డ్ ట్రంప్‌తో అంతకు మునుపు టర్మ్‌లోచాలా ఆత్మీయంగా వ్యవహరించారు. వారిద్దరి వ్యక్తిగత సంబంధాలు ఇతర దేశాలు అసూయ చెందే విధంగా ఉండేవి. రెండవసారి ట్రంప్ ప్రసిడెంట్‌గా కావాలని ప్రధాని మోడీతో పాటు భారతీయులు అందరూ అభిలషించారు. వైస్‌ప్రసిడెంట్‌గా తెలుగు వనిత ఉషా చిలుకూరిని చేసుకున్న జె.డి వాన్స్ ఎంపిక కావటంతో తెలుగు వారికి ట్రంప్ మరింత దగ్గరయ్యారు. అందుకనే తెలుగువారే కాకుండా అమెరికాలో ఉన్న ఎక్కువ మంది భారతీయులు ప్రసిడెంట్‌గా ట్రంప్ కావాలని కోరుకోవటంతోపాటు అనేక రకాలుగా ఆయనఎన్నికలో సహాయపడ్డారని చెప్తారు. ఎన్నికల తర్వాత కారణాలు ఏవైనా ట్రంప్ కావాలనే భారత్‌ను చిన్నచూపు చూస్తున్నారని ఒక విధంగా మోడీని ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తున్నారని దౌత్యవర్గాలు భావిస్తున్నాయి. ఈ సుంకాల విధింపును తట్టుకొని దేశ ఆర్థిక విధానాలను, వాణిజ్యపరంగా లాభాలు తగ్గకుండా ఏవిధంగా తీర్చిదిద్దాలో అని భారత్ నిర్మాణాత్మకంగా ఆచరణాత్మకంగా తొణక్కుండా వ్యవహరిస్తున్నది. మన దేశ ఎగుమతులు దేశ జిడిపి 1బై5 భాగాన్ని పూరిస్తాయి. యు.యస్ ఎగుమతులు కూడా దాదాపు ఆ విధంగానే ఉండొచ్చు. అందువల్లే భారత్ 40 శాతం ఎగుమతులపై (యు.యస్‌కు చేసేవి) 50శాతం టారిఫ్‌ప్రభావం పడకపోవచ్చు. కొన్ని విధానాల్లో మాత్రం వాణిజ్యపరంగా ఘోరమైన ప్రభావం ఉండక తప్పదు. మైక్రో ఎకనామిక్ ప్రభావం పరిమితంగానే ఉంటుందని ఆర్థిక నిపుణుల అంచనా. అందువల్లే భారత్ చైనాతో రష్యాతో ఆర్థికపరంగాకూడా సంబంధాలు పెంచుకోవడం ఈ పరిస్థితులలో అవసరంగా కనపడుతున్నది. చైనా లాంటి దేశాలకు దగ్గరవటంతోపాటు జిఎస్టీ రేట్స్‌లో మార్పులు చేసి అంతర్గత వాడకాలను అదుపు చేసుకోవటం వల్ల భారీ నష్టాలను చాలావరకు పూడ్చుకొనే అవకాశం ఉంది. చైనాతో సంబంధాలు ఇనుమడింప చేసుకోవటం కూడా కత్తిమీద సాము లాంటిదే. పాకిస్థాన్‌కు లాభం ఎల్లప్పుడూ చేకూర్చాలనే చైనా ఎత్తుగడను భారత దేశం నిజాయితీగా వ్యవహరిస్తూ ఎదుర్కోక తప్పదు. అదే విధంగా అమెరికా దూరంగా జరగడంతో వచ్చే నష్టాన్ని పూడ్చుకోడానికి చైనాకు మరింత దగ్గరయినా ప్రమాదమేనని గత అనుభవాలు చెప్పకనే చెప్తున్నాయి.అందువల్లనే ప్రధాని మోడీ రష్యా, జపాన్‌లతోపాటు ఈస్ట్, వెస్ట్ ఆసియా దేశాలతో కూడా అన్ని రకాల సంబంధాలను మెరుగుపర్చే దిశలో అడుగులు వేస్తున్నారు. దేశ సరిహద్దుల చుట్టూ ఉన్న ఇరుగుపొరుగు దేశాలను కూడా మరింత స్నేహభావంతో చూడక తప్పదు. అమెరికన్ సుప్రీంకోర్టు తీర్పు, కాంగ్రెస్ విధానం, ట్రంప్‌కు వ్యతిరేకంగా ఉంటే ట్రంప్ ప్రచండ వేగానికి కళ్లెం పడ్డట్లే. అంతర్జాతీయ వ్యవహారాలు ఒక పట్టున తేలేవి కావు కానీ స్వలాభాపేక్ష లేని భారత్ విధానాలకు అంతిమంగా విలువలతోపాటు విజయం కూడా దక్కాలని ఆశించటం తప్పేమీ కాదు. ●

# గాజాలో మానవతా సంక్షోభం

సి.హెచ్. ప్రతాప్

గాజాపై ఇజ్రాయెల్ దాడులు మొదలై 22 నెలలు పూర్తవుతున్నాయి.హమాస్‌ను శిక్షించాలనే ఉద్దేశంతో ప్రారంభమైన ఈ యుద్ధం, కాలక్రమేణా మానవతా విలువలను పూర్తిగా చిదిమేసింది. లక్ష్యం ఎప్పటికి నెరవేరుతుందో తెలియదు, కానీ గాజా ప్రజలు ఎదుర్కొంటున్న దుస్థితిమాత్రం ప్రతిరోజూ మరింత విషాదంగా మారుతోంది. రెండు మిలియన్లకు పైగా ప్రజలు ఆహార కొరత, నీటి దుర్భిక్షం, వైద్య సదుపాయాల లేమితో జీవనపోరాటం చేస్తున్నారు. తాజా గణాంకాల ప్రకారం ఇప్పటివరకు 69,000 మందికి పైగా మృతి చెందగా, 1,20,000 మందికి పైగా గాయపడ్డారు. మరణించిన వారిలో మహిళలు, చిన్నపిల్లలు అధిక సంఖ్యలో ఉన్నారు. గాజాలోని 85 ప్రజలు (దాదాపు 1.9 మిలియన్లు) నిరాశ్రయులై శిబిరాలలో జీవిస్తున్నారు. నగరాలు బూడిద కుప్పలుగా మారి, శిథిలాల మధ్య చిన్నారులు, వృద్ధులు తలదాచుకునే స్థితికి చేరుకున్నారు. ఆహార సరఫరా దాదాపు పూర్తిగా నిలిచిపోయింది. వరల్డ్ ఫుడ్ ప్రోగ్రామ్ సంస్థ అంచనాల ప్రకారం, 95శాతం ప్రజలు ఆహార భద్రతలేకుండా ఆకలితో అలమటిస్తున్నారు. తల్లులు తమ శిశువులకు పాలివ్వలేని స్థితిలో, ఉప్పు కలిపిన నీరు ఇచ్చే దృశ్యాలు హృదయాలను కలచివేస్తున్నాయి. ప్రపంచఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం, గాజాలోని 70 ఆసుపత్రులు, 65 క్లినిక్స్ పనిచేయలేని స్థితిలో ఉన్నాయి. ఇది కేవలం యుద్ధపు నష్టం కాదు పౌరజీవితంపై మోపబడిన ఉద్దేశపూర్వక శిక్షగా కనిపిస్తోంది. అంతర్జాతీయ చట్టాలప్రకారం, యుద్ధంలో పౌరులను, ముఖ్యంగా మహిళలు, పిల్లలను రక్షించడం తప్పనిసరి. కానీ గాజా పరిస్థితి చూస్తే ఈ నిబంధనలు పూర్తిగా పక్కన పడిపోయాయి. మౌలిక సదుపాయాల ధ్వంసం, వైద్య సహాయం అడ్డుకోవడం, ఆహారాన్ని ఆయుధంలా వినియోగించడం మొదలైనవి ఇవి మానవ హక్కుల ఘోర ఉల్లంఘనలు. ఐక్యరాజ్యసమితి, ప్రపంచ ఆరోగ్య సంస్థ , వరల్డ్ ఫుడ్ ప్రోగ్రామ్ పునరావృతంగా మానవతా మార్గాలను తెరవాలని విజ్ఞప్తి చేస్తున్నా, ఇవి కార్యరూపం దాల్చడం లేదు. శాంతి చర్చలు ప్రయత్నమైనా, పరస్పర అనుమానం, ఆరోపణలు, భద్రతా హామీల లోపం సమస్య పరిష్కారాన్ని దూరం చేస్తున్నాయి. ప్రపంచ సమాజం తరచూ ఖండన ప్రకటనలు చేస్తోంది. కానీ ఖండనలతో ఆకలితో అలమటిస్తున్న వారికి అన్నం అందదు. ఈ దుస్థితిని ముగించాలంటే, యుద్ధాన్ని తక్షణమే నిలిపివేసి మానవతా సహాయమార్గాలను నిర్బంధ రీతిలో తెరవాలి. ఆసుపత్రులు, పాఠశాలలు, శరణార్థి శిబిరాలను సురక్షిత ప్రాంతాలుగా గుర్తించి, దాడులను పూర్తిగానిషేధించాలి.ఇది కేవలం రాజకీయ లేదా మతపరమైన వివాదం కాదు ఇది మానవత్వానికి ఒక పరీక్ష. ఆకలితో విలవిలలాడుతున్న పిల్లల ముఖాలను చూసి మౌనంగా ఉండటం మన నాగరికతపై మచ్చ వేసే చర్య. ఎవరు సరిగా ఉన్నారు, ఎవరు తప్పు చేశారు అనే తర్కం తరువాత జరగవచ్చు. కానీ ముందుగా జీవించే హక్కు కల్పించడం అత్యవసరం. గాజాలో ఆకలి కేకలు ఆగాలంటే, ప్రపంచ దేశాలు మాటలకే పరిమితం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో ఈ కాలం, చరిత్రలో మానవ హృదయం విఫలమైన నల్ల పుటగా నిలుస్తుంది. రాబోయే తరాలు గాజా బాధను మన నిర్లక్ష్యానికి నిదర్శనంగా గుర్తుంచుకుంటాయి. ●

# మరువలేని నేత.. జన హృదయ విజేత

చంద్రశేఖర్ రావు

దశాబ్దాలు, శతాబ్దాలు గడిచినా చెరగని, చెదరని కీర్తి సముపార్జించి మరణాంతరం కూడా మన ముందు మంచి పనుల రూపంలో సజీవులైన ధన్యజీవులు ఎందరో ఉన్నారు. అరుదైన ఈ అవకాశం అందరికి దక్కదు. కీర్తిశేషులు రాజశేఖర్‌రెడ్డి మరణించి ఒకటిన్నర దశాబ్దం అవుతున్నా నేటికీ పేద ప్రజలు మరిచిపోలేకపోతున్నారంటే ఆ జాబితాలో ఆయన కూడా చేరిపోయారనే అభిప్రాయం కలుగుతుంది. కుటుంబ పరంగా, పార్టీ పరంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో వర్ధంతులు, జయంతులు జరగడం సహజమే. ఎన్నో జరుగుతున్నాయి, చూస్తున్నాం. కానీ వైఎస్ఆర్ చనిపోయి పదిహేనేళ్లు పూర్తయినా ప్రజలు మరిచిపోలేకపోతున్నారనే విషయం విస్మరించలేం. కుటుంబ సభ్యులు చనిపోతేనే ఏమిచ్చిపోయారు వెక్కివెక్కి ఏడ్వడానికి అనుకునే రోజులు. భౌతిక కాయం అక్కడ ఉండగానే ఆస్తికోసం, వాటాల కోసం కొట్లాడుకునే దౌర్భాగ్యపు రోజులు. ఈ రోజు చనిపోతే మరుసటి రోజుకు మరిచిపోయే ఈ దురదృష్టపు రోజుల్లో ప్రజలు వైఎస్ఆర్‌ను ఇంతగా గుర్తుపెట్టుకున్నారంటే ఆయన లోటును పూడ్చలేదని బాధపడుతున్నారంటే ముఖ్యమంత్రిగా ఆరేళ్లలో ఆయన అందించిన సేవలు కారణమనేది కాదనలేని వాస్తవం. ముఖ్యమంత్రిగా ఆయన చేపట్టిన ప్రజాహిత కార్యక్రమాలు ఆయనను ప్రజలకు అంతగా సన్నిహితం చేశాయి. మూడు దశాబ్దాలకు పైగా ఆయన రాజకీయ జీవితం ఒక ఎత్తైతే ఆరేళ్ల ముఖ్యమంత్రిత్వం మరొక ఎత్తు. అధిష్టానం అడుగులకు మడుగులొత్తి మెప్పు పొంది ఢిల్లీ నుంచి దిగుమతి అయిన ముఖ్యమంత్రి కాదు ఆయన. సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఒడుదుడుకులు, చీకటి వెలుగులు, విషాద వియోగాలు చవిచూశారు. ఆ స్థాయికి ఎదగడం వెనుక ఎంతో సుదీర్ఘ పోరాటంఉంది. మరెంతో చరిత్ర ఉంది. వీటన్నింటిని మించిన శ్రమ ఉంది. యమునికి, శివునికి వెరవని ధీరత్వం ఉంది. గుల్బర్గా మెడికల్ కాలేజీలో చదువుతున్నప్పుడే కాలేజీ విద్యార్థి సంఘంలో పోటీ చేసి గెలుపు పొంది రాజకీయాల పట్ల ఆసక్తి కనబరిచారు. డాక్టరుగా పులివెందులలో కొంత కాలం వైద్య సేవలు అందించినా అందులో ఇమడలేకపోయారు. 1978లో పులివెందులలో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆరుసార్లు పులివెందుల నుండి శాసనసభకు, నాలుగుసార్లు కడప నుండి పార్లమెంటుకు ఎన్నికయ్యారు. జీవితంలో ఓటమి అనేదే ఎరుగని నాయకుడాయన. ఎందుకో ఏమో కానీ ఇన్నిసార్లు ఎన్నికైనా, ప్రజా మద్దతు ఎంత ఉన్నా, ఎన్ని అవకాశాలు వచ్చినా అధిష్టానం పక్కకు పెట్టింది. అసమ్మతివాది అనే నిందను భరించారు. ఇందుకు కారణం ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్‌ను అభిమానించే వారి కంటే అసూయపడేవారే ఎక్కువ అనిచెప్పొచ్చు.మంత్రిత్వం, పదవులు,తమకు ఇచ్చినా, ఇవ్వకపోయినా వైఎస్సార్‌కు మాత్రం ఇవ్వొద్దని హస్తినకు చేరి అధిష్టానం చెవిలో ఇల్లు కట్టుకొని చెప్పేవారు.అందుకే 2004 వరకు ఎమ్మెల్యేగా, ఎంపిగా ఎంతో అనుభవం ఉన్నా ఒక్క అంజయ్య మంత్రివర్గంలో కొద్ది కాలం తప్ప మంత్రి అయ్యే అవకాశం దక్కలేదు. 2004లో పాదయాత్ర ఆయన రాజకీయ జీవితాన్నిమలుపు తిప్పించింది. చేవెళ్ల నుంచి శ్రీకాకుళం వరకు దాదాపు పధ్నాలుగు వందల కిలోమీటర్లకు పైగా ఎర్రటి ఎండలో ఆయన చేసిన పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లో మార్పుతెచ్చింది. కాళ్లువాచి పుండ్లు అయినా జ్వరంతో లేవలేని పరిస్థితి ఎదురైనా ఆరోగ్యరీత్యా పాదయాత్ర విరమించుకోమని ఎందరు ఎన్నివిధాలుగా చెప్పినా వినకుండా తన లక్ష్యసాధనకు కొనసాగించారు.2004లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీని ఒంటిచేత్తో గెలిపించారనే ఘనత వైఎస్సార్ దక్కించుకున్నారు. అప్పుడు కూడా ముఖ్యమంత్రి పీఠాన్ని ఆయనకు ఇచ్చేందుకు హస్తినలోని కొందరు పెద్దలు మోకాలొడ్డే ప్రయత్నం చేశారు. వైఎస్సార్ కాక మరెవరినైనా అధిష్టానం దిగుమతి చేస్తే ప్రజలు, ప్రజాప్రతినిధులు ఎదురు తిరిగే పరిస్థితులు ఉత్పన్నమయ్యాయి. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మరుక్షణం నుంచి ఆయన పదవిని సద్వినియోగం చేసుకునేందుకు అన్నిరకాల ప్రయత్నాలు ఆరంభించారు. అందులో భాగంగానే లాల్‌బహదూర్ స్టేడియంలో ప్రమాణ స్వీకారం చేయగానే ఉచిత విద్యుత్‌తో పాటు అంతవరకు ఉన్న రైతుల విద్యుత్ బకాయిల రద్దు చేసే ఫైలుపై సంతకం చేసి రైతుల్లో విశ్వాసం పెంచారు. ఇంత కాలానికి రైతుల గూర్చి ఆలోచించే నాయకుడు వచ్చాడని రైతాంగంలో ఒక ఆశ ఏర్పడింది. సంక్షేమ కార్యక్రమాలవైపు దృష్టిసారించారు.ప్రధానంగా అప్పట్లో కేన్సర్,గుండె, కిడ్నీ వంటి వ్యాధులు సోకితే యముని పిలుపు కోసం ఎదురు చూడడం తప్ప ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్న నిరుపేద నిర్భాగ్యులెందరికో 'ఆరోగ్య శ్రీ' వంటి పథకం ప్రవేశపెట్టి తమకు ఆపదలో సహాయపడేందుకు ప్రభుత్వం ఒకటుందని నమ్మకం కలిగించారు. అర్ధరాత్రి అయినా వైద్యసేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన 108 తదితర పథకాలు వైఎస్సార్‌ను పేద ప్రజల గుండెల్లో నింపాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా లక్షలాదిమంది విద్యార్థులకు ఊరట కలిగించడంతో ముఖ్యంగా పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఎంతో చేయూతనిచ్చింది. 'న భూతో న భవిష్యత్' అన్నట్లుగా రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనట్లుగా లక్ష కోట్లకు పైగా వెచ్చించి చేపట్టిన జలయజ్ఞనం కూడా కొంత మేరకు ఆయన ప్రతిష్టను ఇనుమడింపచేసింది. పడకేసిన పోలవరానికి రాజశేఖర్‌రెడ్డే తిరిగి ప్రాణంపోశారని చెప్పొచ్చు. గోదావరి నుండి సముద్రంలోకి వృధాగాపోతున్న వేలాది టిఎంసిల నీటిని కొంతలో కొంతయినా వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ఆనాటి బ్రిటిష్ పాలకులు 1941 లోనే ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఏదో ఒక ఆటంకంతో ఆ పథకం ఆనాటి నుంచి నత్తనడక నడుస్తున్నది. ఒక దశలో వందలాదికోట్ల రూపాయల వ్యయంతో తాడిపూడి, పుష్కర, ఎత్తిపోతల పథకాల నిర్మాణం జరిగిన తర్వాత పోలవరం కథ ముగిసిపోయిందనుకున్నారు. వైఎస్సార్ ముఖ్యమంత్రి అయిన తర్వాత స్వయంగా ఢిల్లీలోని ఆఫీసుల చుట్టూ తిరిగి చాలా వరకు క్లియరెన్స్ తెప్పించి అడ్డంకులు దాటించి మళ్లీ ప్రాణం పోశారు. ఇక తన అనుచరులకు సహాయం అందించడంలో ఏమాత్రం వెనుకడుగు వేసేవారు కాదు. ఎలాంటి ఇబ్బందుల్లో ఇరుక్కున్నా వైఎస్సార్ ఉన్నారులే, ఆయన చూసుకుంటారనే ధీమా వారిలో ఉండేది. తాను నమ్మినవారినే కాదు తనను నమ్మినవారికి కూడా ఆపన్న హస్తం అందించేవారు.వైఎస్సార్ ఆకస్మిక మరణాన్ని జీర్ణించుకోలేక అసువులు బాసిన వారెందరో ఉన్నారు.ఇప్పటికి కూడా నిరుపేదలకు కష్టమొస్తే అధికారులు ఇబ్బంది పెడితే వైఎస్సార్ ఉంటే ఇలా జరిగేదా అని అంటూ ఆవేదన చెందేవారు గ్రామాల్లో కోకొల్లలు. మొత్తం మీద అటు పేదలు, ఇటు పెద్దలు ఆయనపై ఎంతో అభిమానం పెంచుకున్నారు. ఆయన ఒక్కసారిగా కనుమరుగైపోయేసరికి జీర్ణించుకోలేకపోతున్నారు. ఏదిఏమైనా ఇన్ని కోట్ల మందితో ఒక వ్యక్తి జీవితం ముడిపడి ఉండడం అరుదైన అసాధారణ విషయమే. సార్థకమైన జీవితం ఆయనది. రాజశేఖర్ రెడ్డి తనువు చాలించగా తరాలు అంతరించినా ఆయన చేసిన పనులు, చేపట్టిన పథకాలు ఆయన్ను ప్రజల హృదయాల్లో సజీవంగా ఉంచుతాయి. ●



నేడు రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి

5_5.qxd 9/2/2025 1:18 AM Page 1



## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు సత్వర పరిష్కారం అయ్యేలా దృష్టి సారించాలి





**ఒంగోలు, ప్రభాతవార్త**

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులు సత్వర పరిష్కారం అయ్యేలా దృష్టి సారించడంతో పాటు బాధితులకు తక్షణమే పరిహారం ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్రసాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం ఒంగోలు కలెక్టరేట్‌లో జరిగిన డిస్ట్రిక్ట్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలోరాష్ట్రసాంఘిక సంక్షేమశాఖ మంత్రిడాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి,జిల్లా కలెక్టర్ తమీమ్‌అన్సారియా, పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు మార్కాపురం,గిద్దలూరు, కనిగిరి, సంతనూతలపాడు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్‌రావు, కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, బీఎన్ విజయ్‌కుమార్, జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్,డిస్ట్రిక్ట్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులతో కలిసి పాల్గొని జిల్లాల్లో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులకు సంబంధించి బాధితులకు మంజూరు చేయాల్సిన కాంపెన్సేషన్,భూ పరిహారం, ఉద్యోగ నియామకాలు తదితర అంశాలపైక్షుణ్ణంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీల అభివృద్ధి, సంక్షేమంతో పాటు వారి సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులు సత్వరం పరిష్కారం అయ్యేలా దృష్టి సారించడంతో పాటు, బాధితులకు తక్షణ పరిహారం ఇచ్చేందుకు రెవెన్యూ, పోలీసు అధికారులు సమన్వయంతోని చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృషిసారించి బాదిథ కుటుంబాలకు భూ పరిహారం ,కారుణ్య నియామకాల ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. 2023 నుండి నమోదైన కేసుల వారీగా మంత్రి సమీక్షిస్తూ, బాధితులకు న్యాయం చేయడంలో ఎక్కడా రాజీ పడరాదన్నారు.విచారణ, పోలీసుల దర్యాప్తులో వేగం పెంచాలని న్యాయబద్ధంగా పరిష్కార మార్గం చూపాలన్నారు. ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించేలా క్షేత్ర స్థాయిలో పౌర హక్కుల దినోత్సవాన్ని విస్తృతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఎస్సీ,ఎస్టీ గ్రామాల్లో స్మశాన వాటిక ఏర్పాటు,స్మశాన వాటికల ఆధునీకరణకు అవసరమైన మేరకు ప్రతిపాదనలు పంపాలన్నారు. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసులకు నష్టపరిహారం చెల్లింపు తదితర వివరాలు సమగ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులకు సంబంధించి బాధితులకు సకాలంలో పరిహారం చెల్లించినప్పుడే వారికి న్యాయం చేకూర్చినట్లు అవుతుందని, అందుకు రెవెన్యూ, పోలీసుశాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. కమిటీ సభ్యులతో సమావేశంలో ప్రస్తావించిన అంశాలను ప్రత్యేక దృష్టి సారించి సత్వరం పరిష్కరించేలా అధికారులు శ్రద్ద చూపాలన్నారు.జిల్లా ఎస్పీ దామోదర్ మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు మేలుజరిగేలా దర్యాప్తులో జాప్యం లేకుండా పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బాధిత కుటుంబాలకు పరిహారం చెల్లింపులలో అలసత్వం ఉండకుండా పోలీసుశాఖ అధికారులు ప్రత్యేక దృష్టిసారించడం జరుగుతుందన్నారు.ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, మార్కాపురం సబ్‌కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్,జిల్లా రెవెన్యూ అదికారి చిన్న ఓబులేసు, సాంఘిక సంక్షేమశాఖ ఉప సంచాలకులు లక్ష్మా నాయక్, జిల్లా పరిషత్ సీఈఓ చిరంజీవి, డీఆర్‌డీఏ పీడీ నారాయణ, డీటీడబ్ల్యూఓ వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీలో పాల్గొన్న ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల



**ఒంగోలు, ప్రభాతవార్త**

ఒంగోలులోని 33వ డివిజన్ శివ ప్రసాద్ కాలనీ కొత్త డొంకలో పింఛన్‌ల పంపిణీ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్‌సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌లు పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం దిశగా అడుగులు వేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పింఛన్‌లు పెంచిఅర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్‌లు అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, నగర మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావు, స్థానిక కార్పొరేటర్ పెద్దిరెడ్డి భాస్కర్‌రెడ్డి, స్థానిక నాయకులు బెల్లం సత్యం, కుప్పా రంగసాయి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## జేసీని కలిసిన ఎంపీ మాగుంట

**ఒంగోలు, ప్రభాతవార్త**

ఒంగోలులోని ప్రకాశం భవనంలో జాయింట్ కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణని మర్యాదపూర్వకంగా వారి కార్యాలయంలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి సోమవారం కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు సమస్యలు, అభివృద్ధి పనుల గురించి వారి దృష్టికి తీసుకెళ్లారు.

## రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బిజెపి నేతలు



**ప్రభాతవార్త,ఒంగోలు**

ఇటీవల రాహుల్ గాంధీ బీహార్ పర్యటనలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తల్లి మీద చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం ఒంగోలు కలెక్టర్ ఆఫీస్ వద్ద నిరసన తెలిపి రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ తగలపెట్టి ఒన్‌టౌన్‌పోలీస్ స్టేషన్‌లో రాహుల్ గాంధీ మీద కేసు బుక్ చేయాలని బిజెపి తరపున అర్జీ ఇవ్వటము జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు సేగ్గెం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటీవల బీహార్ పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీ మన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తల్లిమీద అనుచిత అసభ్యకర వ్యాఖ్యలను బిజెపి తీవ్రంగా ఖండిస్తూ ఆయనను తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి ఒంగోలు అసెంబ్లీ ఇంచార్జ్ యోగయ్యయాదవ్ మాట్లాడుతూ కోహినూర్ వజ్రం కన్నా ఎన్నో రెట్లు విలువైన వజ్రాన్ని నరేంద్ర మోడీ రూపములో ఈ దేశ ప్రజలుకు అందించిన నరేంద్ర మోదీ తల్లిని గురించి అసభ్యకరంగా. అనుచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీని వెంటనే అరెస్ట్ చేయాలని దేశ ప్రజలుకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ ఈవియం పైన రాద్ధాంతం చేస్తున్న రాహుల్ గాంధీ ముందుగా దేశములో 2004 నుండే ఈవియం ద్వారా ఎన్నికలు నిర్వహిస్తున్న విషయం మర్చిపోయి అప్పుడు అధికారంలో ఉన్నది మీ మన్మోహన్‌సింగ్ నాయకత్వంలో యుపిఎ ప్రభుత్వమని మర్చిపోయినట్లున్నారని విమర్శిస్తూ రాబోవు బీహార్ ఎన్నికలలో లబ్ది పొందాలని ఓట్ చోరీ పేరుతో ఎన్ని ర్యాలీలు చేసినా ప్రయోజనము లేదు అని ఒక్క బీహార్ మాత్రమే కాదు దేశములో ఎక్కడ ఎన్నికలు జరిగిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి మాత్రమే అధికారము లోకి వస్తుంది అని రాహుల్ గాంధీ పగటి కలలు మానుకోవాలని హితవు పలుకుతూ ఇంకొక 25 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారానికి వస్తుంది అనే ఆలోచనను రాహుల్ గాంధీ మానుకోవాలని హితవు పలికారు ఈకార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు పి.వి. కృష్ణారెడ్డి. జిల్లా ప్రధాన కార్యదర్శి మాకినేని అమరసింహ. మహిళా నాయకురాళ్లు టి. సత్యవతి, అపర్ణ. బొద్దులూరి ఆంజనేయులు. దామోదర్. రాజేష్‌వర్మ. తిరుమలరావు.శివ. విజయ్ మోడీ.నాగేంద్ర యాదవ్. బి. రాజశేఖర్. కావూరి వాసు. కాటా రాధాకృష్ణమూర్తి. రీ.సుధాకర్ యాదవ్. రవి యాదవ్. బాలకోటయ్య. బెల్లం కోటేశ్వరరావు. సురేష్. కళ్యాణ్ రెడ్డి. బోడపాటి బ్రహ్మయ్య. బోధ వరప్రసాద్. కోటిరెడ్డి. సురేష్. నన్నెపోగు పోగు సుబ్బారావు గుర్రం రంగనాథ్ గరికపాటి రవితేజ ఏమని బలరాం. తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు డాక్టర్ చాపల వంశీకృష్ణ చేస్తున్న సేవలు ఆదర్శనీయం



**ప్రభాతవార్త,ఒంగోలు**

ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులకు శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చాపల వంశీకృష్ణ దంపతులు చేస్తున్న సేవలు ఆదర్శనీయమని ఒంగోలు మండల విద్యాశాఖ అధికారి కిషోర్‌బాబు తెలియజేశారు.ఒంగోలులోని సత్యనారాయణ పురం మరియు ప్రకాశం కాలనీఇస్లాం పేట ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలలలో శ్రీరామ్ బాల సంస్కార కేంద్రాలను ఒంగోలు మండల విద్యాశాఖ అధికారి కిషోర్ బాబు ప్రారంభించారు. శ్రీరామ్ బాల సంస్కార కేంద్రాలలో పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని వారికి సాయంత్రం ట్యూషన్లు చెప్పే విధంగా అర్హులైన అనుభవజ్ఞులైన టీచర్లను డాక్టర్ వంశీకృష్ణ సొంత నిధులతో నియమించి విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలియజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా కొత్తపట్నం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు తరగతుల వారీగా మొదటి ర్యాంకు సాధించిన వారికి, అలాగే పూర్తిస్థాయి హాజరు కలిగిన వారికి ప్రోత్సాహకాలు, జ్ఞాపికలు అందించి వారికి చదువు పట్ల ఆసక్తి కలిగేలా ప్రోత్సహిస్తున్నారు. అలాగే ఒంగోలులోని ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించే విధంగా తరగతుల వారీగా మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థులకు ఉత్తమ ప్రతిభ అవార్డు మరియు హాజరు శాతం ఎక్కువగా ఉన్నవారికి ఉత్తమ విద్యార్థి అవార్డులు అందజేశారని డాక్టర్. చాపల వంశీకృష్ణ చేసే సేవలో తాను కూడా భాగం అయినందుకు చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. డాక్టర్ చాపల వంశీకృష్ణ మాట్లాడుతూ తన వంతు సహాయంగా ప్రభుత్వ విద్యార్థులకు నోట్ పుస్తకాలు, విద్యార్థులకు ప్రతిభా అవార్డులు, విద్యార్థులు చదువులో రాణించాలని, టీచర్లను తమ సొంత ఖర్చులతో నియమించామన్నారు. కార్యక్రమంలో జనరల్ మేనేజర్ బైరెడ్డి ప్రవీణ్ కుమార్, మార్కెటింగ్ మేనేజర్ షేక్ ఖాసిం సైదా, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు గోపి అనిల్ మరియు సత్యనారాయణపురం, ప్రకాశం కాలనీ ప్రధానోపాధ్యాయులు హేమలత, పుష్పలత, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు వారి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకాశం




తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

## రూ.63 వేలకు లడ్డు వేలం పాట

**నాగులుప్పలపాడు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**



నాగులుప్పలపాడులో శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానం వద్ద 19వ గణనాథుని వార్షిక మహోత్సవం ఉత్సవాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. షేక్ మీరా సాహెబ్, లాలమ్మ, నాగరాజు, రంజాన్‌బిలు రూ.63వేలకు పాట పాడి లడ్డును కైవసం చేసుకున్నారు.

# దర్జాగా కబ్జా చేస్తే ఆపేదెవరు..?

- పంట కాలువలు పూడ్చి రోడ్లుగా మలిచిన వైనం
- ప్రభుత్వ భూములు అక్రమణలు
- స్థలం పేరుతో పొలాల్లో ప్లాట్ల వ్యాపారులు
- నియోజకవర్గంలో పుట్టగొడుగుల్లా వెంచర్లు
- ఒకే స్థలాన్ని ఇద్దరికి అమ్మి మోసం చేస్తున్న బ్రోకర్లు
- పట్టించుకోని రెవెన్యూ, పంచాయతీ అధికారులు
- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి





**చీరాల టౌన్, సెప్టెంబర్1, ప్రభాతవార్త**

రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కారు. పంట పొలాలు కన్వర్షన్ చేయకుండా ప్లాట్లు వేస్తున్నారు. నివేశన స్థలాల పేరుతో పంట పొలాలను ప్లాట్లుగా మలిచి రూ.కోట్లు సొమ్ము చేసుకుంటున్నారు.ప్రభుత్వ పోరంబోకు, డొంక పోరంబోకు భూములు,ఆన్‌లైన్ భూములతో పాటు పంట కాలువలను సైతం పూడ్చి రోడ్లు వేస్తున్నారు. జాతీయ రహదారిని ఆక్రమించుకుని యధేచ్ఛగా ప్లాట్లు వేసి సొమ్ము చేసుకుంటున్నారు.వెంచర్లలో ఎలాంటి మౌలిక సదుపాయాలు లేకుండా అమాయక ప్రజల వద్ద రూ.కోట్లు దండుకుంటున్నారు. రియల్ వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలకు భిన్నంగా వ్యవహారిస్తున్నాఉ. ప్రజలకు కుచ్చుటోపి పెడుతున్నారు. ఎక్కడైనా స్థలం కొనుగోలు చేసిన తర్వాత ఇంటి నిర్మాణం చేసుకునే విధంగా ఆ స్థలాన్ని నివేశన స్థలంగా కన్వెర్షన్ చేయాలి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం కన్వర్షన్ ఫీజు చెల్లించాలి. అలా అన్ని రకాల అనుమతులు పొందిన తర్వాతనే ఇళ్లు కట్టుకోవడానికి వీలుంటుంది. కానీ చీరాలలో అటువంటి పద్ధతి ఎక్కడా లేదు. నిబంధనలకు విరుద్ధంగా వెంచర్లు ఏర్పాటు చేస్తున్నారు. ప్రజల ఆశలను దృష్టిలో పెట్టుకుని వారికి ప్లాట్లు రూపంలో అంటగడుతున్నారు. చీరాలలో ఏర్పాటు చేసిన వెంచర్లకుపంచాయతీ, రెవెన్యూ అనుమతులు లేకుండానే ప్రజలకు కట్టబెడుతున్నారు.

తీరా కొన్న వారుఇల్లు కట్టుకుందామనుకుంటే అప్పుడు తెలుస్తుంది. అసలైన మోసం అనుమతులు పొందాలంటే ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఎందుకంటే రియల్ వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి పచ్చని పంట పొలాలు కన్వర్షన్ చేయకుండా ప్లాట్లు వేసి నివేశన స్థలాల పేరుతో రూ.లక్షలకు లక్షలు సొమ్ము చేసుకుంటున్నారు. తీరా ఇల్లు నిర్మాణం చేసుకోవాలంటే అనుమతి దొరక్క నానా ఇబ్బంది పడుతున్నామని లబ్దిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**డబల్ రిజిస్ట్రేషన్ ధమాకా :**

చీరాలలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు డాక్యుమెంట్ రైటర్లతో కలిసి ఒకే స్థలానికి రెండు, మూడు రిజిస్ట్రేషన్లు చేసి ఆశావాహుల నుండి లక్షలు వసూళులన చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. తీరా బాధితుడు ఇదేంటని ప్రశ్నిస్తే ఎంతో కొంత డబ్బు ఇచ్చి చేతులు దులుపుకుంటున్న పరిస్థితి ఉందనే ఆరోపణలు ఉన్నాయి. డబల్ రిజిస్ట్రేషన్ల కారణంగా ఎంతోమంది ఉద్యోగులు లక్షలు నష్టపోయారని ప్రచారం ఉంది. ఉద్యోగులు కావడంతో ఆదాయానికి మించిన ఆస్తులు ఇబ్బందులు ఉంటాయనే భయంతో గుట్టుచప్పుడు కాకుండా ఆవేదన అనుభవిస్తున్నారు.

**అధికారుల అండదండలతోనే :**

చీరాలలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా విచ్చలవిడిగా వెంచర్లు వేసి ఆశావాహుల నుండి రూ.కోట్లు గడిస్తున్నారు. వెంచర్లలో కొంత భూమి రిజిస్ట్రేషన్ ఉంటే మరి కొంత భూమి ప్రభుత్వ భూమి ఉన్నప్పటికి అధికారుల కనుసన్నల్లోనే వెంచర్లు వేసి అమ్మకాలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో వ్యక్తులు, డాక్యుమెంట్ రైటర్లుగా ఉన్న కొంతమంది ఈ వెంచర్లలో భాగస్తులై అధికారులను మేనేజ్ చేస్తున్నాని ఆరోపణలు లేకపోలేదు. అందుకనే ప్రభుత్వ భూములు సైతం ఆక్రమించి వెంచర్లు వేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులపై అధికారులు కన్నెత్తి చూడని పరిస్థితి ఉంది. జిల్లా యంత్రాంగం ఇప్పటికైనా ప్రభుత్వ భూములు ఆక్రమించి వెంచర్లు వేసి అమ్మకాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకుని ప్రజలు మోసపోకుండా చూడాలని కోరుతున్నారు.

## రెండు మండలాలను ప్రకాశంలోనే కొనసాగించాలి





**తాళ్లూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న జిల్లాల పునర్విభజన ప్రక్రియలో భాగంగా నూతనంగా మార్కాపురం జిల్లా ఏర్పాటులో ప్రకాశంజిల్లాలో ఉన్న తాళ్లూరు, ముండ్లమూరు మండలాలను ప్రకాశం జిల్లాలోనే కొనసాగించాలని తాళ్లూరుఎంపీపీ తాటికొండ శ్రీనివాస రావు తాళ్లూరు,ముండ్లమూరు ప్రజాప్రతినిధులు, నాయకులు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డిని,జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాను కోరారు.ఒంగోలులో సోమవారం మాగుంట కార్యాలయంలో ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డిని, కలెక్టరేట్ స్పందన హాల్‌లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాను కలిసి వినతిపత్రం అందించారు. దర్శి నియోజకవర్గంలోని తాళ్లూరు, ముండ్లమూరు మండలాలు ఒంగోలు రెవెన్యూ డివిజన్‌లో ఉన్నాయని, దొనకొండ, కురిచేడు, దర్శి మండలాలు కనిగిరి రెవెన్యూ డివిజన్‌లో ఉన్నాయని అన్నారు. ముండ్లమూరు, తాళ్లూరు మండలాలలో ఒంగోలుకు 40 కి.మీలలోపు ఉండగా,మార్కాపురం100 కి.మీలమేర సుదూరం అవుతుందని చెప్పారు. ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, తాళ్లూరు టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు మేడగం వెంకటేశ్వరరెడ్డి, తాళ్లూరు, ముండ్లమూరు మాజీ అధ్యక్షులు బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి, సోమేపల్లి శ్రీను, క్లస్టర్ ఇన్‌ఛార్జీ రాచకొండ వెంకట్రావు, నాయకులు నవులూరి విద్యాసాగర్, పిన్నిక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### 2008 డీఎస్సీ గ్రేడ్-2 తెలుగు పండిట్ రోస్టర్ కం మెరిట్ లిస్టులో

## అక్రమాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు

### - విచారణ కమిటీని ఏర్పాటు చేసిన డీఈఓ

**ఒంగోలు, ప్రభాతవార్త**

2008 డిఎస్సీ గ్రేడ్ -2 తెలుగు పండిట్ పోస్టుల ఎంపిక పక్రియలో రోస్టర్ కం మెరిట్ లిస్టులో చోటు చేసుకున్న అక్రమాలపై విచారణ జరిపించాలని బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పొటికలపూడి జయరాం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాకు పిర్యాదు చేశారు. సోమవారం కలెక్టర్ గ్రీవెన్స్‌కు వెళ్ళిన జయరాం ముందుగా డీఈఓ కిరణ్ కుమార్ దృష్టికి రోస్టర్ కం మెరిట్ లిస్టు అక్రమాలను తీసుకెళ్లారు. మొత్తం 250 పోస్టుల కోసం నోటీఫికేషన్ ఇచ్చారని, మూడు జాబితాలుగా పోస్టులను భర్తీ చేశారని జయరాం, డీఈఓకు తెలిపారు. ప్రత్యేక రిజర్వేషన్ రోస్టర్ పాయింట్లలలో నియమించాల్సిన ఉపాధ్యాయులను బీసీ బీ ఉమెన్, జనరల్ కేటగిరిలో నియమించడం వలన గుద్దంటి శ్రీనివాసరావు, తీయబండి మాధవిల పోస్టులు కోల్పోయారు. మరో ఇద్దరు అనర్హులకు ఉద్యోగాలు వచ్చాయన్నారు. మూడు లిస్టులు భర్తీ అనంతరం, విద్యాశఖ 2011లో తయారు చేసిన కన్సాలిడేటెడ్ సెలక్షన్ లిస్టు చూస్తే, తప్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. సెలక్షన్ లిస్టులో క్రమ పద్ధతి పాటించలేదన్నారు. లిస్టు రిజర్వేషన్ కంపార్టుమెంట్‌లా లేదని, జనరల్ కంపార్టుమెంట్‌లా ఉందన్నారు. స్పందించిన డీఈఓ కిరణ్ కుమార్, డిప్యూటీ ఈవో చంద్రమౌళీశ్వరరావు, పీడీ 2 , సూపరింటెండెంట్లు, సీనియర్ అసిస్టెంట్లను, జూనియర్ అసిస్టెంట్లతో కూడిన స్పెషల్ టీంను ఏర్పాటు చేసేందుకు అంగీకరిస్తూ రెండు వారాల్లో విచారణ నివేదిక ఇస్తానని కలెక్టర్‌కు తెలిపారు. సమగ్ర దర్యాప్తు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు - మంత్రి డోలా



**టంగుటూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం ప్రకాశం జిల్లా మర్రిపూడి మండలం పొన్నూరులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో మంత్రి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఇంటింటికి తిరిగి లబ్దిదారులకు పింఛన్లు అందజేశారు. అనంతరం నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ పింఛన్లు తొలగిస్తున్నారంటూ కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. అర్హులైన ఏ ఒక్కరి పింఛన్ ప్రభుత్వం తొలగించడం లేదని ఆయన స్పష్టం చేశారు. అన్ని విధాలుగా పొన్నూరును అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ నారాయణ, ఆర్డీఓ కేశవర్ధన్‌రెడ్డి, ఎంపీడీఓ జగదీష్,తహసీల్దార్ జనార్ధన్,ఇతరశాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు కింద పడి యువకుడు మృతి

**ఒంగోలు,ప్రభాతవార్త**

ఆర్టీసీ బస్సు తగిలి యువకుడు మృతి చెందిన సంఘటన కొండేపి మండలంలోని అనతర్లపూడి గ్రామ సమీపంలో ఉన్న శ్యాంతినికేతన్ హై స్కూల్ దగ్గర సోమవారం చోటు చేసుకుంది. కొండపిఎస్ఐ ప్రేమ్ కుమార్ తెలిపిన వివరాల మేరకు మర్రిపూడి మండలం చిలలకూరు గ్రామానికి చెందిన మేజండ్ల గంగాధర్ సోమవారం వాడు కొండ కిలో తన సొంత పనులు ముగించుకొని తిరుగు ప్రయాణమై వెళుతుండగా కొండపి నుండి ఒంగోలు వెళ్తున్న ఆర్టీసీ బస్సు శాంతినికేసిన సమీపంలో బస్సు మోటార్ సైకిల్ పై వెళ్తున్న గంగాధర్ బస్సును తప్పించే క్రమంలో బస్సు తగిలి బాధితుల కింద పడితనకు బలమైన గాయమై అక్కడక్కడ మృతి చెందినట్లు ఆయన తెలిపారు మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు అనంతరం సేవ పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టంపై కొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు కొండపై ఎస్సై ప్రేమ్ కుమార్ తెలియజేశారు.



## నేడు సంతనూతలపాడులో దివంగత సీఎం రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలు

**సంతనూతలపాడు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**

సంతనూతలపాడు గ్రామంలో ఈనెల 2న మంగళవారం నాడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి వేడుకలు జరగనున్నట్లు సంతనూతలపాడు మండల వైసీపీ కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సర్వమత ప్రార్ధనలు, అన్నదాన వేడుకలు జరగనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ మంత్రి సంతనూతపాడు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త డాక్టర్ మేరుగ నాగార్జున, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ తదితరులు విచ్చేయునున్నట్లు చెంచిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుడంగుంట విజయ, జడ్పీటీసీ జిల్లా వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు దుంపా రమణమ్మ, సంతనూతలపాడు సర్పంచ్ దర్శి నాగమణి, మాజీ సొసైటీ అధ్యక్షులు దుంపా యల్లమందారెడ్డి తదితరులు విచేయనున్నట్లు చెంచిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సంనతూతలపాడు మండలం నుండి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైస్ ఎంపీపీలు, వైసీపీ నాయకులు, మహిళా నేతలు, అభిమానులు తరలి రావాల్సిందిగా సంతనూతలపాడు మండల వైసీపీ కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి కోరారు.






# 196 మందికి సీఎంఆర్ చెక్కులు

## - 132 ఎల్వోసీలు చెక్కులను పంపిణీ చేసిన మంత్రి గొట్టిపాటి




**జె.పంగులూరు, సెప్టెంబరు 1, ప్రభాతవార్త**
మండలంలోని పంగులూరులో ముందుగా సీఎంసహాయనిధి చెక్కులు 196మంది లబ్దిదారులకు, 132ఏడుగురికి ఎల్ఓసీలను మంత్రి గొట్టిపాటి రవికుమార్ సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ సీఎం సహాయనిధి చెక్కులు 41 మందికి, 19 లక్షల 28 వేల 404 రూపాయలు పంగులూరు మండలంలో 365 మంది సీఎం సహాయ నిధి అడుగగా 196 మందికి కోటి 64 లక్షల 11వేల399 రూపాయల చెక్కులను పంపిణీ చేశామని, పంగులూరులో 32 మందికి 15 లక్షల 35 వేల ఎనిమిది వందల రూపాయలు చెక్కులను పంపి అందించమన్నారు. రాష్ట్రంలో సీఎం సహాయ నిధుల ద్వారా 1027 మందికి, ఎల్వో సీలర్ ముందుగానే శికి చేయించుకున్న132 మందికి అందించమన్నారు. సీఎం సాయి నిధి పెండింగ్లో ఉన్నారు, ఇంకా రావాల్సిన వారు 450 మంది ఉన్నారు వారందరికీ ఇస్తామని హామీ ఇచ్చారు. సీఎం సహాయ నిధికి అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి తప్పకుండా అందిస్తామన్నారు. ఇప్పటివరకు 800 నుంచి 900 వరకు మంది వరకు సహాయ నిధి అందించామన్నారు. డిప్ప్ ప్రకారము రైతు భరోసా,గ్యాస్,పెన్షన్లు, వికలాంగుల పెన్షన్లు నిజాయితీగా సర్వే నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించి అందేలా చర్యలు చేపట్టాలని తాసిల్దార్ పీ సింగారావుకు ఎంపీడీవో కే స్వరూపారాణికి సూచనలు ఇచ్చారు. భర్త చనిపోయిన భార్యలకు 1,10,000 పెన్షన్ అందించామని,ఇంకా ఉన్నవారిని పరిశీలించి పెన్షన్లు అందజేస్తామన్నారు. పొగాకు కుంటున్నామన్న గోడాలు లేనందున పొదిలి తీసుకెళ్తున్నామని తెలిపారు. పొగాకు పంట వేసే పంట వేసేటప్పుడు రైతులు చాలా జాగ్రత్తగా ఆలోచించి వేయాలని వ్యాపారస్తులు వారి లబ్దికోసం బాండ్లు ఇస్తామని నమ్మ చెబుతారు. తరువాత మరలా మనమీద వస్తారు కనుక ఒకవైపు ప్రభుత్వము పొగాకు పంటను వేయకుండా వేయరాదని హెచ్చరికలు చేస్తుంది. అయినా రైతులు జాగ్రత్తగా ఆలోచించి ప్రత్యేక మాణ్యం మైన పంటను సాగు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకుడు రావూరి రమేష్ బాబు, మాజీ జడ్పీటీసీ చైర్మన్ కె వి సుబ్బారావు, పాలకేంద్రం మాజీ చైర్మన్ బాచిన రామ సుబ్బారావు,చింతల సహదేవుడు, గుర్రంశేఖర్,కుక్కపల్లి ఏడుకొండలు,బాచినవోదర్ బాబు, బాచిన త్రివేణి,జాగరుమూడి వారి పాలెం సొసైటీ అధ్యక్షులు పలమనేని బ్రహ్మానందం,చిలుకూరు నాగేశ్వరరావు తదితర గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అసిస్ట్ , మేఘ సంస్థల ద్వారా సహాయ సహకారాలతో విద్యార్థిని, విద్యార్థులకు 316 సైకిల్ పంపిణీ

## - విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్




**జె. పంగులూరు , సెప్టెంబరు 1, ప్రభాతవార్త**
మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విద్యార్థులకు సౌకర్యంగా పాఠశాలకు చేర్చటానికి సైకిల్ లే ప్రాముఖ్యమని అందుకోసం ఉచిత సైకిళ్లు పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ అసిస్ట్, మేఘ సంస్థ వారు 500 సైకిళ్లు పంపిణీలో భాగస్వామ్యం అయినందుకు అనందంగా ఉందని మంత్రి అన్నారు. పంగులూరు ఉన్నత పాఠశాలకు 313 సైకిళ్లను విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేశారు. ఒక వారం రోజుల్లో బూదవాడ ఉన్నత పాఠశాలకు 200 సైకిళ్లు అందిస్తామన్నారు. 3000పైగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు పీఎస్ఆర్ గ్రాంట్ ద్వారా కొంతమంది వ్యాపారస్తులు కొంత డబ్బును ప్రజాసేవకే ఖర్చు చేయాలని సూచించారు. నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు చదువుకుంటున్న 3 వేలమంది విద్యార్థిని విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేశామని, మేఘ కంపెనీ వారు ఈవో ద్వారా 50 లక్షల గ్రాంట్లు ద్వారా వెయ్యి సైకిళ్లు అందించేందుకు అభినందనలు తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా యూనిఫార్మ్స్ సైకిళ్లు పుస్తకాలు స్కూల్ బ్యాగ్స్ ప్రభుత్వ సింబల్ లేకుండా అందిస్తున్నామన్నారు. పదిహేను రోజులలో జిల్లా పరిషత్ నిధుల ద్వారా డైనింగ్ హాల్ ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి విద్యార్థి సైకిల్ మీద వస్తున్నప్పుడు రోడ్డు దాటే సమయంలో తగు జాగ్రత్తలతో పాఠశాలకు చేరుకోవాలని, తల్లిదండ్రులు కూడా జాగ్రత్తగా వెళ్లాలని విద్యార్థి కు సూచించాలన్నారు. కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ఆలోచనలకు అనుగుణంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ అమలు చేస్తున్నారని అసిస్ట్ సంస్థ డైరెక్టర్ జె.పి రంగారావు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, అసిస్ట్ సంస్థ డైరెక్టర్ జె.టి రంగారావు మాజీ జెడ్పీటీసీ సభ్యుడు బాచిన చెంచు ప్రసాదు నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు, ఎంఈఓ సీఐ మల్లికార్జున రావు, ఎస్సై వినోద్ బాబు, బాచిన రామ సుబ్బారావు, రావు రమేష్ బాబు పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యోన్నతి ఫౌండేషన్ ద్వారా 30 మంది విద్యార్థులకు 10 వేలు రూపాయల చెక్కులను పంపిణీ చేసిన మంత్రి గొట్టిపాటి




**జె.పంగులూరు ,సెప్టెంబరు 1, ప్రభాతవార్త**
విద్యార్థులకు ప్రోత్సాహకరమైన కార్యక్రమాలు రాష్ట్రమంతటా ఉండేలా గ్రామంలో ఉన్నతస్థాయి లో ఉన్న ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ధూళిపాల వెంకటేశ్వర్లు బోడేంపూడి రామమూర్తి స్మారక ఉపకార వేతనం కార్యక్రమం డైరెక్టర్ విజయశంకర్ వీరనారాయణ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సోమవారం విద్యార్థినిలకు పదివేల రూపాయలు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ 30 మంది విద్యార్థులకు 10వేలు రూపాయలు అందించడం గత మూడు సంవత్సరాలుగా సొంత నిధులతో కార్యక్రమాన్ని నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. ప్రతి గ్రామంలో ఉన్నత స్థాయిలో ఉన్న గ్రామస్తులు కొంత భాగాన్ని ప్రజాసేవకు వినియోగించాలని, పదవ తరగతిలో ప్రతిభ పరీక్షలు నిర్వహిస్తున్నారని,ప్రతి సంవత్సరం 15 మందిని చొప్పున అద్దంకి,పంగులూరు,ఇంకొల్లు మండలాలలో ఉపకార కోసం ప్రతి పరీక్షలు నిర్వహిస్తున్న ప్రథమ,ద్వితీయ,తృతీయ సంవత్సరంలో విజేతైన విద్యార్థులకు విద్యార్థిని విద్యార్థులు పదివేల రూపాయలు చెక్కులను అందించడం జరుగుతుందన్నారు. ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు ఉన్నత చదువులకు వెళ్లేందుకు సహకరించడం జరుగుతుందని, 30 మంది విద్యార్థులకు 3 లక్షల చెక్కులను గొట్టిపాటి రవికుమార్ అందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వీరనారాయణ, డైరెక్టర్ జయశంకర్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు,మాజీ జెడ్పీటీసీసభ్యులు కుక్కపల్లిఏడుకొండలు, చింతల సహదేవుడు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వెచ్చని తీగలపై పచ్చని పందిరి



**బల్లికురవ, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**
కనిపిస్తున్న ఆకారం చూడటంతోనే కంటికి ఆహ్లాదకరంగా కనిపిస్తుంది కదూ..అలా అని ముట్టుకునేరు విద్యుత్‌షాక్‌తో విలవిల్లాడతారు. చూపులకు ఎంత మనోహరంగా ఉందో, అంత ప్రమాదకరం కూడా. బల్లికురవ చెన్నుపల్లి రహదారిలో సీతమ్మకుంట సమీపంలో ఫ్యాక్టరీ వెనక వైపున ఉన్న వ్యవసాయ విద్యుత్ సరఫరా లైనుకు ఈ విధంగా తీగలు పేనుకుపోయాయి. ప్రమాదం అని తెలిసిన బాధ్యత మరచిన అధికారులు ఏమరుపాటుగా ఉండిపోయారు.సమస్య ఎక్కడ ఉందో తెలియని అధికారులు మాత్రం ఏం చేయగలరు.ఇప్పటికైనా ఇరువురు బాధ్యతలను గుర్తిస్తే జరగబోయే ప్రమాదాలను నిరోధించిన వారవుతారు.

# ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోండి



**బల్లికురవ, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**
వయసు మళ్ళిన వృద్ధులకు, వికలాంగులకు,ఒంటరి మహిళలకు,పెన్షన్ రూపంలో ప్రభుత్వం అందజేస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ కుసుమకుమారిఅన్నారు. మండలంలోని వి.కొప్పెరపాడు గ్రామంలో సోమవారం ఆమె పెన్షన్లపంపిణీ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ లబ్దిదారులకు నగదు అందజేస్తూ ఆప్యాయంగా పలకరించారు. అవ్వా తాతలకు ముఖ్యమంత్రి చంద్రబాబు అందిస్తున్న సహాయం ఏ విధంగా సద్వినియోగం చేసుకుంటున్నారో అడిగి తెలుసుకున్నారు.

# గణపయ్యను ఘనంగా సాగనంపుతున్నారు



**బల్లికురవ, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**
గణేష్ నిమజ్జనోత్సవ కార్యక్రమాలు మండలంలో ఘనంగా కొనసాగుతున్నాయి. సోమవారం మండలంలోని గుంటుపల్లి,అంబడిపూడి, వైదన, కూకట్లపల్లి, తదితర గ్రామాలలో గణనాథులు నిమజ్జనానికి తరలివెళ్లారు. గుంటుపల్లి గ్రామంలో మహిళలు రెండు వరుసలలో బారులు తీరి గణపయ్యను వారు పోస్తూ నిమజ్జనానికి సాగనంపారు. ఈ సందర్భంగా వేద పండితులు మాట్లాడుతూ పార్వతిదేవి నలుగు పిండితో బాలుడి రూపొందించగా ఆవిర్భవించిన దివ్య రూపం గణపతి. ప్రకృతి ప్రసాదించిన పత్రాలు, పుష్పాలతో పూజించి, నీళ్లలో నిమజ్జనం చేసి, ఆ నీటిని కూడా శుభ్రపరచాలని సంకల్పించడం మంచి పరిణామం అన్నారు. అమ్మవారు జలరూపంలో ఉన్న గంగాదేవి. ఆ తల్లి ఒడిలో ఒదిగిపోవడం అంటే వినాయకుడికి మహా ఇష్టం. పూజాది కార్యక్రమాలు ముగిసిన పిదప, మట్టి గణపతి గంగమ్మ ఒడిలోకి చేర్చడం, మన మహర్షులు మనకు అందించిన పూజా సాంస్కృతిగా పేర్కొన్నారు. ఎస్సై నాగరాజు ఎప్పటికప్పుడు నిమజ్జనోత్సవ కార్యక్రమాల్లో ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా భద్రతా కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ పంపిణీ

## - పేదరికం లేని సమాజమే లక్ష్యంగా పాలన - ఎమ్మెల్యే ఏలూరి



**మార్టూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**
ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదల జీవితాల్లో వెలుగు నింపాలనే సంకల్పంతో అహర్నిశలు శ్రమిస్తున్నారని, పింఛన్ పెంపుపై ఇచ్చిన మాటకు కట్టుబడి అమలు చేసి చూపారని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. సోమవారం పేదల సేవలో భాగంగా కోనంకి గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. సచివాలయ సిబ్బందితో పాటు ఉదయం8గంటలకు పింఛన్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సీఎం చంద్రబాబు పాలన ఎలా ఉందంటూ అవ్వాతాతలతో కొద్దిసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ పంపిణీ చేయడం కూటమి ప్రభుత్వం ఘనత అన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైన ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మాటకు కట్టుబడి 4000 పెన్షన్ అమలు చేశారని గుర్తు చేశారు. పేదల సంక్షేమానికి బాటలు వేస్తూ పేదరికం లేని సమాజమే లక్ష్యంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఏ ఒక్క అర్హుడికి అన్యాయం జరగదన్నారు. ఒక నెల పెన్షన్ తీసుకోకపోయినా మరో నెల రెండు నెలలు కలిపి ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికార యంత్రాంగాన్ని ఆదేశించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రశాంతి,ఇన్‌ఛార్జ్ ఎంపీడీఓ రాంబాబు,తెలుగుదేశంపార్టీ నాయకులు కోటపాటిసురేష్,ఏసుపాదం,వీరవల్లి శ్రీరాములు,సుబ్బారావు,కాజారావు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా జాన్‌బాబు



**పొన్నలూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**
ఏపీ ప్రభుత్వ కళాశాలల కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ (475) రాష్ట్ర అధ్యక్షులుగా పొన్నలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు అధ్యాపకులుగా పని చేస్తున్న డాక్టర్ ఏసుపోగు జాన్ బాబు నియమితులయ్యారు. సోమవారం విజయవాడలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులుగా ఆయనను ఎన్నుకున్నారు. 2008 నుండి కాంట్రాక్ట్ అధ్యాపకుల కోసం పోరాటాలు చేస్తూ ప్రకాశం జిల్లా అధ్యక్షుడిగా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆయన పని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్ట్ లెక్చరర్స్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి వాటిని పరిష్కరించే విధంగా చేసేందుకు కృషి చేస్తానన్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన అధ్యాపకునికి కళాశాల అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవం సందర్బంగా


# దర్శిలో మెగా జాబ్ మేళా

**దొనకొండ,సెప్టెంబర్ 1,ప్రభాతవార్త**
2 వ తేదీ ఉదయం 10.00 గంటల నుండి దర్శి పట్టణం, కురిచేడు రోడ్ లోని పీ.టి.ఎస్. కన్వెన్షన్ సెంటర్‌లో దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటిలక్ష్మీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఈ జాబ్ మేళా నిర్వహించును.10వ, 12వ, ఐటిఐ, బి.టెక్, గ్రాడ్యుయేట్ అభ్యర్థులు, పురుషులు మరియు మహిళలు, 18 నుంచి 30 సంవత్సరాల మధ్య వయసు గలవారు !! ఫ్రెషర్స్ అయినా లేదా అనుభవజ్ఞులైనాఈ జాబ్ మేళాలో పాల్గొని తగిన ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని నిర్వాహకులు తెలిపారు."దర్శి నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ జాబ్‌మేళా ఎంతో ఉపయోగపడుతుంది.ఈ అవకాశాన్ని ప్రతి అభ్యర్థి తప్పక వినియోగించుకోవాలి" అని డా.గొట్టిపాటి లక్ష్మీ తెలియజేసారు.

# రేషన్ దుకాణాల్లో రాగులు, నూనె, కందిపప్పు అందిస్తాం

**దొనకొండ,సెప్టెంబర్ 1,ప్రభాతవార్త**
రేషన్ కార్డుదారులకు మంత్రి నాదెండ్ల మనోహర్ గుడ్ న్యూస్ చెప్పారు. రేషన్ దుకాణాల్లో రాగులు, నూనె,గోధుమ పిండి,కందిపప్పు అందిస్తామని చెప్పారు.నెలంతా రేషన్ అందుబాటులో ఉండేలా చూస్తామన్నారు.గత ప్రభుత్వం వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని విమర్శించారు.ప్రభుత్వం చేపట్టే విప్లవాత్మక నిర్ణయాలు పేదల సంక్షేమం కోసమే అని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులున్నా సూపర్ సిక్స్ అమలు చేస్తున్నట్లు వివరించారు.

# కంభం చెరువుకు భారీగా చేరుతున్న వరద నీరు



**కంభం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**
గత కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని కంభం చెరువుకు వరద నీరు భారీగా చేరుతుంది. ప్రకాశం ప్రాంతంలోని నల్లమల అటవీ ప్రాంతంలో కొద్దిరోజులుగా భారీవర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపధ్యంలో వరద నీరు అంతా గొలుసు కట్టు చెరువులు వరదనీరుతో నిండుతూ ఆ నీరంతా కంభం చెరువుకు వచ్చి చేరుతుంది. దీంతో స్థానిక ప్రజలు, రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చెరువు ఆయకట్టుపై ఆధారపడి జీవిస్తున్న రైతులందరూ పంట సాగు చేసేందుకు పుష్కలంగా నీరు చెరువుకు చేరుతుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# జేపిచెరువులో పిచ్చి కుక్క స్వైర విహారం



**రాచర్ల, సెప్టెంబర్ 1,ప్రభాతవార్త**
మండలంలోని జెపిచెరువు గ్రామంలో సోమవారం ఉదయం పిచ్చికుక్క స్వైరవిహారం చేసింది. గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులపై పిచ్చికుక్క దాడిచేసి గాయపరిచింది. గ్రామ ఎంపిటిసి జెట్టి వెంకటేశ్వర్లు, సంకుల రంగయ్య, పోలెం వెంకటేశ్వర్లు, గుమ్మా రాజేశ్వరరావులపై పిచ్చికుక్క దాడిచేసి గాయపరచగా స్థానికులు వారిని వైద్యశాలకు తరలించి చికిత్సలు చేయించారు. పెన్షన్ల పంపిణీ పరిశీలనలో ఉన్న ఎంపిడిఓ ఎస్ వెంకట రామిరెడ్డి సమాచారమందుకుని ఎంపిటిసి జెట్టి వెంకటేశ్వర్లును పరామర్శించారు. గ్రామంలో విపరీతంగా కుక్కల బెడద ఉందని అధికారులు కుక్కల బెడదను తప్పించాలని గ్రామస్థులు అధికారులను కోరారు.

# డ్రోన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల



**కొనకనమిట్ల, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**
మండలంలోని సిద్ధవరం పంచాయతీ ఎల్లమ్మ కిసాన్ గ్రూపుకు రాయితీపై అందించిన డ్రోన్‌ను మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్ సదస్సుకు వచ్చిన సందర్భంగా రిమోట్‌తో ప్రారంభించారు. దర్శి వ్యవసాయ సహాయకులు కే.బాలాజీ నాయక్ మాట్లాడుతూ ఈ డ్రోన్‌ను సంబంధించి ప్రభుత్వం 80 శాతం సబ్సిడీతో రైతులకు డ్రోన్లను సరఫరా చేయడం జరిగిందన్నారు. మొత్తం ధర రూ.980000 సబ్సిడీ రూ.780000, రైతు వాటా 2 లక్షల రూపాయలతో ప్రభుత్వం అందించడం జరిగిందన్నారు. వ్యవసాయ అధికారి కే.ప్రకాష్ మాట్లాడుతూ దీని ద్వారా వరి పొలాల్లో డ్రోన్ ఉపయోగించి జింక్, సల్ఫేట్‌ను సూక్ష్మదాతు పోషకాలని పిచికారి చేయడం వల్ల సాంప్రదాయ పద్ధతుల కంటే సమర్ధవంతంగా అందించవచ్చు అన్నారు. దీని ద్వారా మరింత సులువుగా తక్కువ సమయంలో ఎకరానికి 10 నిమిషాలు, తక్కువ నీటితో పిచికారి చేయవచ్చు అని, పిచికారి చేసినచో ఎకరాకు రూ.2500 నుండి రూ.3000 వరకు సాగు ఖర్చు తగ్గించుకోవచ్చని, డ్రోన్ ద్వారా రైతులు పిచికారి చేసినచో పాములు, ఇతర విష జీవుల భారి నుండి రైతులు ఎలాంటి ప్రమాదం లేకుండా సురక్షితంగా కాపాడుకోవచ్చని తెలియజేశారు. తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణాన్ని పిచికారి చేయడం వల్ల రైతులకు ఆసక్తి చూపిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ మారబోయిన బాబురావు, మండల మాజీ కన్వీనర్ తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కిలారి బొంతయ్య, యుబీఐ ఫీల్డ్ ఆఫీసర్, సిద్దవరం ఎల్లమ్మ, కిసాన్ గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

# రైతు శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం

## - మార్కాపురం ఎమ్మెల్యే కందుల



**కొనకనమిట్ల, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**
రైతుల శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయమని ఆ దిశగా ప్రభుత్వం రైతులకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్రీవెన్స్ సదస్సులో పాల్గొని మాట్లాడారు. రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు పరిష్కరించేందుకే ప్రత్యేక గ్రీవెన్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. న్యాయబద్ధమైన భూ సమస్యలను అధికారులు పరిష్కరిస్తారని, మేము చెప్పిన వారికే పనులు చేయాలని అధికారులకు హుకుం జారీ చేయడం మా నైజం కాదన్నారు. అర్హులైన ప్రతి రైతు సమస్యలను పరిష్కరించాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యమన్నార. అగ్రిమెంట్ల మీద ఆన్‌లైన్ ఎక్కించడం వారిపేర్లతో పాసు పుస్తకాలు ఇవ్వడం రాష్ట్రం మొత్తం నిలిపివేయటం జరిగిందని, కలెక్టర్, ఆర్డీఓలు నిలుపుదల చేయలేదన్నారు. ప్రభుత్వం వీలైనంత త్వరగా భూ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయటం జరుగుతుందన్నారు. వివిధ గ్రామాల నుండి భూ సమస్యలపై వచ్చిన ప్రజల నుంచి ఎమ్మెల్యే కందుల అర్జీలను స్వీకరించారు. సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని తహసీల్దార్ ఏ.సురేష్‌కు సూచించారు. మండల టీడీపీ కన్వీనర్ మూరబోయిన బాబురావు మాట్లాడుతూ మండలంలో ఇలాంటి ప్రత్యేకగ్రీవెన్స్ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఆర్డీఓ కేశవర్ధన్‌రెడ్డి, తహసీల్దార్ సురేష్, ఎంపీడీఓ డి.ఈశ్వరమ్మ, ఆర్ఐ శ్రీనివాసరావు,వీఆర్వోలు, చిన్నారికట్ల, రేగడిపల్లె సింగిల్ విండో అధ్యక్షులు సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, కనకం నరసింహరావు, మాజీ టీడీపీ మండల కన్వీనర్ తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, నాయకులు కుందురు కాశిరెడ్డి, జవ్వాజి భాషాపతినాయుడు,గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రత్యేక గ్రీవెన్స్‌కు 84 అర్జీలు :**
ప్రత్యేక గ్రీవెన్స్‌కు 84 అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ సురేష్ తెలిపారు. ఆర్వోఆర్, ఇతరులకు సంబంధించి పట్టాదారు పాస్ పుస్తకాల కోసం అన్నదమ్ములు ఒకరి పొలం ఒకరు ఎక్కించుకోవడంపై తదితర సమస్యలపై అర్జీలు వచ్చాయన్నారు.

# ఘనంగా ఎల్ఐసీ 69వ స్థాపన దినోత్సవ వేడుకలు

## - ప్రజలకు విశ్వాసమైన బీమా సేవలే ఎల్ఐసీ లక్ష్యం



**సింగరాయకొండ,సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**
ప్రజలకు విశ్వాసమైన బీమా సేవలు అందించడమే ఎల్ఐసీ లక్ష్యమని బ్రాంచ్ మేనేజర్ కె.కోటేశ్వరరావు అన్నారు.సోమవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఎల్ఐసి కార్యాలయంలో భారతీయ జీవనబీమా సంస్థ (ఎల్ఐసీ) 69వ స్థాపన దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎల్ఐసీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న బ్రాంచ్ మేనేజర్ కె.కోటేశ్వరరావు మాట్లాడుతూ గత 69 ఏళ్లుగా ప్రజల విశ్వాసాన్ని సొంతం చేసుకొని ప్రభుత్వ రంగానికి విశేషమైన పెట్టుబడులు అందిస్తున్న సంస్థగా ఎల్ఐసీ ఎదిగిందన్నారు. ప్రజలకు విశ్వసనీయమైన బీమా సేవలు అందిస్తూ, ఆర్థిక భద్రత కల్పనలో ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డెవలప్‌మెంట్ ఆఫీసర్ డి.కె.డి. ప్రసాద్, సిబ్బంది, పాలసీదారులు, ఏజెంట్లు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ఢీ కొని మోటార్ సైక్లిస్టుకి తీవ్రగాయాలు



**సింగరాయకొండ, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**
ట్రాక్టర్ ఢీకొని ఓ మోటార్ సైక్లిస్టుకు తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం సాయంత్రం మండలంలోని ఓళ్లపాలెం వెళ్ళు రహదారిలో చోటు చేసుకుంది. స్థానికులు వివరాల మేరకు బిగినపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దపల్లి పాలెం గ్రామానికి చెందిన కొక్కిలిగడ్డ రాంబాబు(45) కలికివాయి బిట్రగుంట సమీపంలోని ఓ రొయ్యల పరిశ్రమల్లో పనిచేస్తూ మోటార్ సైకిల్ పై ఇంటి వద్ద నుండి బయలుదేరి వెళ్ళాడు.మార్గం మధ్యలోని దేవుడు బాట సమీపంలోని ఊళ్లపాలెం రోడ్డులో వినాయక నిమజ్జనం ముగించుకొని వేగంగా వస్తున్న కామేపల్లికి చెందిన ఓ ట్రాక్టర్ డ్రైవర్ మద్యం మత్తులో బైక్ పై ముందు వెళ్తున్న రాంబాబును క్రాస్ చేయబోయి బైకును బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో రాంబాబుకు తీవ్ర గాయాలై కాలుకి తీవ్రగాయం అయింది. స్థానికులు 108 సహాయంతో రాంబాబును వైద్యశాలకు తరలించారు.ఈప్రమాదానికి కారణమైన ట్రాక్టర్ డ్రైవర్‌ను అదుపులోనికి తీసుకోని పోలీస్ స్టేషన్కు తరలించారు.

# రాచర్ల ఫారంలో స్మశానానికి రోడ్డు లేక అవస్థలు పడుతున్న ఎస్సీ కాలనీవాసులు



**రాచర్ల, సెప్టెంబర్, 1, ప్రభాతవార్త**
మండలంలోని రాచర్ల ఫారం గ్రామంలో స్మశానానికి రోడు వసతి లేక ఎస్సీ కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. స్మశాన వాటికకు వెళ్ళే రహదారి పూర్తిగా పాడైపోవడంతో అంత్యక్రియలు నిర్వహించే సమయంలో గ్రామస్థులు అవస్థలు పడాల్సి వస్తుంది. వర్షాకాలంలో స్మశానవాటికకు వెళ్ళు రోడ్డు మొత్తం మట్టి, బురదమయం కావడంతో నడిచి వెళ్ళేందుకు సైతం వీలు లేకుండా పోయింది. స్మశానవాటికకు రోడ్డు సరిగ్గా లేకపోవడంతో మృతదేహాలను మోసుకెళ్ళేందుకు వీలు లేకపోవడంతో మరణించిన వారి చివరి ప్రయాణం కూడా గౌరవప్రదంగా జరగడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

**స్మశాన వాటికకు రోడ్డు సదుపాయం కల్పించాలని గ్రామస్తుల ఆవేదన**
గ్రామస్తులు సమస్యను పలుమార్లు ప్రజా ప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా ఇప్పటివరకు ఎలాంటి పరిష్కార చర్యలు తీసుకోకపోవడంపట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా కాలనీకి సరైన సౌకర్యాలు లేవు కనీసం స్మశానానికైనా వెళ్ళే రహదారినైనా ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. చివరి ప్రయాణం కూడా గౌరవప్రదంగా జరగలేని దుస్థితి ఎంత దారుణమో అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రహించాలని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# చిన్నికి సత్కారం



**అద్దంకి , సెప్టెంబరు 1,ప్రభాతవార్త**
అద్దంకి పట్టణ టిడిపి అధ్యక్షులు, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ చిన్ని లక్ష్మీశ్రీనివాసరావును ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంలో స్వచ్ఛఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించిన విషయం పాఠకులకు విధితమే. ఈ నేపద్యంలో పట్టణంలోని ఆర్యవైశ్యసంఘం, టిడిపి నేతలు, ఆయన బంధుమిత్రులు శుభాకాంక్షలు తెలిపి సత్కరిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం చిన్ని శ్రీనివాసరావును వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా పలువురు టిడిపి నేతలు కలిసి దుశ్శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీనివాసరావును సత్కరించిన వారిలో ఎంఎంసి వైస్ చైర్మన్ ధర్మవరపు నాగేశ్వరరావు, వలి, మురళి, అడుసుమల్లి శ్రీనివాసరావు తదితరులు వున్నారు.

7_7.qxd 9/2/2025 1:19 AM Page 1



# చంద్రన్నతో తెలుగువారి ఖ్యాతి విశ్వవ్యాప్తం

- విజన్ 2020 విజయవంతం చేసిన స్వాప్నికుడు - నేడు స్వర్ణాంధ్ర విజన్ 2047 కి సీఎం శ్రీకారం
- సీఎంగా బాధ్యతలు స్వీకరించి 30 ఏళ్లు పూర్తి - ప్రజల వద్దకే పాలన తీసుకెళ్లి ఏకైక సీఎం
- హైటెక్ సిటిని నిర్మించిన విజనరీ లీడర్ చంద్రబాబు - రూ.500 కోట్లతో జన్మభూమి 2.0 కి శ్రీకారం
- పేదరిక నిర్మూలన కోసం పీ-4 విధానం - విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే ఏలూరి



**మార్టూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**

పేదల సంక్షేమమే లక్ష్యంగా సంస్కరణలకు రూపకల్పన చేసి, సంక్షేమ పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచి, విజన్ అనే ఆయుధంతో తెలుగు రాష్ట్రాల ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన స్వాప్నికుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా 30 ఏళ్లు పూర్తి చేసిన సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు. 1995 ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబు నవంబర్ 1న ప్రజల వద్దకు పాలన అనే మహోన్నత కార్యక్రమంతో రాష్ట్రంలో నూతన ప్రగతికి బాటలు వేశారు. దశాబ్దాలుగా కార్యాలయాలకే పరిమితమైన పాలనను ప్రజల వద్దకు తీసుకొచ్చి పారదర్శకత పాలనకు శ్రీకారం చుట్టారన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో అధికారులు ప్రజలతో మమేకమై వారి సమస్యలను పరిష్కరించి నిజమైన ప్రజా పాలనకు నాందిపలికారన్నారు. 1997 జనవరి 1 జన్మభూమి కార్యక్రమంతో చంద్రబాబు ఉమ్మడి రాష్ట్రంలో శ్రమదానం, సమగ్ర గ్రామీణాభివృద్ధి, మైక్రో ప్లానింగ్‌ను ప్రోత్సహించారన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ఈ కార్యక్రమం ఉపయోగపడిందన్నారు. జన్మభూమితో గ్రామాల్లో అభివృద్ధికి బాటలు వేసేలా పంచాయతీ రాజ్ శాఖను బలోపేతం, గ్రామీణ ప్రాంతాల్లో ఎటువంటి సదుపాయాలు అవసరమో గుర్తించి, వాటిని పరిష్కరించారని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధిలో ప్రజల్ని భాగస్వామ్యం చేసి పంచాయతీలను బలోపేతం చేశారని వివరించారు. కూటమి ప్రభుత్వంలో రూ.500 కోట్లతో జన్మభూమి 2.0కి శ్రీకారం చుట్టబోతున్నారని చెప్పారు. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు 1996లో క్లిన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని చేపట్టి ప్రజా చైతన్యంతో గ్రామీణ పట్టణ ప్రాంతాలలో స్వచ్ఛత, పచ్చదనాన్ని పెంపొందించారన్నారు. పేదరిక నిర్మూలన కోసం పీ 4 విధానాకి శ్రీకారం చుట్టి అమలుకు పూనుకున్నారన్నారు. 1947 నుండి 1996 వరకు 49 ఏళ్లలో రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కేవలం 5 వేల మెగా వాట్లు మాత్రమే. మొదటి దశ విద్యుత్ సంస్కరణలతో 2004 నాటికి 5 వేల మెగావాట్ల ఉత్పత్తి, 2014-19 మధ్య మరో 10 వేల మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి చంద్రబాబు విద్యుత్ సంస్కరణల ద్వారా సాధ్యమైందన్నారు. పల్లెల నుంచి పట్టణాలకు మెరుగైన రహదారి వ్యవస్థను ఏర్పాటు చేసి పల్లెల్లో ప్రగతికి బాటలు వేశారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 27 జాతీయ రహదారులకు రూ.9,500 కోట్లతో పనులు ప్రారంభించి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చరిత్రలో విమానాశ్రయాల విస్తరణ ఒక మైలురాయి. చంద్రబాబు దూరదృష్టి, ప్రణాళికాత్మక ఆలోచనలతో దేశంలో తొలి ప్రైవేటు రంగ విమానాశ్రయం రూపుదిద్దుకుందన్నారు. సమాచార సాంకేతిక రంగంలో చంద్రబాబు తెచ్చిన సంస్కరణలు దేశ రూపురేఖలే మార్చేశాయన్నారు. హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టిన హైటెక్ సిటీ ఆయన విజన్ ఫలితమే అన్నారు. మైక్రోసాఫ్ట్ , ఇన్ఫోసిస్, విప్రో, టీసీఎస్ వంటి ప్రముఖ కంపెనీలను ఆకర్షించి, హైటెక్ సిటీ, సైబర్ టవర్స్ వంటి ఆధునిక నిర్మాణాల ద్వారా హైదరాబాద్‌ను ప్రపంచ ఐటీ హబ్‌గా మార్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ప్రజల శ్రేయస్సు కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం విజన్ 2020 పేరిట ఒక సమగ్రమైన 20 ఏళ్ల భవిష్యత్ ప్రణాళిక రూపొందించారని, ఆ దూరదృష్టి వల్ల రాష్ట్రం అనేక రంగాలలో వేగవంతమైన పురోగతినిసాధించిందని చెప్పారు. విజన్ 2020 ఐటీ రంగానికి మాత్రమే పరిమితం కాకుండా, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాల వంటి రంగాలలో కూడా రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడిందన్నారు. ప్రతి పేదవాడికి రూ.5కే నాణ్యమైన భోజనం అందించేలా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశారని రోజు వారి కూలీలు, విద్యార్థులు, కార్మికులకు పెద్ద అండగా మారాయన్నారు.

# అర్హత ఉంటే పింఛన్లు తొలగించరు

- ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి



**వెలిగండ్ల, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**

ఎన్నికల హామీలు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి నెల ఒకటో తేదీన ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని మొగళ్ళూరు గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలు పింఛన్లు తొలగిస్తున్నారని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అపోహలు నమ్మవద్దని అర్హత ఉంటే ప్రతి ఒక్కరికి పింఛను తప్పక వస్తుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి అమలు చేస్తున్నారని ఉచిత బస్సు ప్రయాణంలో మహిళలు సంతోషంగా ఉన్నారని అన్నారు. మాది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ రైతు అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు బైసాని సుబ్రహ్మణ్యం, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యుడు షరీఫ్, పల్నాటి కోటిరెడ్డి, సోబిరాల వేణుగోపాల్, సోమిశెట్టి సుబ్బారావు, ఎంపీడీఓ మహబూబ్ భాషా, పంచాయతీ కార్యదర్శి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

**మ్యాజిక్ డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి :**


మురుగు కాలువల సమస్యలు తీర్చేందుకు కూటమి ప్రభుత్వం వినూత్నంగా మ్యాజిక్ డ్రైన్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని చోడవరం గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 1600 మీటర్ల పొడవున 11 లక్షల రూపాయల నిధులతో మ్యాజిక్ డ్రైవ్ నిర్మాణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ పారిశుధ్య సమస్య పరిష్కారానికి భూగర్భ జలాల పెంపుదలకు దోహదం చేసే మ్యాజిక్ డ్రైన్ వల్ల ఎక్కడ నీరు అక్కడే ఇంకిపోతాయని ఇవి ఇంకుడు గుంతల నమూనాను పోల్చి ఉండే డ్రైన్ అన్నారు. ఇది నూతనంగా కనుక్కున్న విధానం అన్నారు. ఇళ్లల్లో వచ్చే నీరు ఎక్కువైతే ప్రతి 50 మీటర్లకు ఒక ఇంకుడు గుంత ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. దీని వల్ల భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పీడీ జోసెఫ్ కుమార్, ఎంపీడీఓ షేక్ మహబూబ్ భాషా, ఏపీవో శ్రీనివాస నాయక్, ప్రకాశం జిల్లా డీసీఎంఎస్ అధ్యక్షుడు శ్యామల కాశిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, రైతు అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సానా జైపాల్‌రెడ్డి, సానా నారాయణరెడ్డి, కొండ్రు విజయ భాస్కర్‌రెడ్డి, కేసరి రమణారెడ్డి, యేరువ చెంచిరెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యుడు షేక్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

**రైతులను కార్యాలయాల చుట్టు తిప్పుకోవద్దు :**

సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్‌లో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి హాజరై రెవెన్యూ సిబ్బందితో సమావేశం ఏర్పరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ కార్యాలయానికి వివిధ పనుల కోసం వచ్చే రైతులను తిప్పుకోకుండా వారి సమస్యలను అడిగి వెంటనే పరిష్కరించాలన్నారు. పాపిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొంత మంది రైతులు గ్రామంలో ఉన్న బీడు భూమిని కొందరు ఆక్రమించి సాగుకు సిద్ధమయ్యారని అది సాగుకు సిద్ధమైతే మాకు పశువుల మేతకు ఇబ్బందికరంగా ఉంటుందని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. వెంటనే ఎమ్మెల్యే తహసీల్దార్ వాసుతో రికార్డులను పరిశీలించి అవసరమైతే సర్వే చేసి నిజనిర్ధారణ చేసి అది ఎవరికి చెందితే వారికి అప్పచెప్పాలని, పశువుల బీడ అయితే రైతులకు మేలు చేకూరే విధంగా చేయాలన్నారు. అనంతరం వివిధ గ్రామాలనుండి ప్రజలు అందించిన సమస్యలను తహసీల్దార్ వాసుతో చర్చించి పరిష్కరించే మార్గం చూడాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వాసు, సిబ్బంది ప్రకాశం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు కొండంత అండ ఎన్టీఆర్ భరోసా

- టీడీపీ మండల అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి



**హనుమంతునిపాడు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఉమ్మనపల్లి పంచాయతీలో శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాను సారం టీడీపీ మండల అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పార్టీ అధ్యక్షులు యలనాటి చిన్న కోటయ్య అధ్యక్షతన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లపంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ అధికారులతో కలిసి ఇంటింటికి తిరిగి లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండలఅధ్యక్షుడు మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పేద కుటుంబాలకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యలనాటి బలరాం,కొడమల చిన్న,కుమ్మరి రామయ్య, సామ్యేల్, యేసయ్య, అంకయ్య, ఇర్మియా, యేసయ్య తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదలకు ఆర్థికంగా భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

- పెన్షన్ పంపిణీలో క్లస్టర్ ఇన్‌ఛార్జీ గాయం తిరుపతిరెడ్డి



**హనుమంతునిపాడు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**

పేదలకు ఆర్థికంగా భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మండల క్లస్టర్ ఇన్‌ఛార్జీ గాయం తిరుపతిరెడ్డి అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు సోమవారం మండల పరిధిలోని హాజీపురం పంచాయతీలో గల ఎస్సీ కాలనీ నందు నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని అధికారులతో కలిసి ఇంటింటికి తిరిగిలబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ నాయకులు,సచివాలయ అధికారులుతదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ల పంపిణీలో టీడీపీ నాయకులు మోర శశికాంత్‌రెడ్డి



**హనుమంతునిపాడు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**

మండల పరిధిలోని గాయంవారిపల్లె గ్రామ పంచాయతీలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ఆ పంచాయతీ టీడీపీ నాయకులు మోర శశికాంత్ రెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కుఉగ్రనసింహారెడ్డి ఆదేశాల మేరకు అధికారులతో కలిసి ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు నాయకత్వ ంలో రాష్ట్ర అభివృద్ధి శరవేగంతో జరుగుతుందని, అలాగే కనిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతున్నారని తెలిపారు. ప్రతి గృహానికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రామనబోయిన వెంకయ్య, బెల్లంకొండ బాలా నగర్, మల్లాల మహేష్, వేసపోగు పాపయ్య,కంది లాజర్, మల్లాల సుధాకర్, దేవాండ్ల కొండయ్య, గ్రామ పంచాయతీ నాయకులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మీ కోసం కార్యక్రమానికి 3 అర్జీలు



**సంతనూతలపాడు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**

సంతనూతలపాడు రెవెన్యూ కార్యాలయంలో సోమవారం జరిగిన మీ కోసం కార్యక్రమానికి ప్రజల నుండి మూడు అర్జీలు దాఖలైనట్లు తహసీల్దార్ ఎస్ఎల్ నారాయణరెడ్డి తెలిపారు. సర్వే కొలతకు సంబంధించి ఒకటి, పట్టాదారు పాస్‌పుస్తకానికి సంబంధించి ఒకటి, ఆక్రమణకు సంబంధించి ఒక అర్జీ వచ్చినట్లు తహశీల్దార్ నారాయణరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు ఇన్‌ఛార్జీ ఎంపీడీఓడీఎస్‌వీ ప్రసాద్,ఎంఈఓడి.వెంకారెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పార్వతిబాయి, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ప్రతినిధి మేళం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్‌ఛార్జీ ఎంపీడీఓ ప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ విజయ



**సంతనూతలపాడు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**

సంతనూతలపాడు ఇన్‌ఛార్జీ ఎంపీడీఓగా సోమవారం నాడు బాధ్యతలు తీసుకున్న డీఎస్‌వీ ప్రసాద్‌కు సంతనూతలపాడు ఎంపీపీ బుడంగుంట విజయ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుత ఎంపీడీఓ డి.సురేష్‌బాబు బాపట్ల ఈటీసీ కేంద్రంలో నెల రోజుల పాటు శిక్షణ నిమిత్తం తరలివెళ్లినందుకు గాను మద్దిపాడు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డీఎస్‌వీ ప్రసాద్‌ను సంతనూతలపాడు ఇన్‌ఛార్జీ ఎంపీడీఓగా జడ్పీ సీఈఓ చిరంజీవి ఉత్తర్వులు జారీ చేశారు. ఇన్‌ఛార్జీ ఎంపీడీఓ ప్రసాద్ గతంలో చీమకుర్తి సంతనూతలపాడు మండలాలకు ఇన్‌ఛార్జీ ఎంపీడీఓగా పని చేశారు. ఇన్‌ఛార్జీ ఎంపీడీఓగా బాధ్యతలు తీసుకున్న ప్రసాదును ఎంపీపీ బుడంగుంట విజయ నాగేశ్వరరావుతో పాటు మండల పరిషత్ ఏవో శారద, మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## మంగమూరులో లబ్దిదారులకు పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయ్‌కుమార్



**సంతనూతలపాడు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**

సంతనూతలపాడు మండలం మంగమూరు గ్రామంలో సోమవారం నాడు ఎన్టీఆర్ సామాజిక భద్రత భరోసా పెన్షన్లను ఈ మేరకు లబ్దిదారులకు సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్ కుమార్ పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు వాగ్దానాలను అమలుపరుస్తున్నట్లు ఎమ్మెల్యే విజయ్ కుమార్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ముఖ్యంగా ఒక్క సారిగా పెన్షన్లను భారీగా పెంచి లబ్దిదారులకు చేదోడుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నిలిచారన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ పథకం ప్రవేశపెట్టడం ఒక వరమని రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు దీనిని ఎంతగానో హర్షిస్తున్నారని ఎమ్మెల్యే విజయ్ కుమార్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జీ ఎంపీడీఓ డీఎస్‌వీ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు ప్రతాప్ కుమార్, మౌనికలు, మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మండల టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావు, ఎన్నెస్పీ డీసీ సంఘం అధ్యక్షులు నల్లూరి కృష్ణారావు, వెల్ఫేర్ అసిస్టెంట్ అరుణ, మండల టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కే.గోపి, టీడీపీ నాయకులు నల్లూరి నారాయణరావు, ఆదినారాయణ, అబ్బూరి పెద్ద శ్రీనివాసరావు, కొండసింగ్ రాజు,పరుసుబుజ్జి, తేళ్ళపుల్లయ్య, కే.నాగరాజు, పైడి యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణపతి నాధులకు గ్రామోత్సవం, నిమజ్జనం వేడుకలు



**సంతనూతలపాడు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన సంతనూతలపాడులో సోమవారం నాడు పలు వాడలకు సంబంధించి గణపతి నాధులకు గ్రామోత్సవం, నిమజ్జన వేడుకలు నిర్వహించారు. సంతనూతలపాడు సమీపంలోని చంద్రపాలెం ఎన్నెస్పీ కాలువలో వినాయకులకు సోమవారం నాడు ఘనంగా నిమజ్జనం వేడుకలను భక్తులు నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లో వినాయకులకు గ్రామోత్సవం, నిమజ్జనం వేడుకలు స్థానిక ఎన్నెస్పీ కాలువ, కొత్తపట్నం సముద్రంలో వాటి నిర్వాహకులు వీటిని నిర్వహించారు. ముఖ్యంగా సంతనూతలపాడు బస్టాంట్ సెంటర్ సమీపంలో సూర్య బలిజ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకునకు సోమవారం నాడు ఘనంగా గ్రామోత్సవం వేడుకలతో పాటు చంద్రపాలెం ఎన్నెస్పీ కాలువలో ఘనంగా నిమజ్జనం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన వేలంలో వినాయకుని లడ్డును గుడిపాడుకు చెందిన టి.నాగరాజు పదిహేను వేల రూపాయలకు పాడుకున్నారు. అదే విధంగా సంతనూతలపాడుకు చెందిన చిట్టెం శెట్టి అంకారావు రూ.11,116 లకు కలశాన్ని వేలంలో పాడుకున్నారు. అర్చకులు వి.నాగసాయి కృష్ణశర్మ, సూర్య బలిజ సంఘం నిర్వాహకులు వీరికి లడ్డు కలశాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వినాయకుడికి అర్చకులు వి.నాగసాయి కృష్ణ శర్మ పూజలు నిర్వహించారు.

# సందడి వాతావరణంలో గణనాథుల నిమజ్జనాలు



**సింగరాయకొండ, సెప్టెంబర్ 1,ప్రభాతవార్త**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఐదు రోజులపాటు విశేష పూజలు అందుకున్న గణనాథులను సోమవారం నిమజ్జనానికి ఘనంగా తరలించారు.సింగరాయకొండ మండలంలోని పాత సింగరాయకొండ నరసింహనగర్లో ఆరు రోజులపాటు విశేష పూజలు అందుకున్న గణనాథుడిని కోలాటాలు, నృత్యాలతో సందడిగా నిమజ్జనం చేశారు.అదేవిధంగా కందుకూరు, కొండేపి, టంగుటూరు, పొన్నలూరు మండలాల నుండి కూడా గణనాథుల విగ్రహాలను బాణాసంచా కాలుస్తూ, డీజే సౌండ్స్, కోలాటాలు, నృత్యాలతో ఉత్సాహంగా పాకల సముద్రతీరానికి తీసుకువచ్చి నిమజ్జనాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పెద్దలు, మహిళలు, చిన్నారులు సముద్రస్నానాలు చేసి పండుగను ఆనందంగా జరుపుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.

# కారు, ద్విచక్రవాహనాలు ఢీ

- ఒకరికి తీవ్ర గాయాలు - మరో ఇరువురికి స్వల్పగాయాలు
- మెరుగైన వైద్యకోసం క్షతగాత్రులను ఒంగోలుకు తరలింపు

**అద్దంకి, సెప్టెంబరు 1 ప్రభాతవార్త**

అద్దంకి పట్టణంలో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు అయ్యాయి. అందిన వివరాలు ప్రకారం అన్నా క్యాంటిన్ సమీపంలోని ఓ ప్రవేటు వైద్యశాల వెళ్ళె జంక్షన్‌లో కారు, రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్నాయి. ఈ సంఘటనలో మొత్తం ముగ్గురికి గాయాలు అయ్యాయి. వీరిలో ఒకరికి తీవ్రగాయాలు కాగ, మరో ఇరువురికి కూడ గాయాలు అయ్యాయి. నామ్ హైవేనుండి వైద్యశాలకు వెళ్ళె మలుపులో ఈ ప్రమాదం జరిగింది. ఈ సంఘటనలో గాయపడిన ముగ్గురిని మెరుగైన వైద్యం కోసం ప్రవేటు అంబులెన్స్‌లో ఒంగోలుకు తరలించారు.

# టి డి పి మైనారిటీ యువకుల మధ్య ఘర్షణ

- పోలీస్ స్టేషన్‌కి చేరిన పంచాయితీ - సమన్వయం సర్దు బాటులో అధినాయకత్వం



**సింగరాయకొండ,సెప్టెంబర్ 1,ప్రభాతవార్త**

అధికార పార్టీకి చెందిన మైనారిటీ కార్యకర్తలు మధ్య మండల కేంద్రంలోని అడితి బజారు పట్టాభివారివీధి ఎదుట సోమవారం సాయంత్రం ఘర్షణ చోటుచేసుకుంది.స్థానికులు వివరాల మేరకు మండలంలోని సోమరాజు పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పకీర్ పాలెనికి చెందిన టి డి పి మైనారిటీ కార్యకర్తలు ఫాజల్,సుభాని, కరీముల్లా ఈ ముగ్గురి యువకులు మధ్య పార్టీ సంస్థాగత కార్యక్రమాల విషయంపై ఘర్షణ వాదోపవాదాలు చోటు చేసుకున్నాయి.ఈ వ్యవహారంలో మాట మాట పెరిగి ముగ్గురు ఒకరిపై ఒకరు దాడి ముష్టి గాయాలకు దారితీసింది. అక్కడ వాతావరణం వేడెక్కడం తో స్థానికులు పోలీసులుకు సమాచారం అందించారు. సంచారం అందుకున్న పోలీస్ లు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని ఇరువురును చెదరగొట్టి కొందరిని స్థానిక పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ ఘర్షణకు పార్టీకి కష్టపడిన వారిని పక్కన పెట్టి కనీసం పార్టీ కార్యక్రమాలు కూడా పిలవడం లేదని కరిముల్లా అనే మైనారిటీ కార్యకర్త ఆవేదన వ్యక్తం చేస్తూ ఘర్షణకు దిగినట్లు స్థానికులు తెలిపారు. ఈ సంఘటన పై మండల, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ఇరువర్గాల మైనారిటీ నాయకులు పోలీసు స్టేషన్ కి చేరుకున్నారు. ఇంతలో ఒక వర్గం బాధితుడు ఈ సంఘటనపై నియోజక వర్గానికి చెందిన రాష్ట్ర నాయకుల దృష్టికి తీసుకుపోయారు. స్థానిక నాయకులు సమన్వయంతో పోలీసులు ఇరువర్గాలతో మాట్లాడి సమస్యకు చెక్ పెట్టారు.

# సూపర్ సిక్స్ పథకాల అమలుపై ర్యాలీ



**సింగరాయకొండ, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసిన సందర్భంగా సోమవారం పట్టణంలో మహిళలు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు.స్థానిక రైల్వే రోడ్డు సెంటర్ నుండి కందుకూరు రోడ్ సెంటర్ వరకు ర్యాలీ చేపట్టారు.అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,బిజెపి ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటాలకు మహిళా మణులు చేతులు మీదుగా పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల కోసం స్త్రీ శక్తి పథకం ప్రవేశపెట్టి మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించడం ఎంతో ఆనందం గా ఉందని మహిళలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,మహిళలు పాల్గొన్నారు.

## ఎరువుల షాపును ఆకస్మిక తనిఖీ చేసిన ఎన్ఫోర్స్‌మెంట్ బృందం



**అర్ధవీడు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**

అర్ధవీడు మండలంలోని అర్ధవీడు గ్రామంలోగల ఎం మల్లిఖార్జున రావు ట్రేడర్స్‌లోని ఎరువుల షాపును ఎన్ఫోర్స్‌మెంట్ అధికారుల బృందం సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణంలోని యూరియా నిల్వలను, సంబంధిత పత్రాలను పరిశీలించి ఎటువంటి వ్యత్యాసాలు లేనట్లు గుర్తించారు. అనంతరం షాపు యజమానులకు యూరియా అత్యధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని షాపు యొక్క లైసెన్స్‌లను రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో తహశిల్దార్ నాగార్జున రెడ్డి, వ్యవసాయ అధికారి జి శివగంగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ ఎంపిడిఓ మురళి



**త్రిపురాంతకం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సూపర్ సిక్స్ హామీలలో భాగంగా 1వ తారీఖునే పెన్షన్ అనే కార్యక్రమాన్ని స్థానిక మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్‌లో సోమవారం నిర్వహించిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మండల ఇన్చార్జి ఎంపిడిఓ మురళి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల పరిధిలో ఉన్న వృద్ధులకు, వితంతువులకు,వికలాంగులకు పింఛన్ పంపిణీని ఆయన పరిశీలించారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు.

# విద్యారంగ పరిరక్షణ కోసం పోరాడాలి


- ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి పిలుపు



**త్రిపురాంతకం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**

త్రిపురాంతకం చేరుకున్న ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్రకు ఘన స్వాగతం పలికిన ప్రజా సంఘాల నాయకులు ఆగస్టు 28నుండి ప్రారంభమైన ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర విద్యారంగ పరిరక్షణకోసం హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని, హాస్టల్స్ లో మౌలిక వసతులు కల్పించాలని, ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని తదితర డిమాండ్లతో సాగుతున్న సైకిల్ యాత్ర సోమవారం ఎర్రగొండపాలెం నుండి బయలుదేరి మధ్యాహ్నం త్రిపురాంతకం చేరుకుంది. ఈ సైకిల్ యాత్రకు సిఐటియు మరియు ఇతర ప్రజా సంఘాలు ఘనంగా స్వాగతం పలికాయి. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి బి రఘురామ్ మాట్లాడుతూ జూనియర్ కళాశాల, హైస్కూల్‌లో విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్న అనంతరం పేద విద్యారులు చదివే సంక్షేమ హాస్టల్‌లో మౌలిక సదుపాయాల కోసం, వారి అభివృద్ధికోసం ఎస్ఎఫ్ఐ కృషిచేస్తుందని, వారి కృషిని అభినందించారు. ఈ యాత్రలో పాల్గొన్న నాయకులు సిహెచ్ వినోద్, వీరస్వామి, కె విజయ్, పాండురంగారావు, అరుణ్, గంగాంజి, ఆనంద్, అశోక్, ఇబ్రహీం, దాసు, సాయికుమార్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిఐటియు నాయకులు రాజరామయ్య జ్యోతి, చెన్నకేశవులు, సుబ్బారావు, మహంకాళి సారమ్మ, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుతేజం పురస్కారం అందుకున్న మన తెలుగింటి ఆడపడుచు షేక్ షకీలా



**గిద్దలూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**

ఐఎస్ఓ గుర్తింపు పొంది సాహిత్యంలో 36 ప్రపంచ రికార్డులు సాధించిన జాతీయ సాహిత్య, సంస్కృతిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేధిక వారు వ్యవహారిక భాష పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జన్మదినం సందర్భంగా తెలుగు భాష, తెలుగు వైభవం, తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు తనదైన శైలిలో కవితలు,రచనలు రాస్తూ భాషాభివృద్ధికి కృషిచేసిన ఎన్నోపురస్కారాలు అందుకున్న రైల్వే డిపార్ట్‌మెంట్‌లో కమర్షియల్ క్లర్క్‌గా వృత్తిని చేపట్టిన షేక్ షకీలాకు ఈ అరుదైన ఆత్మీయ సన్మానం తెలుగుతేజం పురస్కారం అందజేశారు. తన 18సంవత్సరాల వయసులో ప్రైవేట్ టీచర్‌గా పనిచేస్తూ మొదలుపెట్టిన కవితా లోకం ఇచ్చి సంవత్సరాలకుశ్రీశ్రీ కళావేదిక ద్వారా ప్రపంచానికి తెలియజేసినందుకుచాలా సంతోషంగా ఉంది అని అభినందించారు. వీరు ఈ అవార్డును పల్నాడు జిల్లా నర్సరావుపేట భువనచంద్ర టౌన్ హాలులో ఆదివారం జరిగిన కార్యక్రమంలో షేక్ షకీలాకు పూలమాల, శాలువా, మెమొంటో, సర్టిఫికేట్‌తో సన్మానించారు. ఈ అవార్డును తనకు కళావేదిక అంతర్జాతీయ ఛైర్మన్ డాక్టర్‌కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు, ప్రధాన అధ్యాపకురాలు ఈశ్వరి నాగభూషణం, ప్రధాన కార్యదర్శి పార్థసారధి, స్థానిక ఎమ్మెల్యే చదలవడా అరవిండ్ బాబు, జిల్లా మహిళా అధ్యక్షురాలు శాంతిభాయ్ అందజేశారు.

# ప్రజలకు సంక్షేమం అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే

- ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి



**గిద్దలూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**

సంక్షోభంలోనూ ప్రజలకు సంక్షేమాన్ని అందించిన ఘనత కూటమి ప్రభుత్వాని దేనని గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి ప్రజలకు వివరించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రతినెలా 1వ తేదీన నిర్వహిసునతన్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం గిద్దలూరు పట్టణంలోని నల్లబండ బజార్ 17,18 వార్డులలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డిఇంటింటికి తిరిగి లబ్దిదారులకు పింఛన్లు అందించారు.గత 5ఏళ్ళు జగన్‌మోహన్ రెడ్డి పింఛన్‌దారులను దారుణంగా మోసం చేశారని రూ.1000లు పెంచేందుకు జగన్‌రెడ్డికి నాలుగేళ్లు పట్టిందని అన్నారు. కార్యక్రమంలో గిద్దలూరు మున్సిపల్ ఛైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, మార్కెట్ యార్డ్‌ఛైర్మన్ బైలడుగు బాలయ్య, మున్సిపల్ కమీషనర్ ఈవి రమణబాబు,పట్టణ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

8_8.qxd 9/2/2025 1:20 AM Page 1



## గణేష్ లడ్డూ వేలంలో రాచపూటి వెంకటేశ్వర్లు విజయం

**కనిగిరి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**



కనిగిరి పట్టణంలోని ఉప్పు రోడ్డు వినాయక మండపం వద్ద ఆదివారం రాత్రి గణేష్ లడ్డూ వేలం పాట ఘనంగా జరిగింది. ఈ వేలంలో రాచపూటి వెంకటేశ్వర్లు విజేతగా నిలిచారు. అనంతరం గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు లడ్డును వెంకటేశ్వర్లు - వెంకటలక్ష్మమ్మ దంపతులకు, కుమారులు రాచపూటి సురేష్, సునీల్,ప్రవీణ్‌కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వినాయకుడి కటాక్షంతో వారి కుటుంబంపై ఎల్లప్పుడూ సిరిసంపదలు కురవాలనినిర్వాహకులు ఆకాంక్షించారు.కార్యక్రమంలో నాదెండ్లనరసింహారావు, తాళ్లూరి ఆదినారాయణ, ఐతా శ్రీను, కంచర్ల శ్రీను, పైడిమర్రి బాజీ, కంచర్ల సుబ్బయ్య, రాచర్ల సురేష్, బచ్చు వెంగళరావు, గోనుగుంట్ల రాము తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ 16వ వర్ధంతిని ఘనంగా జరపాలని దద్దాల పిలుపు

**కనిగిరి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, సంక్షేమ సారధి, జలయజ్ఞ ప్రదాత, రైతు బాంధవుడు మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి వేడుకలు మంగళవారంఘనంగా జరపాలని కనిగిరి వైసీపీఇన్‌ఛార్జీ దద్దాల నారాయణయాదవ్ సోమవారం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వైఎస్సార్ ప్రజల కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని ఆయన పేర్కొన్నారు. వాడవాడలా నివాళి కార్యక్రమాలు,సేవా కార్యక్రమాలు నిర్వహించి మహానేతకు ఘనంగా నివాళులర్పించాలని పార్టీ కార్యకర్తలు ముందుండాలని దద్దాల సూచించారు.

## తాళ్లూరులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన టీడీపీ నాయకులు

**కనిగిరి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**



కనిగిరి మండలం తాళ్లూరు పంచాయతీలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ నసింహారెడ్డి సూచన మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు లబ్దిదారులకు పెన్షన్లు అందజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో రాష్ట్ర అభివృద్ధితో పాటు ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చొరువతో కనిగిరి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు బజాజ్ ఓబుల్‌రెడ్డి, బాల కోటేశ్వరరావు, సంగన దశరథ, సంగన రామిరెడ్డి, బడుగు రవణయ్య తదితరులు పాల్గొన్నారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమం సాఫల్యవంతంగా కొనసాగి లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేశారు.

## కనిగిరి స్నేహహస్తం ట్రస్టు నుంచి ఉచిత భోజన వసతి

**కనిగిరి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**



కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం స్నేహహస్తం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ సేవ ద్వారా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో పాటు వారి బంధువులు, నిరాశ్రయులు, మతిస్థిమితం లేని వృద్దులకు కూడా ఆహారం అందజేశారు. ట్రస్టుఅధ్యక్షులు సుధీర్‌బాబు మాట్లాడుతూ ప్రతి సోమవారం గర్భిణీ స్త్రీలు, డయాలసిస్ చేయించుకునే కిడ్నీ వ్యాధిగ్రస్తులు,అలాగే పేద ప్రజలకు మావంతు సేవ అందిస్తాం,ఆకలితో ఉన్న వారికి ఆహారం ఇవ్వడం మా బాధ్యతగా భావిస్తున్నాం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది శంకర్,స్నేహహస్తం సభ్యులు మీరా మొహిద్దిన్,మోహన్‌కుమార్,మెర్లిన్,మహమ్మద్‌గౌస్ తదితరులు పాల్గొన్నారు.ఆసుపత్రి వాతావరణంలో భోజన వసతి సమర్ధవంతంగా జరిగేలా ట్రస్టుసభ్యులు ఏర్పాట్లు చేశారు.

## ఎన్టీఆర్ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న హాజీ గౌస్


**పామూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**



పామూరు 268 బూత్‌లో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో షేక్ హాజీ గౌస్ పాల్గొని వితంతువులు, వృద్దులకు రూ.4వేలు,వికలాంగులకు రూ.6వేలు,శాశ్వత వికలాంగులకు రూ.15వేలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకటో తేదీన ఉదయాన్నే పింఛన్లు అందిస్తున్న కూటమి ప్రభుత్వం పట్ల లబ్దిదారులు అమితమైన సంతోషం తెలియస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ టౌన్ అధ్యక్షులు షేక్ అమీర్‌బాబు,సీనియర్ నాయకులు కోడిగుంపల నాయబ్ రసూల్,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం బిజెపి సిగ్గుమాలిన చర్య

**ప్రభాతవార్త, ఒంగోలు**



ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బి.ఆర్ గౌస్ ఈరోజు ఉదయం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ వద్ద లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత అయినటువంటి రాహుల్ గాంధీ గారి దిష్టిబొమ్మ దహనం చేయడాన్ని ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బి ఆర్ గౌస్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా గౌస్ మాట్లాడుతూ గడిచిన 11 సంవత్సరాలలోదొడ్డిదారిన మూడుసార్లు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన బిజెపి ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి, నేటి వరకు కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం రాజ్యాంగంపై ప్రతిరోజు ముప్పేట దాడి చేస్తుందని రాజ్యాంగ సంస్థలను అవహేళన చేసే విధంగా వాటిని నిర్వీర్యం చేస్తుందని, భారతదేశంలో ప్రజలు తీవ్ర అసహనానికి గురవుతున్నారని, నిరుద్యోగం దారుణంగా పెరిగిపోయిందని, పరిశ్రమలు దివాళా తీసాయని, మహిళలపై అగ్రిత్యాలు పెరిగిపోయాయని, కార్మికులు, కర్షకులు రోడ్డున పడ్డారని, రాష్ట్రానికి ఇవ్వాల్సిన ప్రత్యేక హోదా ఇవ్వకపోగా నిధుల విషయంలో మొండి చేయి చూపించిందని గౌస్ ఆరోపించారు. గెలిచే దమ్ము లేక భారత దేశ సగటు మనిషి ప్రజాస్వామ్య ఆయుధమైనటువంటి ఓటును దొంగిలించి గద్దెను ఎక్కి కూర్చుని, ఈ విషయమై ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే, ఈరోజు ప్రతిపక్షాలపై బురద చల్లడం భారతీయ జనతా పార్టీకే చెల్లిందని,ఈ విషయాలన్నీ కప్పిపుచ్చుకోవడానికి ప్రతిపక్ష నాయకుల దిష్టిబొమ్మలు తగలబెట్టడం, వారిని విమర్శించడం లాంటివి చేసి ప్రజల దృష్టి మరలించడానికి భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రయత్నిస్తున్నారని, వారు చేసే ప్రతి దుశ్చర్య ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే అతి కొద్ది రోజుల్లో భారతీయ జనతా పార్టీ నాయకులు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని, ఈ చర్య పై పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి కారకులైన భారతీయ జనతా పార్టీ కార్యకర్తలను వెంటనే అరెస్టు చేయాలని లేని పక్షంలో చర్యకు ప్రతి చర్య కచ్చితంగా ఉంటుందని హెచ్చరించారు.

## 16న పిఅండ్‌టి ఎంప్లాయిస్ కోపరేటివ్ గృహనిర్మాణ సంఘం సమావేశం

**ప్రభాతవార్త, ఒంగోలు**

ప్రకాశం జిల్లా ఒంగోలులోని పిఅండ్‌టి ఎంప్లాయిస్ కోపరేటివ్ గృహనిర్మాణ సంఘం జె.673 మహాజన సభను ఈనెల 16వ తేదీన సత్యనారాయణపురం సంఘం ఆఫీసులో నిర్వహించనున్నట్లు సంఘ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం మేనేజింగ్ కమిటీ ఛైర్మన్ సాదినేని రంగారావు అధ్యక్షతన జరుగుతుందని తెలిపారు.కావున సంఘ సభ్యులు ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరై కాలనీ డెవలప్‌మెంట్, 2024-2025 వార్షిక బడ్జెట్ ఆమోదం, కాలనీకి సంబంధించిన పలు అంశాలను చర్చించి తగు నిర్ణయాలను తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సంఘం సభ్యులు సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని సంఘసభ్యులు కోరారు.

## జార్జ్ ఫార్మసీ కళాశాలలో అంతర్జాతీయ వెబినార్ ఫ్లయర్ ఆవిష్కరణ

**మార్కాపురం రూరల్, సెప్టెంబర్ 1 ,ప్రభాతవార్త**



పట్టణంలోని జార్జ్ ఫార్మసీ కళాశాలలో సోమవారం "క్వాలిటీ అండ్ సేఫ్టీ ఇన్ హెల్త్‌కేర్ అనే అంశంపై సెప్టెంబర్ 2న జరగబోయే అంతర్జాతీయ వెబినార్‌కు సంబంధించిన ఫ్లయర్‌ను కళాశాల ప్రిన్సిపాల్ డా.డి ప్రసన్న కుమార్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డా.ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ ఆరోగ్య రంగంలో నాణ్యత, భద్రత అనేవి అత్యంత కీలకమైన అంశాలు, విద్యార్థులకు తరహా కార్యక్రమాల ద్వారా విశాలమైన జ్ఞానం, అవగాహన పొందుతారు. అంతర్జాతీయ నిపుణుల సూచనలు, భవిష్యత్ ఆరోగ్య రంగ అభివృద్ధిపై దోహదపడతాయని అని తెలిపారు. ఫ్లయర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కో-కన్వీనర్లు డా.వైనుసిత, డా.కె.అశోక్‌బాబు,కోఆర్డినేటర్లు డా.ఆర్. అనూష, ఏడిప్పి, ఆఫీస్ అడ్మినిస్ట్రేటర్ కె కృపాల్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఎనిమిదో వార్డులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

**కనిగిరి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**





కనిగిరి పట్టణ మున్సిపాలిటీ ఎనిమిదో వార్డులో సోమవారం తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా స్థానిక అధికారులతో కలిసి ప్రజలకు పంపిణీఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జీ షేక్ రెహమాన్, ఎనిమిదో వార్డు అధ్యక్షురాలు రీటా ఫయాజ్, యూనిట్ ఇన్‌ఛార్జీ షేక్ మస్తాన్‌బాబు, బూత్ ఇన్‌ఛార్జి షేక్ అఖిల్, షేక్ తాజా, కార్యకర్త లైబ్రరీ మస్తాన్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పథకం పేదల కోసం టీడీపీ పార్టీ ప్రవేశపెట్టిన గొప్ప సంక్షేమ పథకం అని గుర్తు చేశారు. ప్రతి అర్హుడికి పింఛన్ చేరేలా కృషి చేస్తామని, అవసరమైతే సమస్యలను పై స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. స్థానిక ప్రజలు పింఛన్లు అందుకోవడంతో ఆనందం వ్యక్తం చేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నాయకులు, అధికారులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## సెయింట్ ఆన్స్‌లో ప్రారంభమైన ప్రామ్ట్ ఇంజనీరింగ్‌పై వర్క్‌షాపు

**వేటపాలెం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**



సెయింట్ ఆన్స్ కాలేజీ ఆఫ్ ఇంజనీఇంగ్ అండ్ టెక్నాలజీ, చీరాలలో ప్రాంప్ట్ ఇంజనీరింగ్‌పై 3 రోజుల వర్క్ షాపును ప్రారంభించారని కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలోని సీఎస్ఈ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్ విభాగం వారి ఆధ్వర్యంలో ఈనెల 1వ తేదీ నుండి 3వ తేదీ వరకు బీటెక్ చదువుతున్న విద్యార్థులకు ప్రాంప్ట్ ఇంజనీరింగ్‌పై వర్క్ షాపును నిర్వహిస్తున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.జగదీష్ బాబు తెలిపారు. ఈ వర్క్ షాపును డి.సాయి సతీష్, సీఈఓ ఇండియన్ సర్వర్స్, ప్రెసిడెంట్, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు విభాగాధిపతి డాక్టర్ సి.హరికిషన్ తెలిపారు. ఈ వర్క్ షాపు లో ప్రామ్ట్ ఇంజనీరింగ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించి వాటిపై ప్రయోగాలను నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సీఎస్‌రావు, డైరక్టర్ మాట్లాడుతూ ప్రామ్ట్ ఇంజనీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంటిజిలెన్స్ ఎంతో ప్రాముఖ్యత వహిస్తుందని, విద్యార్థులు దీనిపై దృష్టి పెట్టినట్లయితే విద్యార్థులు ఉన్నత ఉద్యోగావకాశాలు పొందవచ్చునని తెలిపారు.

## రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలలో పందిళ్ళపల్లి విద్యార్థుల ప్రతిభ

**వేటపాలెం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**



ఆగష్టు 29,30వ తేదీల్లో భీమవరం వెస్ట్‌బెర్రీ స్కూల్‌లో నిర్వహించిన 11వ రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలలో పందిళ్ళపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి ఎం.యతిన్ కార్తికేయ ఫాయిల్ విభాగంలో తృతీయ స్థానం సాధించి కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నాడు.ఈ విజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు తలమల దీప్తి,వ్యాయామ ఉపాధ్యాయులు కర్ణ నాగేశ్వరరావు, తోట వెంకటేశ్వర్లు,సిబ్బంది బుద్ధిమోహన్‌రావు,లలితాపరమేశ్వరి, శ్రీనివాస రావు,భవానీదేవి,సూర్యనారాయణ,బ్రహ్మయ్య, ప్రసన్నాంజనేయులు, రాజా తదితరులు అభినందనలు తెలిపారు. సహ విద్యార్థులు కూడా కార్తికేయ్ ప్రతిభను కొనియాడారు.

## అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

**చిన్నగంజాం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**



చిన్నగంజాం తహసీల్దార్ వారి కార్యాలయంలో వీఆర్వోలు, సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేయడమైంది. సదరు సమావేశంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో గౌరవ మంత్రులు, జిల్లా కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారి నుండి తహసీల్దార్ కార్యాలయం వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి అర్జీ దారుల సమస్యలు ఓర్పుతో ఓపికగా, శ్రద్ధగా విని వారికి మన పరిధిలో చేయాల్సిన పనులను చేయగలమో లేదో అలాగే పై అధికారులకు పంపి పరిష్కారం చేయబడునో లేదో వివరంగా వినయంగా అర్జీ దారులకు అర్థం అయ్యే భాషలో తప్పనిసరిగా విసుక్కోకుండా చెప్పాలని అలాగే చిన్నగంజాం, పెద్దగంజాం గ్రామంలో ఎఫ్ పీఓఎల్ఆర్ త్వరగా పూర్తి చేయాలని సూమోటో క్యాస్ట్, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం ఇతర రెవెన్యూ సర్వీసులు అన్నీ మీ సేవ, గ్రామ వార్డు సచివాలయంలో వచ్చు అర్జీలు నీటి తీరువా వసూళ్లు చేయాలని, ఎక్కడా నిర్లక్ష్యం లేకుండా సక్రమంగా పని చేసి ప్రజలకు ప్రభుత్వానికి జవాబు దారీగా ఉండాలని తెలియజేయడం జరిగింది.

## బి.ఆర్క్‌కు కొనసాగుతున్న అభినందనల వెల్లువ









**అద్దంకి , సెప్టెంబరు 1 ప్రభాతవార్త**

అద్దంకి ఎజిపిగా నియమితులైన బత్తుల రామకోటయ్యకు అభినందనల వెల్లువ కొనసాగుతూనే వుంది. గత వారం రోజులుగా ఆయన నియామక జరిగినప్పటి నుండి బిఆర్క్‌ను ఇటు పార్టీశ్రేణులు,బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు ఆయన నివాసంలో కలిసి దుశ్శాలువాలతో సత్కరించి,బొకేలు, పూలమాలలతో అభినందించి శుభాకాంక్షలు తెలియ జేస్తున్నారు. ఈ విధంగా అభినందనలు తెలియజేస్తున్న వారిలో అద్దంకి నియోజకవర్గ పరిధిలోనే కాక, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లోని పలుజిల్లాల నుండి ఆయన శ్రేయోభిలాషులు, జర్నలిస్టులు,అధికారులు, తదితరులు వున్నారు.

## అనమనమూరులో గణేష్ లడ్డు వేలం

### - 52 వేలకు పాడిన జంపు అఖిలే, సుధీర్‌లు

**కొరిశపాడు , సెప్టెంబరు 1 ప్రభాతవార్త**



వినాయక చవితి సందర్భంగా మండలంలోని అనమనమూరు గ్రామంలో గణేష్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలను నిర్వహించారు. సోమవారం గణేష్ నిమజ్జన సందర్భంగా స్వామి వద్ద ఏర్పాటు చేసి ప్రసాద లడ్డు వేలం పాట నిర్వహించారు. ఈ లడ్డును గ్రామానికి చెందిన జంపు అఖిలేష్ యాదవ్, రుద్ర సుధీర్ యాదవ్‌లు అత్యధికంగా 52వేలకు పాడి స్వామి వారి లడ్డును దక్కించుకున్నారు.

## దర్శిలో సీఐటీయు ప్రకాశం జిల్లా 13వ మహాసభలను జయప్రదం చేయండి

### - ఈ నెల 7,8,9వ తేదీల్లో జరిగే మహాసభలను జయప్రదం చేయండి

### - జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ పిలుపు

**దర్శి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**




ఉద్యోగ, కార్మిక సమస్యలపై నిరంతరం పోరాడే సీఐటీయు ప్రకాశం జిల్లా 13వ మహాసభలు దర్శి పట్టణంలో 2025 నవంబర్ 7,8,9వ తేదీల్లో జరుగుతున్నాయని సీఐటీయు జిల్లా కార్యదర్శి ఎం.రమేష్ తెలిపారు. దర్శిసుందరయ్య భవనంలో ముండ్లమూరు మండల నాయకులు వెల్లంపల్లి ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక సరళీకరణ ప్రైవేటీకరణ విధానాలను మోడీ ప్రభుత్వం మరింత వేగవంతం చేసిందన్నారు. సీఐటీయు ఉపాధ్యక్షులు జీవీ కొండారెడ్డి, సీఐటీయు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో దర్శి,దొనకొండ,తాళ్లూరు,కురిచేడు, ముండ్లమూరు, మండలనాయకులు తాండవ రంగారావు, చిరుపల్లి అంజయ్య, బోడపాటి హనుమంతరావు, ఆర్.రామకోటిరెడ్డి, ఉప్పు నారాయణ, షేక్ కాలే భాషా, గర్నెపూడి జాన్ సామ్యేల్, డీవైఎఫ్ఐ నాయకులు కేవీ పిచ్చయ్య, రైతు సంఘం నాయకులు సందు వెంకటేశ్వరరావు, పంటా ఏడుకొండలు, జి.వెంకటేశ్వర్లు, మీరావలి, రాజా రమేష్, కోలా కిరణ్ కుమార్, మహిళా నాయకులు తాండవ లక్ష్మి పాల్గొన్నారు.

## ఇత్తడి చిన్నయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మున్సిపాలిటీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య

**దర్శి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**



దర్శి మున్సిపాలిటీలోని క్రిస్టియన్‌పాలెం నందు సోమవారం ఉదయం అనారోగ్యంతో మరణించిన ఇత్తడి చిన్నయ్య పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన దర్శి నగర పంచాయతీచైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య.ఈ సందర్భంగా మృతి చెందిన కుటుంబానికి అండగా ఉంటామని ఆయన ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గర్నెపూడి స్టీవెన్, పట్టణ పార్టీ అధ్యక్షులు పుల్లలచెరువు చిన్న, కౌన్సిలర్ ఇత్తడి దినకర్, బత్తుల శ్రీనాత్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయురాలు శారదకు సన్మానం

**ముండ్లమూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన ముండ్లమూరులో ఎంపీపీఎస్ హెచ్‌డబ్ల్యూ ప్రాథమిక పాఠశాలలో 5 సంవత్సరాలు పని చేసి విద్యార్థులకు ఉత్తమ విద్యాభ్యాంస చేసిన ప్రధానోపాధ్యాయురాలు కే.శారదను ఘనంగా సత్కరించి బి.పూర్ణచంద్రర రావు, హెచ్ఎం లలిత్‌కిరణ్, మంజుల వావాణి, నాగమణి, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు. గతంలో ఇదే స్కూల్లో 9సంవత్సరాలు పని చేశారు. 14సంవత్సరాలు ఒకే స్కూల్లో చేసి అనేక మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది గ్రామస్తుల మన్ననలను పొందారన్నారు.

## రూ.123000 లడ్డుపాటపాడిన ముల్లంగి దుగ్గిరెడ్డి బ్రదర్స్

**దర్శి, సెప్టెండర్ 1, ప్రభాతవార్త**



దర్శి పొదిలి రోడ్డులోని గాంధీ నగర్ యూత్ ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం దగ్గర ఐదు రోజుల పాటు పూజా కార్యక్రమాలు నిర్వహించి లడ్డు వేలం పాట నిర్వహించగా ఈ లడ్డు వేలం పాటలో ముల్లంగి దుగ్గిరెడ్డి బ్రదర్స్ రూ.1,23000లకు పాటని దక్కించుకున్న దుగ్గిరెడ్డి, ముల్లంగి బ్రదర్స్ ఈ కార్యక్రమంలో వైసీపీ విద్యార్థి విభాగం జోనల్ ప్రెసిడెంట్ దుగ్గిరెడ్డి నారాయణరెడ్డి, కుందురు నరసింహారెడ్డి, తూము వెంకటరెడ్డి, కందుల శివకోటిరెడ్డి, తూము శివారెడ్డి, జింకల విష్ణు, వీరంరెడ్డి విష్ణు, కమిటీ వారు పాల్గొన్నారు.

## జంగంవారిపల్లెలో కలశం, లడ్డు, హుండీ రూ.6.05 లక్షలు

**సీఎస్‌పురం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**





మండలంలోని జంగంవారిపల్లిలో వినాయక చవితి వేడుకలు 5రోజుల పాటు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు అనంతరం వినాయకనిమజ్జన కార్యక్రమం భజంత్రీల మేళతాళాలనడుమ, బాణసంచా కాల్చుతూ వినాయక మూర్తికి ఉత్సవం నిర్వహించి అనంతరం నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కలశం,లడ్డు, హుండీల వేలం పాటలో కలశాలన్ని కత్తులపల్లె గోపిరెడ్డి రూ.3.50లక్షలకు, అడ్డును వీరంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి రూ.2.15 లక్షలకు, హుండీని, వీరంరెడ్డి జనార్ధన్‌రెడ్డి రూ.40వేలకు వేలంలో దక్కించుకున్నారు. ఈ సందర్భంగా వారిని విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి కలశం, లడ్డు, హుండీని అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.


## నారాయణస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.11.42 లక్షలు

**సీఎస్‌పురం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**

ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణస్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం నారాయణ స్వామి ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమం బైరవకోన ఆలయ ఈవో డి.వంశీకృష్ణారెడ్డి పర్యవేక్షణలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ, ఈవో శ్రీగిరిరాజు నరసింహబాబు సమక్షంలో హుండీ లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. హుండీ కానుకలు 2025 జూన్ నెల 2వ తేదీ నుండి 31వ తేదీ ఆగష్టు 2025 వరకు సంబందించి 2 నెలలా 29 రోజుల వ్యవధికి లెక్కింపు నిర్వహించినట్లు తెలిపారు. ప్రధాన హుండీల ద్వారా రూ.10,82,065, అన్నదానం హుండీల ద్వారా రూ.60,745 కాగా మొత్తం రూ.11,42,810 ఆదాయం వచ్చినట్లు ఈవో, చైర్మన్‌లు తెలిపారు. లెక్కింపు కార్యాలయంలో అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధ్యతగా విధులను నిర్వర్తించాలి

**తాళ్లూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**



సచివాలయం సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వర్తించాలని ఎంపీడీవో సానికొమ్ము సత్యం సూచించారు. మండలంలోని మాధవరం గ్రామ సచివాలయాన్ని సోమవారం ఆయన తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి నిర్ణీత సమయానికి ఎంత మంది హాజరయ్యారనే విషయాన్ని తెలుసుకున్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహారిస్తే ఖచ్చితంగా చర్యలు ఉంటాయని సిబ్బందిని హెచ్చరించారు. గ్రామాల్లో జరుగుతున్న వివిధ సర్వేలను సకాలంలో ప్రభుత్వ సూచనల అనుగుణంగా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం విఠలాపురంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్‌లు పంపిణీ

**టంగుటూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**



టంగుటూరు మండలం ఎం.నిడమానూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ లో భాగంగా ఇటీవల వికలాంగుల నకిలీ పెన్షన్‌లు తొలగించడం జరిగింది. దానిలో భాగంగా అంగవైకల్యం విషయంలో డాక్టర్‌లు ఇచ్చిన తప్పుడు రిపోర్టుల వలన పర్సెంటేజ్ తక్కువ చూపించడం వలన కొంత మంది అర్హులకు కూడా పెన్షన్ పోయిన లిస్టులో పేర్లు రావడం జరిగింది. ఈ విషయం గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, ఏపీ మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యలు ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి వివరించడం జరిగింది. సోమవారం యధివిధిగా వారికి పెన్షన్‌లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షులు కాకుమాని శ్రీకాంత్, ఐటీడీపీ నాయకులు కాకుమాని శ్రీనివాస్, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పిడుగురాళ్ల సురేష్, మండలం టీడీపీ కార్యదర్శి తాటికొండ సాయి, టీడీపీ ప్రధాన కార్యదర్శి పేరాబత్తిన రంగారావు, టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి అన్నపురెడ్డి కనకరాజు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్వో ప్లాంట్ బహుకరణ

**దర్శి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తూర్పు చౌటపాలెం విద్యార్థినీ, విద్యార్థులకు తాగునీరు సరిగా లేకఇబ్బంది పడుటనుగమనించిన ప్రధానోపాధ్యాయులు నీతమ్మ గ్రామస్తులైన పాపసాని ఆదిరెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా వారు వెంటనే స్పందించి సుమారుగా 80 వేల రూపాయలు విలువ కలిగిన వాటర్ ప్లాంట్‌ను పాపసాని నాగిరెడ్డి, బిజ్జం రవిచంద్రారెడ్డి,కొడెమల చిన్నసుబ్బారెడ్డి,మారం బాలవెంకారెడ్డి,దాసరిబాలకోటయ్య ,బొల్లినేని చంద్రబాబు, పాపసాని అశోక్‌రెడ్డి, తోకల అచ్చయ్య, అప్పికట్ల చంగల్‌రాయుడు తదితర దాతల సహాయంతోఏర్పాటు చేసిన ఈ రోజు ప్రారంభించడమైంది. పైకార్యక్రమంలో దాతలు, ప్రధానోపాధ్యాయురాలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

02-9Pg5 9th_02-9Pg5.qxd 9/1/2025 10:29 PM Page 1



# యుద్ధానికి సత్వరముగింపే పరిష్కారం!

## రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ప్రధాని మోడీ చిట్‌చాట్



**తియాంజిన్, సెప్టెంబరు 1:** ఉక్రెయిన్ సంక్షోభంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ తన వైఖరిని మరోసారి ప్రపంచ వేదికపై స్పష్టం చేశారు. యుద్ధానికి త్వరగా ముగింపు పలికి, శాంతిని పునరుద్ధరించాలని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో అన్నారు. చైనాలోని తియాంజిన్‌లో జరుగుతున్న షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) సదస్సు సందర్భంగా సోమవారం ఇరువురు నేతలు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ భేటీలో ప్రధాని మోదీ మాట్లాడుతూ, ఉక్రెయిన్ సంక్షోభ పరిష్కారానికి ఇటీవల జరుగుతున్న ప్రయత్నాలను మేం స్వాగతిస్తున్నాం. ఇందులో భాగస్వాములైన అన్ని పక్షాలు నిర్మాణాత్మకంగా ముందుకు సాగుతాయని ఆశిస్తున్నాం. ఈ ఘర్షణను వీలైనంత త్వరగా ముగించి, ప్రాంతీయంగా శాంతి, స్థిరత్వాన్ని నెలకొల్పే మార్గాలను మనం కనుగొనాలి. ఇది యావత్ మానవాళి పిలుపుఅని స్పష్టం చేశారు. మోదీ వ్యాఖ్యలకు పుతిన్ కూడా సానుకూలంగా స్పందించారు. ఎస్‌సీఓ సదస్సులో తన ప్రసంగం సందర్భంగా, ఉక్రెయిన్ సంక్షోభ పరిష్కారంలో భారత్, చైనా వంటి వ్యూహాత్మక భాగస్వాములు అందిస్తున్న సహకారాన్ని తాము ఎంతగానో గౌరవిస్తున్నామని పుతిన్ పేర్కొన్నారు. గత నెలలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో కుదిరిన అవగాహనలు ఉక్రెయిన్‌లో శాంతికి మార్గం సుగమం చేశాయని ఆయన ప్రస్తావించారు. ఈ భేటీ తర్వాత ప్రధాని మోదీ స్పందిస్తూ, పుతిన్‌తో సమావేశం అద్భుతంగా జరిగిందని తెలిపారు. వాణిజ్యం, ఎరువులు, అంతరిక్షం, భద్రత, సాంస్కృతిక రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడంపై చర్చించామని వెల్లడించారు. ఉక్రెయిన్ సంక్షోభానికి శాంతియుత పరిష్కారంతో సహా ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై మేం అభిప్రాయాలు పంచుకున్నాం. మన ప్రత్యేక, విశేషాధికార వ్యూహాత్మక భాగస్వామ్యం ప్రాంతీయ, ప్రపంచ స్థిరత్వానికి కీలక స్తంభంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, ఎస్‌సీఓ సదస్సు కోసం చైనాకు వచ్చిన వెంటనే శనివారం ప్రధాని మోదీకి ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ ఫోన్ చేయడం గమనార్హం. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, యూరప్ నేతలతో వాషింగ్టన్‌లో జరిగిన చర్చల వివరాలను జెలెన్‌స్కీ ప్రధానికి వివరించారు. ఈ సంక్షోభ పరిష్కారానికి అవసరమైన ప్రయత్నాలు చేసేందుకు భారత్ సిద్ధంగా ఉందని, ఎస్‌సీఓ సదస్సు వేదికగా రష్యాకు సరైన సంకేతాలు పంపుతామని మోదీ ఆయనకు హామీ ఇచ్చినట్లు తెలిసింది.

## షాంఘై సదస్సులో పాక్ పిఎంను పట్టించుకోని మోడీ



**తియాంజిన్, సెప్టెంబరు 1:** చైనాలోని తియాన్‌జిన్ వేదికగా షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ) 25వ శిఖరాగ్ర సదస్సు సోమవారం ప్రారంభమైంది. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ అధ్యక్షతన జరుగుతున్న ఈ సదస్సుకు భారత ప్రధాని నరేంద్ర మోడీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సహా వివిధ దేశాధినేతలు హాజరయ్యారు. ప్రధాని మోడీ రష్యా అధ్యక్షుడు పుతిన్, జిన్‌పింగ్ షేక్‌హ్యాండ్ ఇచ్చి ఆలింగనం చేసుకుంటూ సరదాగా మాట్లాడుకుంటూ చిరునవ్వులు చిందిస్తున్న దృశ్యాలు అందరినీ ఆకర్షించాయి. కాగా ఆపరేషన్ సిందూర్ తర్వాత మొదటిసారిగా షాంఘై సదస్సులో భారత్, పాక్ ప్రధానులు ఎదురుపడిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అందులో ప్రధాని నరేంద్రమోడీ, పుతిన్ కలిసి వెళ్తుండగా పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అక్కడే నిల్చున్నప్పటికీ మోడీ ఆయనను పట్టించుకోకుండా, పలకరించకుండా వెళ్లిపోయిన దృశ్యాలు కనిపిస్తున్నాయి. మరో సందర్భంలో పుతిన్ అక్కడి నేతలను పలకరిస్తున్న సమయంలో పాక్ ప్రధాని అక్కడున్న వారిని దాటుకొని పుతిన్‌కు షేక్‌హ్యాండ్ ఇవ్వడానికి ప్రయత్నిస్తున్న దృశ్యాలు వైరల్‌గా మారాయి.

## రూటు మార్చిన అమెరికా..భారత్‌పై ప్రశంసల వర్షం

**తియాంజిన్, సెప్టెంబరు 1:** షాంఘై సహకార సదస్సు (ఎస్‌సీవో) వేదికగా ఆసక్తికర రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. భారత ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ల ద్వైపాక్షిక సమావేశానికి కొద్ది నిమిషాల ముందు, భారత్ పట్ల అమెరికా తన వైఖరిని మార్చుకుంది. ఇప్పటివరకు భారత్‌పై విమర్శలు గుప్పించిన ట్రంప్ యంత్రాంగం నుంచి అనూహ్యంగా ప్రశంసలు వెల్లువెత్తడం అంతర్జాతీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, భారత్‌తో తమ బంధం అత్యంత పటిష్టంగా ఉందని సోషల్ మీడియా వేదికలో పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య వ్యాపారం, రక్షణ, సృజనాత్మకత వంటి అనేక రంగాల్లో సహకారం అద్భుతంగా ముందుకు సాగుతోందని ఆయన కొనియాడారు. 21వ శతాబ్దంలో భారత్ అమెరికా సంబంధాలు సరికొత్త శిఖరాలను అధిరోహిస్తున్నాయి. ఇరు దేశాల ప్రజల మధ్య ఉన్న స్నేహమే మా బంధానికి పునాది అని రూబియో తన పోస్టులో వివరించారు. అయితే, రూబియో ఈ ప్రశంసలు గుప్పించడానికి కొన్ని గంటల ముందే ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో నుంచి భారత్‌పై తీవ్రమైన ఆరోపణలు రావడం గమనార్హం. ఉక్రెయిన్ యుద్ధానికి భారత్ కారణమంటూ ఆయన అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో అమెరికా ప్రభుత్వం నుంచి భిన్న స్వరాలు వినిపించడం గందరగోళానికి తావిచ్చింది. మరోవైపు, ట్రంప్ విధించిన వాణిజ్య సుంకాలు చట్టవిరుద్ధమంటూ అమెరికా ఫెడరల్ అప్పీల్స్ కోర్టు తాజాగా తీర్పు ఇవ్వడం కూడా ట్రంప్ ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారింది. ఈ ప్రతికూల పరిణామాల నేపథ్యంలో, నష్ట నివారణ చర్యల్లో భాగంగానే రూబియో ఈ ప్రకటన చేసి ఉండవచ్చని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఎస్‌సీవో వేదికపై భారత్, రష్యా, చైనా వంటి దేశాలు ఒకే చోట చేరడం కూడా అమెరికా వ్యూహాత్మక మార్పునకు కారణమై ఉండొచ్చని వారు భావిస్తున్నారు.

# రూ.7 కోట్ల హాంగ్‌కీ కారులో చక్కర్లు కొట్టిన మోడీ



**బీజింగ్, సెప్టెంబరు 1:** ప్రధాని మోదీ చైనాలో రెండు రోజుల పర్యటనలో ఉన్న ప్రధానిమోడీ చైనా దేశాధ్యక్షుడు జీ జిన్‌పింగ్ వినియోగించే అత్యంత విలాసవంతమైన కారులో చక్కర్లు కొట్టారు. హాంగ్‌కీ ఎల్5 లిమినోసిన్ కారులో మోదీ ప్రయాణించారు. షాంఘై సహకార సంస్థ సమావేశాల్లో పాల్గొంటున్న ఆయన ఈ కారును వినియోగించారు. మోదీ పర్యటించిన హాంగ్‌కీ ఎల్5 మోడల్ కారునే చైనా దేశాధ్యక్షుడు జీ జిన్‌పింగ్ కూడా వాడుతున్నారు. చైనీస్ టాప్ నేతలతో పాటు ప్రముఖ విదేశీ నేతలకు మాత్రమే ఈ కారును వినియోగిస్తుంటారు. 2019లో ఇండియాలోని మహాబలిపురంకు జీ జిన్‌పింగ్ వచ్చిన సమయంలో ఎల్5 కారులోనే ఆయన తిరిగారు. హాంగ్‌కీని హాంగ్‌చీ అని పలుకుతారు. మాండరిన్ భాషలో దీని అర్థం ఎరుపు జెండా అని. ఫస్ట్ ఆటోమొబైల్ వర్క్స్ గ్రూపు దీన్ని తయారు చేస్తోంది. ఇది పూర్తిగా మేడిన్ చైనా వాహనం. 1958లో ఈ కారును తొలిసారి లాంచ్ చేశారు. చైనాలో అతిపురాతన ప్యాసింజెర్ కారుగా దీన్ని భావిస్తారు. చైనాలోని సంపన్న వర్గాలు ఈ కారును వినియోగిస్తుంటారు. డిజైన్, నిర్మాణం, ప్రమోషన్ మొత్తం చైనాలోనే సాగుతుంది. నిజానికి తొలుత కమ్యూనిస్టు పార్టీ నేతల కోసం మాత్రమే ఈ కారును ఉత్పత్తి చేశారు. హాంగ్‌కీ కార్ల ఉత్పత్తి 1981లో నిలిచిపోయింది. ఆ తర్వాత మళ్లీ 1990 మధ్య కాలంలో ఉత్పత్తి ప్రారంభించారు. హాంగ్‌కీ వర్షన్‌కు చెందిన ఎల్5 మోడల్‌కు ప్రత్యేక గుర్తింపు ఉన్నది. హాంగ్‌కీ ఎల్5 కారులో 6.0 లీటర్ల వీ12 ఇంజిన్ ఉంది. సుమారు 400 హార్స్‌పవర్ల శక్తి ఉత్పత్తి చేస్తుంది. కేవలం 8.5 సెకన్లలో అది వంద కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. దీని టాప్ స్పీడ్ గంటకు 210 కిలోమీటర్లు. ఈ కారు 5.5 మీటర్ల పొడుగు, మూడు టన్నుల బరువు ఉంటుంది. కారులోపల చాలా స్పేసియస్ సీటింగ్ ఉంటుంది. లెదర్ సీట్లు ఉంటాయి.

రియర్ సీట్ల వద్ద మసాజ్, హీటింగ్, వెంటిలేషన్ సౌకర్యాలు ఉంటాయి. ఆల్ వీల్ డ్రైవ్, క్రూయిజ్ కంట్రోల్, పార్కింగ్ సెన్సార్లు, 360 డిగ్రీ కెమెరాలు ఉన్నాయి. హాంగ్‌కీ ఎల్ 5 కారు ఖరీదు సుమారు 5 మిలియన్ల యువాన్లు. అంటే భారత కరెన్సీలో సుమారు ఏడు కోట్లు. చైనాలో ఉత్పత్తి అవుతున్న అత్యంత ఖరీదైన కారు ఇదే. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ తరుచుగా జరిగే పబ్లిక్ కార్యక్రమాలకు హాంగ్‌కీ ఎల్ 5 కారులోనే వెళ్తుంటారు. అమెరికా అధ్యక్షుడు ప్రయాణించే ది బీస్ట్ కారుకు సమానంగా ఉన్న హాంగ్‌కీ ఎన్701 మోడల్ కారులో కూడా జీ జిన్‌పింగ్ ప్రయాణిస్తారు. కమ్యూనిస్టు దిగ్గజ నేత మావో జిదాంగ్ హాంగ్‌కీ వర్షన్ కారును వాడినట్లు తెలుస్తోంది. అమెరికా అధ్యక్షుడు నిక్సన్ 1972లో చైనాలో పర్యటించిన సమయంలో ఆయన ఈ కారు ఎక్కినట్లు తెలుస్తోంది.



## 24 గంటల్లో ముంబయిని వీడి వెళ్లాల్సిందే..

### మరాఠా రిజర్వేషన్ ఆందోళనకారులకు ముంబై హైకోర్టు ఆదేశం

**ముంబయి, సెప్టెంబరు 1:** మరాఠాలకు పదిశాతం రిజర్వేషన్లు కల్పించాలనికోరుతూ సామాజిక కార్యకర్త మనోజ్ జరాంగే చేస్తున్న ఉద్యమం తీవ్రరూపం దాల్చింది. మరోవైపు మరాఠా కోటా నిరసనలపై బాంబే హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ నిరసనలు ముంబయిలో తీవ్ర ట్రాఫిక్ జామ్‌కు కారణం కావడంతో హైకోర్టు అసహనం వ్యక్తంచేసింది. మంగళవారం లోగా నిరసనకారులు ముంబయి వీధులను వీడాలని ఆదేశించింది. సోమవారం ముంబయిలోని ఆజాద్‌మైదాన్‌లో మరాఠా రిజర్వేషన్ల ఆందోళన చేపట్టారు. వేలాదిమంది నిరసనకారులు దక్షిణముంబయికి చేరుకోవడంతోసిఎస్టీ, పోర్ట్, చర్చిగేట్ తదితర మార్గాల్లో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. నిరసనకారులు పలు మార్గాలను బ్లాక్‌చేసారు. దీనితో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈనిరసనలపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. నిరసనలు శాంతియుతంగా జరగడంలేదని, నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని వ్యాఖ్యలు చేసింది. ఉద్యమకారుడు మనోజ్ జరాంగేపాటిల్ ఆతడి మద్దతుదారులు ముంబయి వీధులను మంగళవారం మధ్యాహ్నంలోగా ఖాళీచేయాలని ఆదేశించింది. రిజర్వేషన్లు కల్పించాలన్న తన డిమాండ్ నెరవేరేవరకూ ముంబయి విడిచి వెళ్లనని కోటా ఉద్యమకారుడు మనోజ్ జరాంగే ముందురోజే స్పష్టంచేసిన సంగతి తెలిసిందే.

## షాంఘై సహకార సదస్సులో నెగ్గిన భారత్ పంతం



**బీజింగ్, సెప్టెంబరు 1:** షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ)లో పహల్గాం ఉగ్రదాడిని ఖండించే విషయంలో భారత్ తన పంతం నెగ్గించుకొంది. ఉగ్రవాదం అంశంలో భారత్ రాజీ లేని వైఖరి ఎట్టకేలకు ఎస్‌సిఒను ఏకతాటిపైకి తెచ్చి పహల్గాం ఉగ్రదాడిని ఖండించేలా తీర్మానం చేయించింది. భారత్‌కు ఇదో పెద్ద దౌత్య విజయంగా నిలిచింది.

**నాడు పహల్గాంను నిరాకరించి.. బలూచ్‌ను చేర్చి..**

ఇదే ఎస్‌ఇఒకు సంబంధించిన రక్షణ మంత్రుల సదస్సు క్వింగ్డావోలో జరిగింది. నాడు పహల్గాం ఉగ్రదాడి ఘటనను దాటవేస్తూ చేసిన సంయుక్త ప్రకటనపూ నిర్మొహమాటంగా సంతకం చేయకుండా తన వైఖరిని భారత్ స్పష్టంగా చెప్పింది. ప్రస్తుతం ఎస్‌సిఒకు అధ్యక్షత వహిస్తున్న చైనాతో పాకిస్థాన్‌కు సన్నిహిత సంబంధాలున్నాయి. క్లింగ్డావో సదస్సు సంయుక్త ప్రకటనలో పహల్గాం ఉగ్రదాడిని చేర్చేందుకు బీజింగ్ నిరాకరించింది. కానీ, నాటి భారత్ రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రతిస్పందన చాలా ఘాటుగా ఉంది. చైనా ముందే పాకిస్థాన్‌కు ఆయన చురకలు అంటించారు. సీమాంతర ఉగ్రవాదాన్నే కొన్ని దేశాలు ప్రభుత్వ విధానంగా ఎంచుకొన్నాయని మండిపడ్డారు. శాంతి, ఉగ్రవాదం ఒకే మార్గంలో ఉండటం అసాధ్యమని నిలకడగా తన వాదనను భారత్ లేవనెత్తింది. ఎంత ప్రఖ్యాత వేదిక అయినా సూత్రాలు, విలువల విషయంలో రాజీ లేదని పేర్కొంది. దీనికితోడు నాడు పాక్‌కు అనుకూలంగా బలోచిస్థాన్ అంశాన్ని డిక్లరేషన్‌లో చేర్చడం గమనార్హం.


**శిఖరాగ్ర సదస్సు నాటికి మారిన పరిస్థితులు..**

ఇక ఎస్‌సిఒ శిఖరాగ్ర సదస్సు నాటికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దుందుడుతనం గణనీయంగా పెరిగిపోయింది. ఈ క్రమంలో చైనా, భారత్ రెండూ వాషింగ్టన్ వైఖరితో ఇబ్బంది పడుతున్నాయి. దీనికితోడు ఇరు దేశాల విదేశాంగ మంత్రులు, ప్రత్యేక ప్రతినిధులతో సరిహద్దు వివాదం పరిష్కారంలో కొంత ముందడుగు వేశారు. ఈ క్రమంలో జిన్‌పింగ్ నుంచి భారత రాష్ట్రపతికి ఓ రహస్య లేఖ వచ్చినట్లు ప్రచారం జరిగింది. ఇరుదేశాల సంబంధాల పునరుద్ధరణపై పలు అంశాలను ప్రస్తావించినట్లు తెలుస్తోంది. ఈ లేఖ రాష్ట్రపతి భవన్ నుంచి ప్రధాని మోడీకి చేరింది.

తొలుత దీనిని తేలిగ్గా తీసుకొన్న ప్రభుత్వం ట్రంప్ బెదిరింపులతో ఇంకో ప్లాన్ దిశగా అడుగులు వేసింది. వేగంగా ఇరు దేశాల మధ్య పురోగతి వేగంగా కనిపించింది. విమానాల రాకపోకలు మొదలయ్యాయి. ఈ క్రమంలో ఎస్‌సిఒ శిఖరాగ్ర సదస్సుకు మోడీ హాజరు కావడం ఖాయమైంది. ఉగ్రవాదంపై భారత రాజీలేని వైఖరికి మద్దతుగా ఎస్‌సిఒ 'పహల్గాం దాడి'ని ఖండిస్తూ తీర్మానం చేసింది. పాక్ సమక్షంలోనే ఇది జరగడం భారత్‌కు దౌత్యవిజయంగా నిలిచింది.

## రష్యా చమురు కొనుగోళ్లలో ఉల్లంఘనలు లేవు..

### కేంద్ర పెట్రోలియం మంత్రి హర్‌దీప్‌సింగ్ పూరీ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** వైట్‌హౌస్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో చేసిన 'లాండోమాట్' వ్యాఖ్యలను కేంద్ర పెట్రోలియంశాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి తప్పుపట్టారు. ఉక్రెయిన్ యుద్ధం తర్వాత రష్యా చమురు కొనుగోలులో భారత్ ఎలాంటి నియమాలను ఉల్లంఘించలేదని ఆయన స్పష్టం చేశారు. భారత ఇంధన వాణిజ్య విధానం ప్రపంచ మార్కెట్‌ను స్థిరంగా ఉంచడంలో ధరలను నియంత్రించడంలో సహాయపడిందని ఆయన స్పష్టం చేశారు. లాండ్రోమాట్ అంటే అనుమానాస్పద వస్తువులను చట్టబద్ధంగా కనిపించేలా చేసే ప్రక్రియ లేదంటే ప్రదేశం అని అర్థం. ఉక్రెయిన్‌పై రష్యా దాడికి చాలా ముందు నుంచే భారత్ ప్రపంచంలో నాల్గో అతిపెద్ద పెట్రోలియం ఉత్పత్తులను ఎగుమతి దేశంగా ఉందని యుద్ధం తర్వాత కూడా భారతదేశం ఎగుమతులు, లాభాలు దాదాపు అలాగే ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. భారత్ రష్యన్ చమురు కోసం 'లాండ్రోమాట్'గా మారిందని కొందరు ఆరోపిస్తున్నారని దీనికంటే తప్పు మరొకటి ఉండదని ఆయన పేర్కొన్నారు. వైట్‌హౌస్ సలహాదారు పీటర్ నోవారో గత వారంలో ఉక్రెయిన్ యుద్ధాన్ని 'మోడీ యుద్ధం'గా అభివర్ణించారు. భారత్, రష్యన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ యుద్ధ యంత్రంకి నిధులు సమకూరుస్తోందని ఆరోపించారు. ఇరాన్, వెనిజులా లాగా రష్యన్ చమురుపై ప్రత్యక్ష నిషేధం లేదని పూరి పేర్కొన్నారు. జి7, యూరోపియన్ యూనియన్ రష్యన్ చమురుపై ధరల పరిమితి వ్యవస్థను విధించాయని, ఇది చమురు సరఫరాను కొనసాగించడం, రష్యా ఆదాయాన్ని పరిమితం చేయడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. భారత్ ప్రతి లావాదేవీలు చట్టబద్ధమైనవని స్పష్టం చేశారు. భారత్ చట్టబద్ధమైన షిప్పింగ్, భీమా, సర్టిఫైడ్ వ్యాపారులు, పరీక్షించిన మార్గాల ద్వారా మాత్రమే వ్యాపారం చేసిందన్నారు. భారతదేశం ఏ నియమాలను ఉల్లంఘించలేదని, కానీ ప్రపంచ మార్కెట్‌ను స్థిరీకరించడంతో పాటు ధరలు పెరుగకుండా నిరోధించిందన్నారు. భారత్ రష్యన్ చమురు దిగుమతిని ఆపివేస్తే ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 90 నుంచి 100 డాలర్లకు చేరుకోవచ్చని పేర్కొన్నారు.



## ఇసి, రాజకీయ పార్టీల మధ్య విభేదాలు దురదృష్టకరం

### బీహార్ సర్‌పై సుప్రీం వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** బీహార్ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై దాఖలైన పిటిషన్ల విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పుల కోసం నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ వరకు అవకాశం ఉంటుందని ఎన్నికల సంఘం (ఈసీ) కోర్టుకు స్పష్టం చేసింది. దీంతో సెప్టెంబర్ 1తో ముగిసిన గడువుపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తేలిపోయింది. బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, ఎన్నికల సంఘం ఆగస్టు 1న ఓటర్ల ముసాయిదా జాబితాను విడుదల చేసింది. దీనిపై అభ్యంతరాలు తెలిపేందుకు సెప్టెంబర్ 1ని తుది గడువుగా నిర్ణయించింది. ఈ గడువును పొడిగించాలని కోరుతూ కొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై ఈరోజు విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం తన వైఖరిని తెలియజేసింది. అభ్యంతరాలను సెప్టెంబర్ 30 తర్వాత కూడా స్వీకరిస్తామని, నామినేషన్ల ప్రక్రియ ముగిసేంత వరకు సవరణలు కొనసాగుతాయని సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చింది. ఈసీ వివరణ అనంతరం, సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల సంఘం, రాజకీయ పార్టీల మధ్య ఇలాంటి విభేదాలు తలెత్తడం దురదృష్టకరమని అభిప్రాయపడింది. అదే సమయంలో, ఓటర్ల జాబితాలో ఫిర్యాదులు చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వాలంటీర్లను నియమించాలని బీహార్ లీగల్ సర్వే అథారిటీని ఆదేశించింది. కాగా, ఈసీ విడుదల చేసిన ముసాయిదా జాబితా నుంచి సుమారు 65 లక్షల మంది ఓటర్ల పేర్లను తొలగించడం, పౌరసత్వంపై అనుమానాలున్న 3 లక్షల మందికి నోటీసులు జారీ చేయడం రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఈ పరిణామాల నేపథ్యంలోనే ఈ అంశం సుప్రీంకోర్టుకు చేరింది.

## చిరువ్యాపారికి రూ.141 కోట్ల ఐటి నోటీసులు

**బులంద్‌షహర్, సెప్టెంబరు 1:** ఉత్తరప్రదేశ్‌లోని బులంద్‌షహర్‌లో ఓ చిన్న కిరాణా దుకాణం నడుపుకునే వ్యక్తికి ఆదాయ పన్ను (ఐటీ) శాఖ నుంచి ఊహించని షాక్ తగిలింది. ఏకంగా రూ. 141 కోట్లకు పైగా అమ్మకాలు జరిపినట్లు ఆయనకు నోటీసులు అందాయి. తన పాన్ కార్డును ఎవరో దుర్వినియోగం చేసి ఈ భారీ మోసానికి పాల్పడ్డారని బాధితుడు వాపోతున్నాడు. ఖుర్జాలోని నయాగంజ్ ప్రాంతానికి చెందిన సుధీర్ అనే వ్యక్తి తన ఇంట్లోనే ఓ చిన్న కిరాణా దుకాణం నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. అయితే, ఆయన పేరు మీద ఢిల్లీలో ఆరు కంపెనీలు రిజిస్టర్ అయినట్లు, వాటి ద్వారా రూ. 141,38,47,126 విలువైన అమ్మకాలు జరిగినట్లు ఐటీ శాఖ నుంచి ఆయనకు నోటీసులు వచ్చాయి. ఇది చూసి సుధీర్ కంగుతిన్నారు. ఈ విషయంపై సుధీర్ మాట్లాడుతూ ఈ ఏడాది జులై 10న నాకు ఐటీ శాఖ నుంచి నోటీసు వచ్చింది. నేను రూ. 141 కోట్లకు పైగా అమ్మకాలు జరిపినట్లు అందులో ఉండటం చూసి దిగ్భ్రాంతికి గురయ్యానని తెలిపారు. తనకు 2022లోనే తొలిసారి నోటీసు వచ్చిందని, అప్పుడే ఐటీ అధికారులను కలిసి ఆ కంపెనీలతో తనకు ఎలాంటి సంబంధం లేదని వివరించినట్లు ఆయన చెప్పారు. గుర్తుతెలియని వ్యక్తులు తన పాన్ కార్డును మోసపూరితంగా ఉపయోగించి ఈ కంపెనీలను సృష్టించారని ఆయన ఆరోపించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు.

## 8న అసోంలో పర్యటించనున్న ప్రధాని మోడీ

### ప్రత్యేక కానుకను సిద్ధం చేసిన స్థానిక నేత కార్మికురాలు



**గౌహతి, సెప్టెంబరు 1:** ప్రధాని నరేంద్ర మోడీ సెప్టెంబర్ 8న అస్సాంలో పర్యటించనున్న నేపథ్యంలో అక్కడి స్థానిక నేత కార్మికురాలు పూర్ణిమ బైశ్యా ప్రధాని మోడీ కోసం ప్రత్యేక కానుకను సిద్ధంచేసింది. స్థానిక మీడియా వరాలు తెలిపిన వివరాల ప్రకారం నల్బరి జిల్లాకు చెందిన నేత కార్మికురాలు పూర్ణిమ బైశ్యా ప్రధానమంత్రి మోడీ చిత్రపటాన్ని కలిగి ఉన్న ప్రత్యేకమైన చేతితో నేసిన గమూసాను తయారు చేసింది. వెదురురెల్లు, కాటన్ దారాలతో సంప్రదాయ అస్సామీ డిజైన్లతో దీనిని నేసినట్లు ఆమె పేర్కొంది. ప్రధాని అస్సాం కు వచ్చినప్పుడు తను స్వయంగా తయారుచేసిన చేసిన గమూసాను బహుమతిగా ఇచ్చి ఆయనపై తనకున్న అభిమానాన్ని చాటుకోవాలనుకుంటున్నట్లు తెలిపింది. అస్సామీ వస్త్రకళపై మక్కువతో తనకు 12 ఏళ్ల వయసు నుంచే పూర్ణిమ బైశ్యా గమూసాను నేస్తోంది.

## సంక్షిప్తంగా..

### షార్ట్‌కట్‌లో వెళితే షార్ట్ అయిపోతాం:కేంద్ర మంత్రి గడ్కరీ



**నాగ్‌పూర్, సెప్టెంబరు 1:** కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ మరోసారి రాజకీయాలపై తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలను మోసం చేసేవారినే గొప్ప నాయకులుగా పరిగణిస్తారని, తాను పనిచేసే రంగంలో మనస్ఫూర్తిగా నిజం మాట్లాడటం నిషిద్ధమని అన్నారు. నిర్మొహమాటంగా మాట్లాడతారనే పేరున్న గడ్కరీ చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. నాగ్‌పూర్‌లో 'అఖిల భారత మహానుభావ పరిషత్తు' నిర్వహించిన ఒక కార్యక్రమంలో నితిన్ గడ్కరీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జీవితంలో విజయం సాధించడానికి అడ్డదారులను ఎంచుకోవద్దని ప్రజలకు సూచించారు. ఏదైనా సాధించడానికి ఒక షార్ట్ కట్ ఉంటుంది. కానీ, మీరు షార్ట్ కట్ వాడితే, అది మిమ్మల్ని షార్ట్‌గా కట్ చేస్తుంది. అందుకే నిజాయితీ, విశ్వసనీయత వంటి విలువలను పాటించాలని ఆయన హితవు పలికారు. సమాజంలో నిజం, అంకితభావం వంటి విలువలు దీర్ఘకాలిక విజయాన్ని అందిస్తాయని గడ్కరీ పేర్కొన్నారు.

### ఇ-పెట్రోల్ వాడకంపై పిల్‌ను కొట్టివేసిన సుప్రీం




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** దేశవ్యాప్తంగా పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ కలపాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని (పిల్) సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ తీర్పుతో 2025-26 నాటికి దేశంలో ఈ20 పెట్రోల్ వాడకానికి ఉన్న అడ్డంకులు తొలగిపోయాయి. ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్, జస్టిస్ కె.వినోద్ చంద్రన్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. 2023 కంటే ముందు తయారైన పాత వాహనాల్లో ఇ20 పెట్రోల్ వాడటం వల్ల ఇంధన సామర్థ్యం (మైలేజీ) 6 శాతం వరకు తగ్గుతుందని నీతి ఆయోగ్ 2021 నివేదికలో పేర్కొన్న విషయాన్ని పిటిషనర్ తరఫు సీనియర్ న్యాయవాది షాదాన్ ఫరాసత్ కోర్టు దృష్టికి తెచ్చారు. తాము ఇ20 విధానాన్ని వ్యతిరేకించడం లేదని, అయితే పాత వాహనాల కోసం ఇ10 పెట్రోల్‌ను అందుబాటులో ఉంచాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించిన అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి పిటిషనర్ వాదనలను వ్యతిరేకించారు.

### ప్రధాని మాటల స్ఫూర్తితో రోజుకు రూ.20 వేల సంపాదన


#### బీహార్ వాసి బల్వీర్ చంద్రవంశీ



**పాట్నా, సెప్టెంబరు 1:** పకోడీలు అమ్ముకుని కూడా ఉపాధి పొందవచ్చని కొన్నేళ్ల క్రితం ప్రధాని నరేంద్రమోడీ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఆ మాటలను స్ఫూర్తిగా తీసుకున్న బీహార్‌లోని గయ ప్రాంతానికి చెందిన బల్వీర్ చంద్రవంశీ మోడీ పేరు మీదే ఒక స్టాల్ పెట్టి రోజుకు రూ.20 వేలు సంపాదిస్తున్నారు. దరియాపూర్ గ్రామానికి చెందిన బల్వీర్ మోడీ మాటలపై విశ్వాసం ఉంచి 2017లో న 'మోడీజీ టీ అండ్ పకోడా షాప్' పేరుతో ఒక షాప్ తెరిచారు. గయ షెర్ఘాటీ రోడ్డు మార్గంలో దానిని ఏర్పాటు చేశారు. టీ, పకోడీలతో పాటు లిట్టి-చోకాను విక్రయించడం ప్రారంభించారు. తొలుత ఆయన రోజుకు రూ.100 మాత్రమే సంపాదించారు. ఇప్పుడు రోజుకు రూ.20 వేలు సంపాదించడమే కాకుండా మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగారు. కేంద్రమంత్రి జీతన్‌రామ్ మాంఝీ షెర్ఘాటీ మార్గంలో ఎప్పుడు వెళ్లినా బల్వీర్ స్టాల్ వద్ద ఆగి, టీ - పకోడీలు రుచి చూస్తుంటారు.

### రష్యా దిగుమతులతో బ్రాహ్మణులకు లబ్ధి

#### పీటర్ నవర్రో సంచలన వ్యాఖ్యలు



**న్యూయార్క్, సెప్టెంబరు 1:** అమెరికా శ్వేతసౌధం వాణిజ్య సలహాదారుడు పీటర్ నవ్రో చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. ఇండియా దిగుమతులపై 50 శాతం సుంకాన్ని విధిస్తున్న అంశంపై మాట్లాడుతూ బ్రహ్మణులు లాభపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ భారత ప్రజలను వాడుకుని బ్రహ్మణులు లాభపడుతున్నారని, దీన్ని ఆపాలని ఆయన అన్నారు. రష్యాకు లాండ్రీగా ఇండియా మారినట్లు ఆయన ఆరోపించారు. అమెరికాకు పోటీగా ఇండియా వాణిజ్య అసమానతలను సృష్టిస్తున్నట్లు ఆరోపించారు. ఆయన ఇంటర్వ్యూలో ప్రాఫిటీరింగ్ బ్రహ్మిన్స్ అనే పదాన్ని వాడడం చర్చనీయాంశమైంది.

02-09pg6exHMNWJQEP 10_02-09pg6exHMNWJQEP.qxd 9/1/2025 11:43 PM Page 1





ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణ స్వీకారం చేస్తున్న చంద్రబాబు

# సిఎంగా చంద్రబాబుకు 30 యేళ్లు

## మూడు దశాబ్దాల క్రితం తొలిసారి ఉమ్మడి ఎపికి సిఎంగా ప్రమాణం చేసిన వైనం - దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖుల అభినందనలు

**విజయ వాడ, సెప్టెం బరు 1, ప్ర భాత వార్త ప్ర తినిధి:** ఏ పీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు తొలిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి నేటికి ముప్పై ఏళ్ల పూర్తయ్యాయి. ఈ సందర్భంగా చంద్రబాబుకి దేశ వ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా, దేశవ్యాప్తంగా ప్రజలు, నేతలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ 30 ఏళ్ల క్రితం సీఎంగా చంద్రబాబు నాయుడు తొలి సారి ప్రమాణ స్వీకారం చేస్తున్న ఫొటో ఇది అంటూ "ఎక్స్" వేదికగా పోస్టుచేసారు. దీన్ని కేవలం ఫొటోగానే చూడకూడదు.. ఇదొక చరిత్ర. తెలుగు ప్రజల తలరాతలను మార్చిన అద్భుత ఘట్టమని వ్యాఖ్యానించారు. తెలుగు జాతి ఖ్యాతి దశదిశలా ప్రపంచం మొత్తం వ్యాప్తి చెందడానికి కారణ భూతమైన మహత్తర సన్నివేశం. నాయకుడంటే అధికారాన్ని అనుభవించే వాడు కాదన్నారు.ముందుండి నడిపించే వాడని నిరూపించిన సందర్భం అన్నారు.ఈ 30 ఏళ్లల్లో చంద్రబాబు గారు ఎన్నో ఎత్తుపల్లాలు చూశారు. నాలుగు సార్లు సీఎం అయ్యారన్నారు. 3 సార్లు ప్రతిపక్ష నేతగా వ్యవహరించారన్నారు. 30 ఏళ్ల ప్రస్థానంలో ఆయన రాజకీయాల పైనే కాదు... తెలుగు రాష్ట్రాల ప్రజలపై చెరగని ముద్ర వేశారు. ఐటీ విప్లవం తెచ్చినా, విద్యుత్ సంస్కరణలు చేసినా ప్రజల కోసమేనన్నారు. డ్రిప్ ఇరిగేషన్ తెచ్చినా, హంద్రీ నీవా వంటి ప్రాజెక్టులు చేపట్టినా... ప్రజల కోసమేనన్నారు. టెక్నాలజీ గురించి మాట్లాడేది ప్రజల కోసమే... టెక్నాలజీని ప్రభుత్వ శాఖలతో అనుసంధానం చేసేది ప్రజల కోసమే. 30 ఏళ్ల క్రితం చంద్రబాబు గారు తొలిసారి సీఎంగా బాధ్యతలు చేపట్టి ఉమ్మడి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు కొత్త లుక్ తెచ్చారు. రాజధాని ప్రాంతాన్ని కేవలం నగరంగా చూడకుండా... రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి గ్రోత్ ఇంజన్ లా మార్చారు. ఇప్పుడు అదే తరహాలో విభజిత రాష్ట్రానికి సారథ్యం వహిస్తున్నారు.పాలనా అంటే పెత్తనం కాదు... పోషణ అని చెప్పిన దార్శనికుడు చంద్రబాబు అన్నారు. కుటుంబ పోషణ కోసం ఇంటి పెద్ద ఎలా కష్టపడతాడో... రాష్ట్రం కోసం చంద్రబాబు గారు అదే విధంగా కష్టపడ్డారు... పడుతున్నారు. 30 ఏళ్లుగా ఆయన అడుగులో అడుగు వేస్తూ ఆయన మార్గాన్ని ఆచరిస్తున్నా. చంద్రబాబు గారు ప్రతి రోజూ కొత్తగా కన్పిస్తారు. కొత్త ఆలోచనలతో వస్తారు... కొత్త ఆవిష్కరణలతో నిర్ణయాలు తీసకుంటారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. 70 ఏళ్లు దాటినా... చంద్రబాబు గారు చేసే ఆలోచనలు నిత్య నూతనం... సదా ఆచరణీయమని మంత్రులు సత్యకుమార్ యాదవ్,వంగలపూడి అనిత,.సవిత,బీసీ జనార్ధన్‌రెడ్డి,మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,వాసంశెట్టి సుభాష్,కొల్లు రవీంద్ర,కొలుసు పార్థసారధిలు వేర్వేరు సీఎం చంద్రబాబుకు అభినందనలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఆశయాలను తిరిగి జ్ఞప్తికి తెచ్చుకుని, రాష్ట్ర అభివృద్ధిని వేగవంతం చేసిన యుగం చంద్రబాబుతో ప్రారంభమైందని ఏపీ మంత్రి నారా లోకేష్ అన్నారు. పాలనను సాంకేతికతతో పునర్నిర్మించడం నుండి నదుల అనుసంధానం, పెట్టుబడులు, హైటెక్ సిటీ, జీనోమ్ వ్యాలీ,

అమరావతి వరకు ఆయన నాయకత్వం ఒక అపూర్వ ప్రయాణమని లోకేష్ అన్నారు. ఈ శుభదినాన హృదయపూర్వక శుభాకాంక్షలు సార్,

ఇంట్లో నాన్నఖి పనిలో బాస్‌అని పిలిచే అదృష్టం నాకు కలిగింది. అంటూ లోకేష్ తన ఎక్స్ ఖాతాలో తండ్రికి శుభాకాంక్షలు తెలియజేశారు. 1995 సెప్టెంబర్ 1న చంద్రబాబు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా మొదటిసారి బాధ్యతలు స్వీకరించారు. 30 ఏళ్లుగా సంపద సృష్టి, సంస్కరణలు, దార్శనికత, అభివృద్ధి, ఆత్మవిశ్వాసం అనే పదాలకు నిర్వచనంగా నిలిచారు.



# రాష్ట్రానికి 1.09 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రాక

### - వ్యవసాయశాఖ డైరెక్టర్ ఢిల్లీరావు

**విజయవాడ,సెప్టెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రస్తుతం 1.09 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని వ్యవసాయశాఖ డైరెక్టర్ ఢిల్లీరావు తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు 6.22 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించగా, ప్రారంభ నిల్వతో కలిపి 6.57 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను వివిధ ఏజెన్సీల నుంచి రైతులకు అందుబాటులో ఉంచగా, 5.48 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే ఇప్పటి వరకూ విక్రయించినట్లు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కంపెనీ గోదాముల్లో 4,880 మెట్రిక్ టన్నులు, హోల్ సేల్ వ్యాపారుల వద్ద 2,774 మెట్రిక్ టన్నులు, మార్క్‌ఫెడ్ గోదాముల్లో 25,523 మెట్రిక్ టన్నులు, ప్రైవేటు రిటైలర్స్ వద్ద 27,595 మెట్రిక్ టన్నులు, పిఎసిఎస్‌ల వద్ద 7,815 మెట్రిక్ టన్నులు, రైతు సేవా కేంద్రాల్లో 18,082 మెట్రిక్ టన్నులు, రవాణాలో 22,083 మెట్రిక్ టన్నులు చొప్పున మొత్తంగా 1,08,652 మెట్రిక్ టన్నులు నిల్వ ఉన్నట్లు వెల్లడించారు. గత ఖరీఫ్ సీజన్ కంటే ప్రస్తుత సీజన్‌లో 84,526 మెట్రిక్ టన్నుల యూరియా అధనంగా రాష్ట్రానికి కేటాయించినట్లు తెలిపారు. ఆగస్టుకు 1.65 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాకు గాను 83 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే రాష్ట్రానికి సరఫరా చేశారని, ఇంకా 82 వేల మెట్రిక్ టన్నులు సరఫరా చేయాల్సి ఉందన్నారు. ప్రస్తుతం కరైకల్ ఓడరేవు నుంచి 8,100 మెట్రిక్ టన్నులు కేటాయించగా, కృష్ణా, ఏలూరు, ఎన్‌టిఆర్, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ఆగస్టు 30 నుంచి సెప్టెంబరు 7 వరకూ సరఫరాకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.

# తిరుమల సమాచారం

## అంచనాలకు తగ్గని వెంకన్న హుండీ ఆదాయం!

### - ఆగస్టునెల కానుకల రాబడి రూ.123.43కోట్లు



**తిరుమల,సెప్టెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని సంతృప్తికరంగా దర్శించుకుంటున్న భక్తుల సంఖ్యకుట్టింపుగా,స్వామివారికి కానుకలు రూపంలో హుండీ ఆదాయం అంతకంతకూ రికార్డుసృష్టిస్తోంది. జులైనెలలో హుండీ కానుకలు 129 కోట్లు రూపాయలు, ఈ ఆగస్టునెలలో 123.43కోట్లు రూపాయలు ఆదాయం లభించింది,. నెలనెలకో ప్రత్యేకత సంతరించుకుంటోంది. ఆగస్టునెలలో 31రోజుల హుండీ ఆదాయమే 123కోట్లరూపాయలు చేరుకోవడం రికార్డు. ఆగస్టు నెలకు సంబంధించి హుండీ ఆదాయం గణాంకాలు పరిశీలిస్తే 19వతేదీ హుండీ ఆదాయం 5.30కోట్లు రూపాయలు, 18న హుండీ ద్వారా 4.88కోట్లు రూపాయలు, 17న 4.46కోట్లు ,2న 4.28కోట్లు, 3న 4.25కోట్లు, 4న 4.21కోట్లు ,22, 4.75కోట్లు ఇలా వరుసగా మిగిలిన రోజుల్లో 3.50కోట్ల రూపాయలు ఆదాయం దాటింది. నెలవారీగా ఏడుకొండలకు చేరుకుంటున్న భక్తుల సంఖ్య సరాసరి 23లక్షలమంది వరకు ఉంటుండగా, ఆ భక్తులు సమర్పించుకుంటున్న మొక్కుల ద్వారా వడ్డీకాసులవాడి ఖజానాకు కాసుల వరద వెల్లువెత్తుతోంది.

## అందరూ సంతోషంగా ఉండాలని వేడుకున్నాం: ప్రముఖులు



**తిరుమల,సెప్టెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకుంటే అందరికీ మంచి జరుగుతుందని ,ప్రజలు సుఖసంతోషాలతోఉండాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల ప్రారంభసమయంలో సినీనటులు అమితాష్‌ప్రదాన్, ప్రియాంకజైన్, బుల్లితెర నటుడు శివకుమార్‌లకు ఆలయ అధికారులు స్వామివారం దర్శనం చేయించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

## చిలుకవాహనంపై గణనాధుని చిద్విలాసం



ఉత్సవమూర్తులను మోసుకొస్తున్న ఆర్యవైశ్య ఉభయదారులు

**కాణిపాకం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం ఉదయం ఉభయదేవేరులతో కలసి స్వామివారు చిలుకవాహనంపై కాణిపాకం పురవీదుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు.ఉభయదారులైన కాణిపాకం ఆర్యవైశ్యులచే స్వామివారికి చిలుకవాహనసేవను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉభయదారులు ఉదయం వరుస ఉభయం తీసుకురాగా...ఆలయ ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్ ఆధ్వర్యంలో అర్చకులు తొలుత స్వామివారి మూలవిరాట్‌కు శాస్త్రోక్తంగా పంచామృతాభిషేకాలు, పూజలు నిర్వహించి ధూపధీపనైవేద్యాలను సమర్పించారు. అనంతరం సిద్ధిబుద్ధి సమేత గణనాధుని ఉత్సవమూర్తులను అలంకార మండపంలో వుంచి వేదపండితుల మంత్రోచ్ఛరణ నడుమ అలంకరించి ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం శోభాయమానంగా అలంకరించిన చిలుకవాహనంపై స్వామి అమ్మవార్లను వుంచి గ్రామ పురవీధుల గుండా మంగళవాయిద్యాలు నడుమ ఘనంగా ఊరేగించారు. అనంతరం స్వామివారికి ఊంజల్‌సేవ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, ఆలయ ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్,డిప్యూటీ ఈఓ సాగర్‌బాబు, ఏఈఓ రవీంద్రబాబు, ఆలయ సూపరెండెంట్‌లు వాసు,కోడండపాణి,టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాలాజినాయుడు, చిట్టిబాబు లతో పాటు ఉత్సవ ఉభయదారులు పాల్గొన్నారు.

# ప్రజారంజక పాలన కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

### రాష్ట్రవ్యాప్తంగా 63.61 లక్షల మందికి పింఛన్ల అందజేత : మంత్రి నారాయణ



**నెల్లూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త -వైద్యం** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నెల ఒకటో తేదీన పింఛన్ల పంపిణీ పండుగ వాతావరణంలో జరుగుతుందని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలియజేశారు. నెల్లూరు నాలుగో డివిజన్‌లోని దీన దయాల్ నగర్‌లో సోమవారం ఉదయాన్నే పలువురు పింఛన్ లబ్ధిదారులకు మంత్రి నారాయణ సామాజిక పింఛన్లను అందజేశారు. డివిజన్‌కు విచ్చేసిన మంత్రికి పెన్షన్ దారులు, టీడీపీ శ్రేణులు, స్థానిక ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. అందర్నీ ఆప్యాయంగా పలకరిస్తూ మంత్రి ముందుకు సాగారు. పెన్షన్ దారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏ సమస్య ఉన్న తనతో నేరుగా సంప్రదించవచ్చని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో 63,61,380 మందికి నేడు సుమారు రూ.2746.42 కోట్ల పై చిలుకు పెన్షన్ నగదును అందజేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా తొలి రోజునే 99శాతం పూర్తి చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఈ పరిస్థితి లేదని ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజన్ ఉన్న నాయకుడు అని మంత్రి కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం సుపరిపాలన దిశగా అడుగులు వేస్తుందని హామీలను పూర్తి చేయడం జరుగుతుందని, సూపర్ సిక్స్ పథకాలు పూర్తి చేశామని మంచి ఫలితాలను ఇస్తున్నాయన్నారు. ప్రభుత్వం ఏర్పడగానే సామాజిక పింఛన్లను 4వేలకు పెంచి మూడు నెలల ఎరియర్స్‌తో కలిపి ఒకే సారి 7వేలు రూపాయలు నగదు చెల్లించడం జరిగిందన్నారు. అంతే కాకుండా మహిళల అభ్యున్నతికి సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్లు, ఉచిత బస్ సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతు సోదరులకు 20వేలు రూపాయలు వంతున జమ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా తల్లికి వందనం కార్యక్రమం కింద ఎంత మంది పిల్లలు చదువుకుంటుంటే అంత మందికి సుమారు 67 లక్షల మంది లబ్దిదారులకు 15 వేలు రూపాయలు వంతున చెల్లించడం జరిగిందన్నారు.

## మంత్రి నారా లోకేష్‌ను కలిసిన నటుడు శివాజీ



**విజయవాడ,సెప్టెంబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** టాలీవుడ్ నటుడు శివాజీ సోమవారం నాడు ఏపీ మంత్రి నారా లోకేశ్ ను కలిశారు. హైదరాబాద్‌లోని లోకేశ్ నివాసంలో ఈ సమావేశం జరిగింది. ఈ భేటీ అనంతరం లోకేశ్ నాయకత్వ పటిమ, దార్శనికతపై శివాజీ ప్రశంసలు కురిపించారు. ఆయన నాయకత్వం తనకు ఎంతో స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. ఈ భేటీకి సంబంధించిన వివరాలను శివాజీ సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. "నారా లోకేశ్ గారిని ఆయన నివాసంలో కలవడం చాలా సంతోషంగా ఉంది. ఆయన దార్శనికత, నాయకత్వ లక్షణాలు నిజంగా స్ఫూర్తిదాయకం. మా మధ్య జరిగిన అర్థవంతమైన చర్చను ఎప్పటికీ గుర్తుంచుకుంటాను" అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్‌ను ప్రజా గొంతుకఅని అభివర్ణిస్తూ శివాజీ కితాబిచ్చారు. ఈ సందర్భంగా తాను ఒక ప్రత్యేకమైన పుస్తకాన్ని లోకేశ్‌కు బహూకరించినట్లు శివాజీ తన పోస్టులో వెల్లడించారు. గత కొంతకాలంగా రాజకీయ అంశాలపై తన అభిప్రాయాలను నిర్మొహమాటంగా వ్యక్తం చేస్తున్న శివాజీ, ఇప్పుడు నేరుగా లోకేశ్‌ను కలవడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. వారిద్దరి భేటీకి గల కారణాలపై చర్చ జరుగుతోంది.

# నగరంలో రెండు హత్యలు

## వన్ టౌన్ లో పాత కక్షలతో హత్య

## సాయి వైభవ్ నగర్ లో వృద్ధురాలు దారుణ హత్య

**కర్నూలు సెప్టెంబర్ 01, ప్రభాతవార్త :** కర్నూలు నగరంలో రెండు దారుణ హత్యలు జరిగాయి. ఒకేరోజు రెండు చోట్ల దారుణమైన హత్యలు జరగడంతో నగర ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఒకచోట 70 ఏళ్ల వృద్ధురాలిని దుర్మార్గంగా హత్య చేశారు. మరోచోట వివాదాల కారణంగా నడిరోడ్డులో వ్యక్తిని నరికి చంపారు. ఈ రెండు హత్యలతో కర్నూలు నగరం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలాలకు చేరుకున్నారు. జిల్లా కేంద్రంలో ఒకేసారి రెండు చోట్ల హత్యలు కావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. శాంతిభద్రతల విషయం ప్రశ్నార్థకంగా కనపడుతుంది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. వృద్ధురాలు దారుణ హత్య .... కర్నూలు నగరంలోని సాయి వైభవ్ నగర్‌లో సోమవారం మధ్యా హ్నాం దారుణ ఘటన చోటుచేసుకుంది. పట్టపగలే కాటసాని శివలీల (70) ను గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మధ్యాహ్నాం 12 నుంచి 1 గంటల మధ్య వృద్ధురాలిపై దుండగులు దాడి చేశారు. తలపై బలంగా కొట్టి, ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసు, చేతిలో ఉన్న బంగారు గాజులు దోచుకెళ్లారు. ఇంట్లోని వస్తువులు చిందరవందరగా పడి ఉన్నాయి. వారం రోజుల క్రితం ఇంట్లో పని చేసే పనిమనిషి పని మానేయడంతో, ఈ కోణంపై కూడా కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఘటనపై కర్నూల్ మూడవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.కూతురు ఉమామహేశ్వరి తెలిపిన వివరాల ప్రకారం "రోజుల్లాగే కాలేజీకి వెళ్ళాను. మధ్యాహ్నాం 12 గంటల సమయంలో పనిమనిషి ఫోన్ చేసి కొత్త పనిమనిషి వచ్చిందా అని అడిగింది. తర్వాత గంటన్నరకి నా భర్త ఫోన్ చేసి అమ్మగారు హత్యకు గురయ్యారని చెప్పాడు" అని తెలిపారు. పోలీసుల సహాయంతో బాధితురాలిని కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటనపై జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఘటనా స్థలాన్ని సందర్శించి వివరాలు సేకరించారు. దొంగతనమే కారణమా లేక వేరే కోణం ఉందా అన్న దానిపై పోలీసులు అన్ని విధాలుగా దర్యాప్తు చేస్తున్నారు. పట్టపగలే హత్య చేయడం పట్ల ఒకసారి ఉలిక్కిపడ్డారు. కుటుంబ సభ్యుల శోకసంద్రంలో మునిగారు. శివలీలకు ఒక కొడుకు ఒక కూతురు ఉన్నారు. కూతురు ఒక ప్రైవేట్ విద్యాసంస్థలో పనిచేస్తున్నరు.

# ఉల్లి పంటకు గిట్టుబాటు ధర కల్పించకపోతే ఆత్మహత్యలే శరణ్యం!

### రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పి.రామచంద్రయ్య

**ఎమ్మిగనూరు ,సెప్టెంబర్ 01 ప్రభాతవార్త :** కర్నూలుజిల్లాలో ఉల్లి రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర క్వింటానికి రూ. 3000 రూపాయలు కల్పించి, ఉల్లి రైతులను ఆదుకోవాలని కోరుతూ సోమవారం ఎమ్మిగనూరు పట్టణంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకేఎస్) ఆధ్వర్యంలో మండల కార్యాలయం నుండి సోమప్ప సర్కిల్ వరకు ర్యాలీగా చేపట్టి అనంతరం సర్కిల్ నందు ఉల్లి రైతులు ఉరితాలను గొంతులోకి వేసుకుని నిరసన కార్యక్రమం చేపడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏపీ రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి. రామచంద్రయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కర్నూల్ జిల్లాలో ఖరీఫ్ సీజన్ లో ముందస్తు వర్షాలతో 16,557 హెక్టార్లలో ఉల్లి పంటను సాగు చేయడం జరిగిందని, పంట చేతికొచ్చేసరికి కనీసం మద్దతు ధర లేకపోవడం దుర్మార్గమని ఆయన తెలిపారు. ఉల్లి పంటను కర్నూల్ మార్కెట్ కు తీసుకురాగా కొనుగోలు చేసేందుకు వచ్చిన వ్యాపారులు ఉల్లిని చూసి క్వింటాలకు రూ. 200 కూడా కొనక పోవడంతో రైతులు మార్కెట్లోనే పంటను వదిలి వెళ్లి పోవాల్సిన దుస్థితి నెలకుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మరి కొంతమంది రైతులు గిట్టుబాటు ధర లేక ఉల్లి పంటను పొలంలోనే పశువులకు మేతగా వదిలేయడం జరిగిందని తెలిపారు. కూటమి ప్రభుత్వ మాత్రం ఉల్లి రైతులను ఆదుకుంటామని నమ్మబలికి క్వింటానికి రూ. 1200 మద్దతు ప్రకటించడం చాలా విడ్డూరంగా ఉందని, ఉల్లి పంట ఎకరాకు లక్ష నుండి లక్ష రూ. 30 వేల వరకు పెట్టుబడి పెట్టిన రైతు మద్దతు ధర రూ. 1200 ఏమి సరిపోతుందని, తక్షణమే ప్రభుత్వం క్వింటానికి రూ. 3000 మద్దతు ధరను ప్రకటించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగంలో స్వామినాథన్ సిఫారసులు అమలు చేసి, మద్దతు ధర చట్టాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన్న గౌడ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.రంగన్నలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రధానంగా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు అప్పుల పాలై ఆత్మహత్య చేసుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. కాబట్టి కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులు తీసుకున్న బ్యాంకు రుణాలు రద్దుచేసి, మరలా రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలని వారు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రాష్ట్ర వ్యాప్తంగా యజ్ఞంలా పీ4 అమలు

### ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు లక్ష్మీశ



పరిధిలోని లబ్దిదారునికి ఆటో రిక్షాను అందిస్తున్న కలెక్టరు లక్ష్మీశ

**విజయవాడ,"ెప్టెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్య మంత్రి సంకల్పమైన స్వర్ణాంధ్ర సాకారానికి పేదరికం లేని సమాజం కీలకమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.పేదలు అన్ని విధాలా ఎదిగేందుకు ప్రవేశపెట్టిన పీ4 కార్యక్రమం రాష్ట్రంలో యజ్ఞంలా అమలవుతోందన్నారు.. జిల్లాలోనూ కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నట్లురు. సోమవారం నందిగామ ఆర్‌డీవో కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ.. కేసీపీ లిమిటెడ్ ప్రతినిధులతో కలిసి ముప్పాళ్లకు చెందిన పీ4 బంగారు కుటుంబ లబ్ధిదారు కోట వెంకటరత్నం కుటుంబానికి ఆటో అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శూన్య పేదరికం లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా పీ4 కార్యక్రమం అమలవుతోందని.. ఎన్‌టీఆర్ జిల్లాలో దాదాపు లక్ష బంగారు కుటుంబాలు ఉన్నాయని.. ఇప్పటికే 6,400 మంది మార్గదర్శులు ముందుకొచ్చారన్నారు. కుటుంబాల ఆర్థికాభివృద్ధికి స్వల్పకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలతో చేయూతనందిస్తున్నారన్నారు. అవసరమైన వారికి వైద్య సేవలు, విద్యా సేవలు, నైపుణ్య అభివృద్ధి, స్వయం ఉపాధి మార్గాలు, ఉద్యోగ అవకాశాలు.. ఇలా వివిధ మార్గాల్లో చేయందిస్తున్నారన్నారు. ముప్పాళ్లకు చెందిన బంగారు కుటుంబ సభ్యుడు రోజంతా కష్టపడి సంపాదించినదంతా ఆటో అద్దెకే సరిపోతుందని.. అందుకే మార్గదర్శి ద్వారా ఆటోను సమకూర్చడం జరిగిందన్నారు. 60 శాతం మొత్తాన్ని కేసీపీ అందించిందని, మిగిలిన 40 శాతం మొత్తం బ్యాంకు రుణంగా అందజేయడం జరిగిందన్నారు. దీంతో రోజుకు రూ. 700 రూ. 800 వరకు ఆదాయం వస్తుందని, దీంతో ఆ బంగారు కుటుంబానికి ఆర్థిక సాధికారత సొంతమవుతుందన్నారు. ఇప్పటికే వెంకటరత్నం గుండె శస్త్రచికిత్సకు కూడా సాయమందించడం జరిగిందన్నారు. ఎందరో పారిశ్రామికవేత్తలు, ఎన్నారైలు, స్వచ్ఛంద సంస్థలు తాము కూడా మార్గదర్శులుగా బంగారు కుటుంబాలకు చేయూతనిస్తామని ముందుకొస్తుండటం ఆనందం కలిగిస్తోందన్నారు.

## సీమలో రైల్వే భద్రతా కమిషనర్ తనిఖీలు



**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 1,ప్రభాతవార్త** రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంటూరు-గుంతకల్లు డబ్లింగ్,విద్యుత్ రైలు మార్గం ప్రాజెక్టులను రైల్వే భద్రతా కమీషనర్ మాధవి తనిఖీలు నిర్వహించారు. గుంటూరు-గుంతకల్లు డబ్లింగ్, విద్యుత్ రైలు మార్గం ప్రాజెక్టులో భాగంగా గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని పాణ్యం-నంద్యాల మధ్య కొత్తగా నిర్మించిన 14.53కి.మీల నూతన అప్ లైన్ రైలు మార్గాన్ని అందుబాటులో తెచ్చేముందు కేంద్ర పౌరవిమానయాన శాఖకు చెందిన రైల్వే భద్రతా కమిషనర్ మాధవి, డిప్యూటీ సిఆర్ఎస్ జి శ్రీనివాసరావు, నిర్మాణాల విభాగం సిఏఓ రణధీర్ రెడ్డి, జోన్‌కు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు సాయి ప్రసాద్, సిహెచ్ఎస్‌రెడ్డి,వివిఎం రావు,డిఆర్ఎంలు చంద్రశేఖర్ గుప్తా,సుదేశేషణ సేన్,డివిజనల్ అధికారులు అనిల్ కుమార్, సూర్యప్రకాష్,శ్రీనివాస్,శ్రావణ్ కుమార్,సుదర్శన్ రెడ్డి,చంద్రశేఖర్,విఎస్‌రావు,పి శ్రీనివాసరావు, కె శ్రీనివాస్‌లు ఈ తనిఖీ కార్యక్రమంలో పాల్గొన్నారు. మోటర్ ట్రాలీ,పాణ్యం, నంద్యాల స్టేషన్‌లలో మేనేజర్ రూం, రూట్ రిలే రూం,ఎల్‌సి గేట్లు నెంబర్ 176,180,181లను, వంతెనలు 210,215,221,223,రైలు మార్గం ఎత్తులు, మలుపులు, ప్లాంట్లను తనిఖీలు చేయడంతో పాటు గంటకు 130కి.మీల వేగంతో వేగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.

## పలు రైళ్లకు అత్యాధునిక బోగీలు

**విజయవాడ,సెప్టెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రైలు ప్రయాణికులకు రైల్వే శాఖ తీపి కబురు తెలిపింది.ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించాలనే ఉద్దేశంతో జర్మన్ టెక్నాలజీతో కూడిన అత్యాధునిక బోగీలను రైల్వే శాఖ ప్రవేశ పెట్టింది. ప్రయాణికుల భద్రతను దృష్టిలో పెట్టుకొని రైల్వే శాఖ కొత్తగా లింక్డ్ హాఫ్‌మన్ బుష్ (ఎల్‌బీటీ) బోగీలను నడుపుతోంది. చెన్నై, రాయ్‌బరేలి, కపుర్తనాలో ఉన్న రైల్ కోచ్ పరిశ్రమల్లో ఈ బోగీలను తయారు చేస్తున్నారు. ఈ బోగీలతో భద్రతతో పాటు సాఫీగా ప్రయాణం సాగించవచ్చు.

## పటిష్టంగా దసరా ఏర్పాట్లు : కలెక్టర్ లక్ష్మీశా

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త** ఇంద్రకీలాద్రిపై వేంచేసిన శ్రీ దుర్గమ్మ వారి ఆలయంలో ఈ ఏడాది దసరా ఉత్సవాల ఏర్పాట్లు పటిష్టంగా చేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీషా అన్నారు. సోమవారం ఆయన మున్సిపల్ కమీ షనర్ ధ్యానచంద్ర, పోలీస్ కమీషనర్ ఎస్‌వీ రాజశేఖర్‌బాబు, ఇఓ వికె శీనా నాయక్, పోలీస్ అధికారులతో కలిసి ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ పలు సూచనలు చేశారు. మూలానక్షత్రం రోజు విఎంసీ సమీపంలోని ఫ్లవర్ మార్కెట్లోని స్థలాన్ని రెండో హోల్డింగ్ ఏరియాగా నిర్ణయించారు. ఇక్కడ భక్తులు విశ్రాంతి తీసుకోడానికి, క్యూలైన్లోకి ప్రవేశించడానికి ఉపయోగిస్తామన్నారు. క్యూలైన్లనుపరిశీలించి వినాయకుడిగుడి, సీతమ్మవారి పాదాలు, ఆర్ఇ చైనావాల్, టోల్‌గేట్, ఘాట్‌రోడ్డు మీదుగా అమ్మవారి ఆలయం వరకు విస్తరిస్తామన్నారు. పార్కింగ్ కోసం స్థలాలను సిపి తో కలిసి సమీక్షించారు. భక్తులకు మంచినీరు, పాలు, అన్నప్రసాదం క్యూలైన్ల లో అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మరుగుదొడ్లు, వైద్య సహాయ కేంద్రాలు, సమాచార కేంద్రాలు అందుబాటులో వుంచాలని కలెక్టర్ ఆదేశించారు.

## బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ - అక్రమ కేసులకు భయపడేదిలేదు మాజీ ఎమ్మెల్యే వెంకట్ గౌడ

**పలమనేరు టౌన్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం అక్రమ కేసులతో భయపెట్టాలని చూస్తోందని చిత్తూరు జిల్లా పలమనేరు మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ ఆరోపించారు. సోమవారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయం వద్ద బాబుష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసిపి నాయకులను, కార్యకర్తలను భయ భ్రాంతులను చేయాలని కూటమి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని అక్రమ కేసులు, అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. కూటమి ప్రభుత్వం దోపిడీ విధానం, దుర్మార్గాలు, కక్ష సాధింపు చర్యలకు ప్రజలు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని తెలిపారు. చంద్రబాబు మోసాలను ఇంటింటికీ వెళ్ళి ప్రజలకు తెలియజేయడానికే బాబు ష్యూరిటీ, మోసం గ్యారంటీ అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం కుట్ర పూరితంగా అమలు చేస్తున్న రెడ్‌బుక్ రాజ్యాంగం ఎంత కాలం ఉండదని జగన్ ముఖ్యమంత్రి అయన వెంటనే మంచి బుక్ రాజ్యాంగం అమలు చేస్తామని వివరించారు.

## గణేశ్ నిమజ్జన కార్యక్రమాల్లో ప్రమాదాలపై సిఎం చంద్రబాబు విచారం

**విజయవాడ, సెప్టెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పలుచోట్ల గణేష్ నిమజ్జన ఊరేగింపు కార్యక్రమాల్లో జరిగిన ప్రమాదాలపై సిఎం చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. ఆయా ఘటనల్లో పలువురు ప్రాణాలు కోల్పోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. వెస్ట్ గోదావరి జిల్లా తూర్పుతాళ్ళ గ్రామంలో గణేష్ నిమజ్జనంలో అపశ్రుతి జరిగింది. గణేష్ విగ్రహ ఊరేగింపులో ట్రాక్టర్ దూసుకుపోయిన ఘటనలో నలుగురు మృతి ప్రాణాలు కోల్పోగా పలువురు గాయాల పాలయ్యారు. ఎంతో సంతోషంగా వేడుక జరుపుకుంటున్న వారు ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోవడంపై సిఎం చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

2-9P□g7exHMNWJQE 11_2-9P□g7exHMNWJQE.qxd 9/2/2025 12:50 AM Page 1



# చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు

**విజయవాడ,సెప్టెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** నారా చంద్రబాబు నాయుడు తొలిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి నేటికి 30 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిఆపరు. ' ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ 1995 సెప్టెంబరు 1న తొలిసారిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా భాధ్యతలు స్వీకరించిన చంద్రబాబు నాయుడు అప్పటి నుండి ఇప్పటి వరకు మొత్తం నాలుగు సార్లు సిఎంగా పనిచేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపించిన గొప్ప నాయకుడని పేర్కొన్నారు. మొదటి,రెండో సార్లలో 8 సంవత్సరాల 8 నెలల 13 రోజులు సిఎంగా కొనసాగి,హైటెక్ సిటీ,సైబరాబాద్,శంషాబాద్ విమానాశ్రయం,ఔటర్ రింగ్ రోడ్ వంటి ప్రాజెక్టుల ద్వారా హైదరాబాద్ రూపురేఖలను పూర్తిగా మార్చిన ఘనత చంద్రబాబునాయుడుదని గుర్తు చేశారు. నేటి ఆధునిక తెలంగాణాకు సాంకేతిక,మౌలిక వసతులక బలమైన పునాది చంద్రబాబు వేశారన్నారు. 2014లో రాష్ట్ర విభజన అనంతరం సిఎం పదవి చేపట్టిన చంద్రబాబు అమరావతి రాజధాని రూపకల్పన,పోలవరం ప్రాజెక్టుకు నిర్మాణం,విశాఖపట్నంన ఆర్థిక,ఐటీ రాజధానిగా అభివృద్ధి,రాయలసీమలో పారిశ్రామిక పెట్టుబడులు ఆకర్షించడం వంటి పలు ప్రధాన కార్యక్రమాలను చేపట్టారని వివరించారు. దేశ రాజకీయాల్లో కింగ్‌మేకర్‌గా కీలకపాత్ర పోషించి,జాతీయ స్థాయిలోనూ తెలుగు ప్రజల గౌరవాన్ని పెంచిన అరుదైన నాయకుడు చంద్రబాబు అని మంత్రి ఆనం పేర్కొన్నారు. టిడిపి పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగు ఆరి ఆత్మ గౌరవం అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలుగు వారి ఆత్మవిశ్వాసం అని బలంగా చెప్పొచ్చు,కష్టకాలాల్లోనూ పారీటని బలపర్చి,ఎప్పటికప్పుడు క్యాడర్‌కి ధైర్యం నింపుతూ ప్రజలతో అనుబంధాన్ని కొనసాగిస్తూ వచ్చిన చరిత్ర చంద్రబాబునాయుడుదేనన్నారు.నేటి రోజుల్లో కూడ సంక్షేమం,అభివృద్ధి అనే రెండు చక్రాలతోఀ రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తూ,ప్రజల అంచనాలకు నెరవేర్చే దిశగా కృషి చేస్తున్నానని చెప్పారు. 30 ఏళ్ళ రాజకీయ ప్రయాణంలో 15 సంవత్సఆలకు పైగా సిఎంగా పనిచేయడం ఒక విశిష్టమైన రికార్డు.ఇంత దీర్ఘకాలం రాష్ట్ర ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం చంద్రబాబు నాయకత్వానికి,సామరా ధ్యనికి నిదర్శనమని తెలిపారు. హైదరాబాద్‌లో నాడు హైటెక్ సిటీని రూపకల్పన చేసిన చంద్రబాబునాయుడు నేడు అమరావతిలో క్వాంటం వాలీకి రూపురేఖలువేస్తూ కొత్తతరం అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. నాడు సాఫ్ట్‌వేర్ రంగానికి శ్రీకారంచుట్టిన చంద్రబాబు నాయుడు నేడు పెరుగుతున్న సాంకేతికను ఎఐ ద్వారా అందిపుచ్చుకోవడం బాబు ప్రత్యేకతని అలాంటి విజనరీ నాయకుడిని నా హృదయపూర్వక అభినందనలు అని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. 30 ఏళ్ళ క్రితం సిఎంగా చంద్రబాబునాయుడు తొలిసారి ప్రమాణ స్వీకారం చేస్తున్న ఫొటో ఇది. దీన్ని కేవలం ఫొటోగానే చూడకూడదు.ఇదొక చరిత్ర.తెలుగు ప్రజల తలరాతలను మార్చిన అద్భుత ఘట్టం.తెలుగు జాతి ఖ్యాతి దశదిశలా ప్రపంచం మొత్తం వ్యాప్తం చెందడానికి కారణభూతమైన మహత్తర సన్నివేశం.నాయుడంటే అధికారాన్ని అనుభవిచేవాడు కాదు.ముందుండి నడిపించే వాడని నిరూపించిన సందర్భం.ఈ 30 ఏళ్ళల్లో చంద్రబాబు ఎన్నో ఎత్తుపల్లాలు చూశారు. నాలుగు సార్లు సిఎం అయ్యారు. 3 సార్లు ప్రతిపక్ష నేతగా వ్యవహరించారు. 30 ఏళ్ళ ప్రస్థానంలో ఆయన రాజకీయాల వైపే కాదు.తెలుగు రాష్ట్రాల ప్రజలపై చెరగని ముద్ర వేశారు. ఐటి విప్లవం తెచ్చినా,విద్యుత్ సంస్కరణలు చేసినా ప్రజల కోసమే. టెక్నాలజీ గురించి మాట్లాడేది ప్రజల కోసమే...టెక్నాలజీని ప్రభుత్వ శాఖలతో అనుసంధానం చేసింది ప్రజల కోసమేనన్నారు.30 ఏళ్ళ క్రితం చంద్రబాబు తొలాసారిగా ఎపీ సిఎంగా భాధ్యతలు చేపట్టి ఉమ్మడి రాష్ట్ర రాధాని హైదరాబాద్‌కు కొత్త లుక్ తెచ్చారు. రాజధాని ప్రాంతాన్ని కేవలం నగరంగా చూడకుండా..రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి గ్రోత్ ఇంజెన్‌లా మార్చారు.

## ఆలమూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పై ఎసిబి దాడులు

**ఆలమూరు(కోనసీమ బ్యూరో ),సెప్టెంబర్ 01,(ప్రభాతవార్త):** ఆలమూరు సబ్ రిజిస్టర్ కార్యాలయం పై సోమవారం రాత్రి ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. సబ్ రిజిస్టర్ కోన విమల సరోజని కుమారి, డ్రైవర్ దాసరి దుర్గాప్రసాద్ ద్వారా ఓ రైతు నుంచి రూ. 28వేలు డబ్బులు తీసుకుంటూ రాజమండ్రి ఏసీబీ డి.ఎస్.పి కిషోర్ కుమార్ దాడి చేసి పట్టుకున్నారు. ఆలమూరు మండలం, బడుగువానిలంక గ్రామానికి చెందిన గట్టి సుబ్రహ్మణ్యంకు చెందిన ఎకరా 36 సెంట్లు భూమిని తన కుమారుడుకి రిజిస్ట్రేషన్ చేయడానికి రూ. 50 వేలు లంచం అడిగారని చివరకు రూ.28 వేలకు ఒప్పుకున్నారని రైతు పిర్యాదు చేయడంతో ఏసీబి అధికారులు వల పన్ని పట్టుకున్నారు. అంతేగాక మరో రూ.35 వేలు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అనధికారికంగా ఉండటాన్ని దాడుల్లో పట్టుకున్నారు. ఆ నగదును సీజ్ చేయడంతో పాటు సబ్ రిజిస్టర్, కార్ డ్రైవర్‌ను అదుపులో తీసుకున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఏసీబీ అధికారులు వాసు, కృష్ణ, భాస్కర్, సతీష్ పాల్గొన్నారు.

## ఎన్నో సంక్షోభాలను పరిష్కరించిన నేత చంద్రబాబు : మంత్రి గొట్టిపాటి

**విజయవాడ,సెప్టెంబరు 1,ప్రభాతవార్త ప్రతినిధి:**ముఖ్యమంత్రిగా చంద్రబాబు తొలిసారి భాధ్యతలు చేపట్టి నేటితో 30 ఏళ్ళు పూర్తి చేసుకోవడం శుభపరిణామమని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. చంద్రబాబు పాలన రెండు తెలుగు రాష్ట్రాలకు స్వర్ణయుగమని పేర్కొన్నారు. 15 ఏళ్ళ కాలంలో అనేక సంక్షోభాలను పరిష్కరించిన నేత అని ప్రశంసించారు. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా హైదరాబాద్‌ను ప్రపంచ పటంలో నిలబెట్టి తెలుగు వారికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని కొనియాడారు. 'నాడు చంద్రబాబు రూపొందించిన విజన్-2020 కలను సాకారం చేసి చూపించారు. దేశంలో నదుల అనుసంధానానికి ఆయన ఆద్యుడు. విద్యుత్,ఆర్థిక సంస్కరణలతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి బాటలు వేశారు. ప్రతి కుటుంబం నుంచి ఒక ఐటీ ఉద్యోగి ఉండేలా నాడు యువత భవిష్యత్తుకు బాటలు వేశారు. ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలనే లక్ష్యంతో నేడు కృషి చేస్తున్నారు. నవ్యాంధ్ర నిర్మాణానికి విజన్ 2047 లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకెళ్తున్నారు. సంక్షేమం,అభివృద్ధికి సమ ప్రాధాన్యం ఇస్తూ పేదరిక నిర్మూలనకు శ్రీకారం చుట్టారు. అమరావతి,పోలవరం నిర్మాణం...విశాఖను,ఆర్థిక,ఐటీ రాజధాని,రాయలసీమను పారిశ్రామిక కేంద్రంగా మార్చేందుకు చంద్రబాబు కృషి చేస్తున్నారు'అని గొట్టిపాటి పేర్కొన్నారు.

## పిసిసిఎఫ్‌గా చలపతిరావు బాధ్యతల స్వీకరణ

**విజయవాడ,సెప్టెంబరు1.ప్రభాతవారప్రతినిధి:**రాష్ట అటవీ దళాల నూతన అధిపతి(పీసీసీఎఫ్)గా 1994 బ్యాచ్‌కు చెందిన ఐఎఫ్ఎస్ అధికారి పివీ చలపతిరావు నియమితులయ్యారు. ప్రస్తుత పీసీసీఎఫ్ ఏకే నాయక్ పదవీ విరమణ చేయడంతో ఆయన స్థానంలో చలపతిరావును నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. అదే రోజు మంగళగిరి లోని అటవీశాఖ ప్రధాన కార్యాలయంలో చలపతిరావు భాధ్యతలు స్వీకరించారు. 2028 జూన్ నెలాఖరు వరకూ ఆయన ఈ పదవిలో కొనసాగుతారు.

### రెండురోజుల పాటు చిక్ జాజుర్ పాసింజర్ రద్దు

గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 1,ప్రభాతవార్త నైరుతి రైల్వే హుబ్లీ డివిజన్ పరిధిలోని బళ్లారి-రాయదుర్గం స్టేషన్ల మధ్య జరుగుతున్న రైల్వే అభివృద్ధి పనుల కారణంగా గుంతకల్లు-చిక్ జాజూర్-గుంతకల్లు మధ్య తిరిగే పాసింజర్ రైలు సర్వీసులను రెండురోజుల పాటు రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బళ్లారి-రాయదుర్గం సెక్షన్‌లో బండనహాళ్ళు,సోమలాపురం, రాయ దుర్గం స్టేషన్ల మధ్య కొత్తగా క్రాసింగ్ రైల్వే స్టేషన్లను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేస్తున్నందున గుంతకల్లు-చిక్ జాజుర్- గుంతకల్లు.

## విషాదంగా మారిన వినాయక నిమజ్జనం

### గణనాథుని ట్రాక్టర్‌ను ఢీకొన్న డిసిఎం వాహనం

### ఇద్దరు మృతి.. మరో ఏడుగురికి గాయాలు

**ఇటిక్యాల, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ప్రతిష్టించిన గణనాధుని నిమజ్జనం చేసేందుకు వెళుతుండగా మార్గమధ్యంలో గణనాథుని ట్రాక్టర్ ను డీసీఎం వాహనం బలంగా ఢీకొనడంతో ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందిన సంఘటన ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. అలాగే మరో ఏడుగురు కు గాయాలు తగలడంతో వినాయక నిమజ్జనం విషాదాంతంగా మారడంతో ఇటిక్యాల మండల కేంద్రంలో విషాద ఛాయలు అలుముకు న్నాయి. వివరాలు ఇలా ఉండగా ఇటిక్యాల ఎస్సై కే రవి కథనం మేరకు మండల కేంద్రంలోని చెన్నకేశవస్వామి ఆలయం వద్ద గణనాధుని ప్రతిష్టించగా 5 రోజులపాటు భక్తుల నుండి పూజలు అందుకున్న గణనాధుని 12 కిలోమీటర్ల దూరం ఉన్న బీచుపల్లి కృష్ణా నదిలో నిమజ్జనం చేసేందుకు ఆదివారం రాత్రి 10 గంటల సమయంలో గ్రామం నుండి బయలుదేరగా అర్ధరాత్రి సమయంలో 44వ నెంబర్ జాతీయ రహదారి కొట్టం ఇంజనీరింగ్ కాలేజీ సమీపము స్మశాన వాటిక వద్ద వెనుక నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న ఏపీ 39 వి.ఈ. 2898 గల డీసీఎం వాహనం గణనాథుని తీసుకెళ్తున్నా ట్రాక్టర్ ను డీసీఎం డ్రైవర్ అతివేగం అజాగ్రత్త వల్ల బలంగా ట్రాక్టర్ ను ఢీకొనడంతో అందులో ఉన్న జమ్మన్న (50) సంవత్సరాలు అక్కడే మృతి చెందారు. తీవ్ర గాయాలైన నరసింహుడు ను ( 48) అంబులెన్స్ లో చికిత్స కోసం తరలించగా మృతి చెందాడు.

అదే ట్రాక్టర్ లో ఉన్న మరో 7గురు వ్యక్తులు జ్ఞానేశ్వర్ టీ. నరేందర్. సి.మహేందర్. కె రమేష్.బి రాముడు. కే యశ్వంత్. సి మధు లకు గాయాలు కాగా అంబులెన్స్ లో వీరిని చికిత్స కోసం గద్వాల కర్నూలు ఆసుపత్రులకు తరలించినట్లు మృతుడు జమ్మన్న భార్య పార్వతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై కే రవి తెలిపారు.. సమాచారం అందుకున్న ఇటిక్యాల పోలీసులు సంఘ టన స్థలానికి చేరుకొని రోడ్డుపై ట్రాఫిక్ ఇబ్బందులు కలగ కుండా సహాయక చర్యలు చేపట్టారు.



ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి

## సిపిఎస్ రద్దు చేయాలి.. పాత పెన్షన్ విధానం అమలుచేయాలి

### ధర్నాలో ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి

**హైదరాబాద్ (ధర్నాచౌక్), సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** సీపీఎస్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలని ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం పీఆర్‌టియూ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో సీపీఎస్ అంతం, పీఆర్‌టియూ పంతం అనే నినాదంతో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. పుల్లం దామోదర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాకు ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి, ఏఐఫ్‌టియూ సెక్రటరీ జనరల్ సీఎల్ రోజ్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి వస్తే సీపీఎస్ రద్దు చేస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించారని గుర్తు చేశారు. సీపీఎస్ రద్దు చేసే వరకు పీఆర్ టియూ పోరాటం ఆగదని, ప్రభుత్వం తక్షణమే సీపీఎస్‌పై స్పందించాలని కోరారు. పీఆర్‌టియూ ఏ రాజకీయ పార్టీ వైపు చూడదని, రాజకీయ పార్టీలే పీఆర్‌టియూ వైపు చూస్తాయని స్పష్టం చేశారు. సీపీఎస్‌ను రద్దు చేసే అవకాశం కాంగ్రెస్ పార్టీకి వచ్చిందని, సీపీఎస్‌ను రద్దు చేస్తే, రేవంత్‌రెడ్డి ఉద్యోగ ఉపాధ్యాయుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతాడని, లేదంటే సీపీఎస్‌ను రద్దు చేసే ప్రభుత్వం ఈసారి అధికారంలోకి వస్తుందని హెచ్చరించారు. పీఆర్‌టియూ ధర్నాకు దిగితే ఎలా ఉంటుందో ప్రభుత్వానికి చూపించటానికే ఈ ధర్నా ఏర్పాటుచేశామని, ఇది కేవలం ప్రాక్టీస్ మ్యాచ్ మాత్రమేనని, ఫైనల్ మ్యాచ్ కాదని అన్నారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు గుండు లక్ష్మణ్, వెంకటరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి, కరీంనర్ అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లా ఇనుగుర్తి ప్రధానకార్యదర్శి పెరుమండల్ల రమేష్ మరియు 33 జిల్లాల అధ్యక్షకార్యదర్శులు, జేపీసీ బాధ్యులు నల్ల దుస్తులతో నిరసన తెలిపారు.

## విద్యుదాఘాతానికి గురై ఒకరి మృతి

**హైదరాబాద్ (దుండిగల్), సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** కూలీ పనులు చేస్తుండగా విద్యుత్‌షాక్‌కు గురై ఓ వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా, మల్యాల గ్రామానికి చెందిన గోపి(34) దంపతులు జీవనోపాధి కోసం నగరానికి వలన వచ్చి నాగోల్‌లో నివాసం ఉంటున్నారు. రోజువారి కూలీ పనులు చేసుకుంటూ ఉపాధి పొందు తున్నారు. దుండిగల్ పురపాలిక పరిధిలో భూగర్భ డ్రైనేజీ పనులకు గోపి కూలీగా వచ్చాడు. సోమవారం పైపులైన్ కోసం తవ్వుతుండగా భూగర్భంలో ఉన్న విద్యుత్ వైర్లకు పనిముట్లు తగిలి విద్యుత్‌షాక్‌కు గురై అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు.

## మహిళా సంఘాలకే చేపపిల్లల పెంపకం బాధ్యత



### మహిళల అభివృద్ధిలో తెలంగాణ రోల్‌మోడల్

### మహిళలకు సంచార చేపల విక్రయ వాహనాల పంపిణీలో డిప్యూటీసిఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్ (బేగంపేట) సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణాను రోల్‌మోడల్‌గా నిలిపేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం ప్రజాభవన్‌లో మహిళలకు సంచార చేపల విక్రయ వాహనాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.మహిళల అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలను చూసేందుకు దేశంలోని అన్ని రాష్ట్రాల వారు తెలంగాణా రాష్ట్రానికి వచ్చే పరిస్థితిని రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని 46వేల చెరువులు చేప పిల్లల పెంపకానికి 122కోట్ల రూపాయలు విడుదల చేసామని డిప్యూటీ ముఖ్యమంత్రి తెలియజేసారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో చేప, రొయ్య పిల్లల పెంపకం బాధ్యతలను స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగి స్తున్నామని, ప్రభుత్వం ఆమేరకు కార్యాచరణ రూపొందిస్తుందని ఆయన తెలిపారు.మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు వారితో సోలార్ పవర్ ప్లాంట్‌లు ఏర్పాటు చేయించి ప్రభు త్వమే వారి నుంచి విద్యుత్ కొనుగోలు చేసి ఆదాయం సమకేర్చే కార్యక్రమం చేపట్టిందని తెలిపారు.హైదరాబాద్ మహా నగరంలో మహిళల చేత పెద్ద ఎత్తున వ్యాపారం చేయించే ఆలోచన లో ప్రభుత్వం ఉందన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందజేస్తున్నా మన్నారు.ప్రతి సంవత్సరం 20వేల కోట్ల వడ్డీలేని రుణాలు పంపిణీ చేయాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించి మొదటి సంవత్సరంలో అందరి అంచనాలను తలకిందులు చేస్తూ రూ 21,600లు కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు.హైటెక్ సిటీ పక్కన శిల్పారామం వద్ద విలువైన స్థలాన్ని ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇచ్చి ఆర్థికంగా వారిని ప్రోత్స హిస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు.అన్ని జిల్లాల్లో ద్వాక్రా బజార్లో ఏర్పాటు ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు. రాష్ట్ర మహిళలు ఆర్థికంగా నిల దొక్కుకుని ప్రపంచంతో పోటీ పడాలని అన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాల రూపంలో ఇచ్చే ప్రతి రూపాయి రాష్ట్ర జీడీపీ పెరుగుదలకు దోహద పడుతుం దన్న నమ్మకంతో ఉన్నామన్నారు. పది సంవత్సరాలు పాలించిన పాలకులు స్వయం సహాయక సంఘాల సభ్యులను గాలికి వదిలి వేసార న్నారు. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టగానే మహిళలను, స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా నిలబెట్టేందుకు పెద్దఎత్తున సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. బలమైన కుటుంబ వ్యవస్థ కేవలం మహిళల ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు.

## అంతర్జాతీయ స్థాయిలో పర్యాటకం అభివృద్ధే లక్ష్యం

### వచ్చే ఐదేళ్లలో రూ.15వేల కోట్ల పెట్టుబడులు

### మంత్రి జూపల్లి కృష్ణారావు



సోమవారం ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయి దృష్టి ఆకర్షించా లనేది ప్రభుత్వ లక్ష్యమని పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వచ్చే ఐదేళ్లలో రూ. 15వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షించేలా తీర్చి దిద్దుతామని పేర్కొన్నారు. సోమవారం ప్రజా భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, సీతక్కతో కలిసి ఆయన మాట్లాడారు. దేశంలోనే తెలంగాణను అత్యంత ఇష్టపడే గమ్యస్థానంగా మార్చడమే ప్రధాన లక్ష్యమన్నారు.కనీసం మూడేళ్లలో మూడు లక్షల మందికి అదనంగా ఉపాధికల్పిస్తామని, దేశీయ, అంతర్జాతీయ పర్యాటకుల్ని దేశంలో ఐదు స్థానాల్లో ఒకటిగా ఉంటుందని తెలిపారు. అదేవిధంగా మన పండుగల విశిష్టత, సంస్కృతి అంతర్జాతీయంగా ప్రతిభింబించేవిధంగా ప్రత్యేక కార్యాచరణలతో ముందుకెళ్తున్నాం. రాష్ట్ర ఆదా యంలో 10 శాతం, అంతకంటే ఎక్కువ టూరిజం నుంచి వచ్చేవిధంగా కృషి చేస్తున్నట్లు వెల్లడిం చారు. అదేవిధంగా బ్రెజిల్‌లో ఏటా ఘనంగా నిర్వహించే రియో కార్నివాల్ తరహా కార్యక్రమాలను రాష్ట్రంలో చేపట్టనున్నామని వివ రించారు. ప్రకృతిని గొప్పగా ఆరాధించే ఉత్సవం బతుకమ్మ అని, అంతర్జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన పండుగను పెద్దఎత్తున కార్య క్రమాల కోసం ప్రణాళికలు రూపొందించా మన్నారు. 9 రోజుల పాటు 9 వేడుకలు వైభవంగా కొన సాగుతాయి. సెప్టెంబరు 21 నుంచి సెప్టెంబరు 30 వరకు ఉత్సాహలు ఆధ్యాత్మికతతో సందడి నెలకొననుంది.సెప్టెంబరు 21న వరంగల్‌లోని వేయి స్తంభాల గుడి వద్ద ప్రారంభమవుతుంది. 22 నుండి 24 వరకు, ప్రతి రోజు 34 జిల్లాల్లోని ముఖ్య ఆలయాలు, పర్యాటక, సాంస్క ృతిక ప్రదేశాల్లో వేడుకలకు ఏర్పాట్లు చేయనున్నట్లు పేర్కొన్నారు. రాజధాని హైదరాబాద్‌లోట్యాంక్ బండ్‌పై 27న బతుకమ్మ కార్నివల్ ఉండగా 28న ఎల్‌బి.స్టేడియంలో గిన్నిస్ వరల్డ్ రికార్డు ప్రయత్నం, 10,000 కంటే ఎక్కువ మంది మహిళలతో గరిష్ట సమూహం, 29న పీపుల్స్ ప్లాజాలో ఉత్తమ బతుకమ్మ పోటీ కార్యక్రమం, సెప్టెంబరు 29న ఐటి రంగం ఉద్యోగులు ఆర్‌డబ్ల్యూఏల పోటీలు,30న ట్యాంక్ బండ్ వద్ద గ్రాండ్ ఫ్లోరల్ పరేడ్, ఫ్లోరల్ హోళీ ఉంటాయన్నారు. అదేవిధంగా 28న బతుకమ్మ సైకిల్ రైడ్, 29నమహిళల బైకర్స్ రైడ్, 30న విన్టేజ్ కార్ ర్యాలీతో పాటు నాలుగు రోజులు మాధాపూర్‌లో స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో బతు కమ్మ థీమ్‌తో ఆర్ట్ క్యాంప్ నిర్వహిస్తామని చెప్పా రు. ఇక పీపుల్స్ ప్లాజాలో మహిళల స్వయం సహాయక సంఘాలతో కార్యక్రమం, బతుకమ్మ ఆకారంలో అలంకరించిన ఫ్లోట్స్ ఉంటా యని కృష్ణారావు వివరించారు. వెల్‌కమ్ డ్యాన్సులు ఢిల్లీ, ముంబై నుండి హైదరాబాద్‌కు వచ్చే అన్ని విమానాలలో ప్రదర్శిస్తారని పేర్కొన్నారు.

## చెరువులో పడిన వినాయక నిమజ్జన ఆటోట్రాలీ

### తండ్రీకొడుకుల దుర్మరణం



క్రేన్ సహాయంతో చెరువులో నుండి ఆటోట్రాలీని బయటకు తీస్తున్న ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం. ఇన్‌సెట్- శ్రీనివాస్, జాన్‌వెస్లీ(ఫైల్)

**హైదరాబాద్ (దుండిగల్), సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** గణపతి నిమజ్జనం కోసం వెళ్ళిన ఓ ఆటోట్రాలీ చెరువులో పడిపోయింది. ఈప్రమాదంలో ఆటోలో ఉన్న తండ్రి,కొడుకులు దుర్మరణం పాలైయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..దుండిగల్ పురపాలిక సంఘం, దుండిగల్ గ్రామానికి చెందిన డొక్క శ్రీనివాస్(34) సోనీ దంపతులు. వీరికి ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. దంపతులు ఇరువురు వారంతపు సంతలలో కూరగాయాలు విక్రయించుకూంటు కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. స్థానికంగా ఏర్పాటు చేసిన గణపతి నిమజ్జనం చేసేందుకు ఆదివారం సాయంత్రం శ్రీనివాస్ తన ఆటోట్రాలీతో కిరాయికి వెళ్ళాడు. తండ్రితో పాటు అతని పెద్ద కుమారుడు జాన్‌వెస్లీ(7) వెంట వెళ్ళాడు. చెరువు నిమజ్జన కేంద్రం వద్ద గణపతిని దింపగా ఆటోట్రాలీని తిప్పుకొని వచ్చేందుకు శ్రీనివాస్ ముందుకు వెళ్ళి తిరిగి రాలేదు. అయితే నిమజ్జనం అనంతరం కాలనీవాసులు కాల్ చేస్తే శ్రీనివాస్ స్విచ్ రావడంతో పాటు ఆటోట్రాలీ కనిపించలేదు. ఇంటికి వచ్చి చూడగా అక్కడ లేకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబసభ్యులు చెరువు పరిసర ప్రాంతాలు, కాలనీలో వెతికిన ఫలితం లేకపోవడంతో పోలీసులు ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఉదయం పోలీసులు చెరువు కట్టపై పరిశీలించగా నిమజ్జన కేంద్రం నుండి సుమారు 50మీటర్ల దూరంలో కట్ట పక్కన చెట్ల కొమ్మలు విరిగిపోయి ఉండడాన్ని గమనించారు. అను మానంతో డిఆర్ఎఫ్ బృందాలను రప్పించి గాలింపు చర్యలు చేపట్టారు. సుమారు మూడు గంటల శ్రమించి ఆటోట్రా లీని కనిపెట్టి వెలికి తీశారు. తండ్రి కొడు కులు ఇరువురు ఆటో ట్రాలీలో విగత జీవులుగా ఉన్నారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం వైద్యశాలకు తరలించారు. కాగా ఆటోట్రాలీ చెరువు లో నుండి బయటకు తీయగానే మృతుల కుటుంబసభ్యులు చేసిన రోదనలు స్థానికులను సైతం కంటతడి పెట్టిం చాయి. పోలీసులు కేసు నమో దు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

### అధికారుల నిర్లక్ష్యమే?

దుండిగల్ పెద్ద చెరువు కట్ట అడగడుగునా ప్రమాదకరంగానే ఉంది. చెరువు వద్ద నిమజ్జన కేంద్ర ఏర్పాటు చేసిన అధికారులు సరియైన ఏర్పాట్లు గాని, పర్యవేక్షణ గాని లేదని పలువురు ఆరోపించారు. రాత్రి వేళలో తగిన సిబ్బందిని సైతం ఏర్పాటు చేయకలేపోయారన్నారు. చెరువు కట్ట ప్రమాదకరంగా ఉన్నప్పుడు అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. హెచ్చరిక బోర్డులు, భారీకేడ్ల వంటివి ఏర్పాటు చేయకపోవడంపై స్థానికులు మండ పడుతున్నారు. అధికారుల నిర్లక్ష్యవైఖరి వలనే తండ్రికొడుకులు మృత్యువాత గురైయ్యారనే విమర్శలు వెలువడ్డాయి.

## సిఎం చంద్రబాబు 30 ఏళ్ల పాలనా అభివృద్ధి ప్రయాణం

### -పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా సంబరాలు

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్ 1:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 30 ఏళ్ల అభివృద్ధి ప్రయాణాన్ని కొనియాడుతూ మంగళగిరిలోని కేంద్ర కార్యాలయంలో ఘనంగా సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మాట్లాడుతూ "తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నేటి రోజు ఒక శుభదినం, సంతోషకరమైన సందర్భం. నేటి నుంచి కచ్చితంగా ముప్పై సంవత్సరాల క్రితం, 1995 సెప్టెంబర్ 1వ తేదీన, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తొలిసారిగా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. హైదరాబాదులోని రాజ్‌భవన్‌లో 45 ఏళ్ల పిన్న



వయసులోనే ఆయన ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించడం రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచింది. ఆనాటి విపత్కర పరిస్థితుల్లో స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి నాయకత్వంలో పార్టీ ఎదుర్కొన్న ఇబ్బందులను గమనించి, పార్టీ గౌరవాన్ని కాపాడేందుకు నారా చంద్రబాబు నాయుడ ముందుకు వచ్చారన్నారు.ఆయన ముఖ్యమంత్రి పదవిని చేపట్టడం వెన్నుపోటు కాదని, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడిన చారిత్రక నిర్ణయం. ఇప్పటివరకు నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఘనత దేశంలో అరుదుగా దక్కిన గౌరవం అని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ఆయన చేసిన కృషిని గుర్తుగా ప్రపంచ స్థాయి శంషాబాద్ విమానాశ్రయ నిర్మాణం, అమరావతి రాజధాని నిర్మాణ ప్రయత్నాలు, పేదల సంక్షేమానికి చేపట్టిన పథకాలే నిదర్శనం. స్వర్గీయ ఎన్టీఆర్ గారు రూ.2ల బియ్యంతో పేదవాడికి న్యాయం చేసినట్లే, నేడు చంద్రబాబు నాయుడు గారు పేదరిక నిర్మూలన, ఆర్థిక పరిపుష్టి లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తున్నారు. ముప్పై సంవత్సరాల క్రితం ప్రమాణ స్వీకారం చేసిన ఆ రోజును గుర్తుచేసుకుంటూ ఈరోజు మనందరం గర్వపడాలి" అని వారు అభిప్రాయపడ్డారు. మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు దేశ ఆర్థిక దిశనే మార్చేశారు అనడం అతిశయోక్తి కాదు. కంప్యూటర్ యుగానికి శ్రీకారం చుట్టి, ఐటీ విప్లవానికి నాంది పలికారన్నారు. మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు, కెడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ నెట్టెం రఘురామ్, ఏపీ బ్రహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ బుచ్చి రాంప్రసాద్ , ఏపీ లీడ్ క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు, మాజీ ఎమ్మెల్యే భూమ బ్రహ్మానంద రెడ్డి, రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ ఛైర్మన్లు నాగుల్ మీరా, నీలాయపాలెం విజయ్ కుమార్, బుచ్చి రాంప్రసాద్, పినిపే ఈశ్వర్, గొట్టుముక్కల రఘురామ్ రాజు, దూండీ రాకేష్, గోనుగుండ్ల కోటేశ్వరరావు, నీలాయపాలెం విజయ్ కుమార్, పార్టీ నాయకులు బొద్దులూరి వెంకటేశ్వరరావు, ఏవి రమణ, ఎంఎస్ బేగ్, చిట్టిబాబు, సుఖవాసి శ్రీనివాసరావు, సప్పిడి రాజశేఖర్, బండారు వంశీకృష్ణ, హనుమంతరావు, వల్లూరి కిరణ్, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్ర బాబు పాల్గొన్నారు

### బిసిలకు 42 శాతం రిజర్వేషన్ విషయంలో..

## ప్రభుత్వం నాటకాలు ఆడుతోంది

### రైతులు, విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడం లేదు

### బిఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నాటకాలడుతోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డా.దాసోజు శ్రావణ్ అన్నారు. సోమవారం తెలంగాణ శాసన మండలి మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజల సంఖ్యను సరిగ్గా అంచనా వేయడానికి కూడా సామర్థ్యం లేదని పేర్కొన్నారు. బీసీ ప్రజల భావోద్వేగాలను దృష్టిలో ఉంచకపోవడం, రాష్ట్రపతి వద్ద బిల్ ఉన్నప్పటికీ జంతర్మంతర్ వద్ద ధర్నాలు, ఆర్డినెన్సు ద్వారా నాటకాలు సృష్టిస్తున్నారనీ తెలిపారు. బీసీ బిల్లుకు పార్టీ తరఫున మద్దతు ఇవ్వగా, బీసీ ఆర్డినెన్సుకు కూడా మద్దతు ఇచ్చారని, రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రాజ్యాంగాన్ని గౌరవించడం అసంపూర్ణం అని స్పష్టం చేశారు. కేబినేట్ మంత్రులు సరైన పద్ధతులు పాటించడం లేదని ఆయన మండిపడ్డారు. బుసాని వెంకటేశ్వర్ రావు సర్వేలో 160 కోట్లు వ్యయం చేయబడినప్పటికీ తప్పుడు సర్వే చూపించబడిందని, 2014లో కేసీఆర్ చేసిన సర్వేతో పోలిస్తే పెద్ద తేడా ఉందని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ల విషయంలో ఆసక్తి చూపకపోవడం, కేంద్ర మంత్రులు, ఎంపీలు ఉన్నా కూడా కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తెలంగాణలో చీకటి వ్యవహారాలను కొనసాగిస్తున్నాయని విమర్శించారు. కేసీఆర్ సేవలను తగ్గించడానికి, తప్పుడు సర్వేలు, అసమర్థ నిర్ణయాలతో ప్రజలపై బురద జల్లుతున్నారని, రాష్ట్ర పంట ఉత్పత్తి, రైతుల సమస్యలు, గురుకుల హాస్టల్స్‌లో విద్యార్థుల భోజనం, ఆరోగ్య సమస్యలు ప్రభుత్వ నిరక్ష్యాన్లికి ప్రత్యక్ష ఉదాహరణలు అని డా. శ్రావణ్ తెలిపారు. ఈ అసమర్థత, నాటకాలు, రాజ్యాంగం పట్ల ఆసక్తి లేకపోవడం రాష్ట్రానికి, ప్రజలకు నష్టాన్ని కలిగిస్తున్నదన్నారు.

02-09pg10 12 ONG_02-09pg10.qxd 9/1/2025 10:32 PM Page 1



# టీ20లో.. డేంజర్ బ్యాటర్లు


హెన్రిచ్ క్లాసెన్


సూర్యకుమార్ యాదవ్


అభిషేక్ శర్మ

## జాబితాలో ఇద్దరు భారత్ ప్లేయర్లు

**న్యూఢిల్లీ:** టి20 అంటేనే దూకుడు, రన్స్, వికెట్స్, సెంచరీలతో ఆద్యాంతరం ఉత్కంఠభరితం. అటువంటి టి20లో ప్రమాదకర బ్యాటర్లు కూడా ఉన్నారు. ఈ జాబితా లో ఇద్దరు టీమిండియా, ఓ దక్షిణాఫ్రికా ప్లేయరు ఉన్నారు. ఈ ముగ్గురు బ్యాటర్లు టి20 క్రికెట్‌లో తమ విధ్వంసక బ్యాటింగ్‌తో ప్రపంచవ్యాప్తంగాగుర్తింపు పొందారు. వీరిలో హెన్రిచ్ క్లాసెన్ అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించినప్పటికీ, అతని ఆటతీరు ఇంకా ప్రశంసలు అందుకుంటోంది. అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ ఇద్దరూ ప్రస్తుతం భారత టి20 జట్టులో కీలక సభ్యులుగా కొనసాగు తున్నారు. దక్షిణాఫ్రికాకు చెందిన హెన్రిచ్ క్లాసెన్ ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యుత్తమ బ్యాటర్‌గా గుర్తింపు ఉంది. హెన్రిచ్ క్లాసెన్‌ను అత్యుత్తమ బ్యాటర్‌గా ఎంచుకోవడానికి ప్రధాన కారణం, అతను అరుదైన రీతిలో సిక్సర్లు కొట్టగల సామర్థం. ఇది అతన్ని ఇతర బ్యాటర్ల నుంచి ప్రత్యేకంగా నిలబెడుతుంది.

క్లాసెన్ దక్షిణాఫ్రికా తరఫున, అలాగే సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో తన విధ్వంసకర బ్యాటింగ్‌తో కీలక ఆటగాడిగా నిలిచాడు. క్లాసెన్ ఈ ఏడాది ప్రారంభంలో అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించినప్పటికీ, అతని దూకుడు బ్యాటింగ్ ఇప్పటికీ గుర్తింపు పొందింది. అలాగే ఎడమచేతి వాటం బ్యాటర్ అభిషేక్ శర్మ పవర్ హిట్టింగ్‌తో భారత జట్టులో తన స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. అభిషేక్ ఇప్పటికే తన చిన్న టి20 కెరీర్‌లో రెండు సెంచరీలు సాధించాడు. అభిషేక్ ఇంగ్లాండ్‌పై వాంఖడేలో సాధించిన సెంచరీని కూడా రికార్డుగా ఉంది. ఐపిఎల్‌లో అతని అద్భుత ప్రదర్శన, నిలకడగా పరుగులు సాధించడం కూడా ఈ జాబితాలో చేరడానికి ప్రధాన కారణం. ఇక సూర్యకుమార్ యాదవ్ విషయానికి వస్తే భారత టి20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఈ జాబితాలో మూడో స్థానంలో ఉన్నాడు. సూర్య వద్ద ఉన్న అనేక రకాలైన వినూత్న షాట్‌లు, అన్ని దిశల్లోనూ బంతిని బాదగలిగే సామర్థం అతన్ని ఈ జాబితాలో చేర్చడానికి దోహదపడ్డాయి. సూర్య కుమార్ టీ20 ఫార్మాట్‌లో ఇప్పటికే తన ముద్ర వేశాడు. భారత జట్టుకు ఒక కీలక సభ్యుడిగా కొనసాగుతున్నాడు.



## ఇంటర్నేషనల్ గ్రాండ్ ప్రిక్స్..
# భారత్‌కు డబుల్స్ టైటిల్స్
### వంశ్-శ్రావణి, అన్య-ఏంజెల్‌కు 2 స్వర్ణాలు

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ గ్రాండ్‌ప్రిక్స్‌లో భారత్ ప్లేయర్లు డబుల్స్ టైటిల్‌ను గెలుచుకున్నారు. పూణేలో జరిగిన 2025 ఇండియా జూనియర్ ఇంటర్నేషనల్ గ్రాండ్ ప్రిక్స్‌లో యువ భారత షట్లర్లు వంశ్ దేవ్-శ్రావణి వాలేకర్, ఆన్య బిష్ట్-ఏంజెల్ పునేరా డబుల్స్ ఈవెంట్లలో రెండు టైటిళ్లను సాధించారు. జపాన్‌కు చెందిన కజుమా కవానో అండర్19 పురుషుల సింగిల్స్, డబుల్స్‌ను గెలుచుకుని చిరస్మరణీయమైన డబుల్ కిరీటాన్ని సాధించాడు. ఆల్ ఇండియా మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్‌లో, అన్‌సీడెడ్ ద్వయం వంశ్ దేవ్-శ్రావణి వాలేకర్ 21-12, 21-13 తేడాతో రెండవ సీడ్ సి లాల్రామ్‌సంగా-తారిణి సూరిని ఓడించి కేవలం 28 నిమిషాల్లోనే స్వర్ణాన్ని కైవసం చేసుకుంది. అలాగే అండర్19 మహిళల డబుల్స్‌లో, మరో అన్‌సీడెడ్ భారత జంట, అన్య బిష్ట్-ఏంజెల్ పునేరా, జపాన్‌కు చెందిన ఐదవ సీడ్ అయోయ్ బన్నో-యుజు ఉనోలపై తలపడింది. తొలి గేమ్‌ను 21-23 తేడాతో కోల్పోయిన తర్వాత, భారత ద్వయం 21-12 తేడాతో ఆధిపత్య విజయంతో పుంజుకుంది. ఆ తర్వాత 70 నిమిషాల పాటు జరిగిన ఉత్కంఠభరితమైన పోరాటంలో 21-17 తేడాతో స్వర్ణాన్ని కైవసం చేసుకుంది. జపనీస్‌తో జరిగిన ఫైనల్‌లో తొమ్మిదో సీడ్ కజుమా కవానో 23-21, 18-21, 25-23 తేడాతో రెండో సీడ్ హ్యుగా టకానోను ఓడించింది. అలాగే యుజునో వటనాబే 16-21, 21-13, 21-17 తేడాతో పదో సీడ్ యురికా నాగపుచిని ఓడించి అండర్ 19 మహిళల సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకుంది. దీంతో భారత్ రెండు బంగారు పతకాలు, ఒక రజతం మరియు నాలుగు కాంస్య పతకాలతో ముగించింది.

## వరల్డ్ టేబుల్ టెన్నిస్‌లో.. రన్నరప్‌గా హర్మీత్



**న్యూఢిల్లీ:** వరల్డ్ టేబల్ టెన్నిస్ ఫీడర్ 2025 ఒలోమోక్‌లో భారత్ ఆటగాడు హర్మీత్ దేశాయ్ పురుషుల సింగిల్స్‌లో రన్నరప్‌గా నిలిచాడు. చెక్ రిపబ్లిక్‌లోని ఒలోమౌక్‌లో జరిగిన ఈ పోటీలో మూడో సీడ్ దేశాయ్, 38 నిమిషాల పాటు జరిగిన టైటిల్ పోరులో ఇరాన్‌కు చెందిన నోషాద్ అలామియన్‌తో జరిగిన హోరాహోరీ పోరులో 9-11, 11-6, 8-11, 11-9, 8-11 తేడాతో ఓడిపోయాడు. ఏడో సీడ్ చేతిలో భారత ఆటగాడు ఓటమి పాలయ్యాడు. చివరికి నిర్ణయాత్మక ఆట అంతా క్యాచ్‌అప్ ఆడాల్సి రావడంతో అతను కుప్పకూలిపోయాడు. పురుషుల సింగిల్స్ ఫైనల్‌కు చేరుకోవడానికి దేశాయ్ అంతకుముందు జపాన్‌కు చెందిన సోటా నోడాను వరుస గేమ్‌లలో 3-0 తేడాతో ఓడించాడు. టోర్నమెంట్‌లో తన ప్రచారాన్ని మొదటి రౌండ్‌లో ఇమాన్యుయేల్ ఒటల్వారోపై 3-0 తేడాతో ప్రారంభించాడు. ఆ తర్వాత దేశాయ్ రెండో రౌండ్‌లో జాకుబ్ జెలింకాను 2-3 తేడాతో ఓడించి, జపాన్‌కు చెందిన ర్యుసేయ్ కవాకమిపై 3-1 తేడాతో విజయం సాధించాడు. ఆ తర్వాత అతను సెమీస్‌లో నోడాను ఓడించే ముందు క్వార్టర్ ఫైనల్స్‌లో లారెన్స్ డెవోస్‌ను 3-1 తేడాతో ఓడించాడు.

## ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో..
# ఓడిన సాత్విక్, చిరాగ్ జోడీ



**న్యూఢిల్లీ:** బిడబ్ల్యూఎఫ్ ప్రపంచ ఛాంపియన్ షిప్ 2025లో భారత స్టార్ బ్యాడ్మింటన్ జోడీ సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి, చిరాగ్ శెట్టికి నిరాశ ఎదురైంది. సెమీఫైనల్ మ్యాచ్‌లో ఈ భారత జోడీ చైనాకు చెందిన చెన్ బో యాంగ్, లియూ యీ జోడీ చేతిలో ఓడిపోయింది. దీంతో ఫైనల్‌కు ప్రవేశించే అవకాశం కోల్పోయి కాంస్య పతకంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఫ్రాన్స్‌లో ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్ మొదటి రెండు గేమ్స్‌లో భారత జోడీ అద్భుతమైన ప్రదర్శన కనబరిచింది. తొలి గేమ్‌లో సాత్విక్-చిరాగ్ 9-3 ఆధిక్యాన్ని సాధించారు. అయితే ఆ తర్వాత చైనా జోడీ పుంజుకుని 21-19తో తొలి గేమ్‌ను గెలుచుకుంది. రెండో గేమ్‌లో భారత జోడీ మళ్లీ తమ పట్టు నిలుపుకుని 21-18తో గెలిచి మ్యాచ్‌ను సమం చేసింది. మూడో, చివరి గేమ్‌లో చైనా జోడీ మరోసారి తమ ఆటను మెరుగుపరుచుకుని 21-12తో భారత జంటను ఓడించి మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. ఈ ఓటమితో ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో భారత బృందం ప్రయాణం ముగిసింది. గతంలో ఈ భారత జోడీ ఇండోనేషియా, సింగపూర్, చైనా ఓపెన్ టోర్నమెంట్‌లలో క్వార్టర్ ఫైనల్స్ వరకు చేరుకుంది. సాత్విక్‌చిరాగ్ జోడీకి ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో ఇది రెండో కాంస్య పతకం. గతంలో 2022లో జరిగిన ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కూడా ఈ జోడీ కాంస్య పతకాన్ని గెలుచుకుంది.





## ఫిడే ర్యాంకింగ్స్‌లో..
# వరల్డ్ నంబర్ 1గా కార్ల్‌సన్
### అత్యున్నత స్థాయికి ప్రజ్ఞానంద

**న్యూఢిల్లీ:** ఫిడే ర్యాంకింగ్స్‌లో భారత్ గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞానంద తనకెరీర్‌లో అత్యున్నత స్థాయికి చేరుకున్నాడు. అత్యున్నత ర్యాంక్ పొందిన భారతీయ మహిళ కోనేరు హంపి, ఆమె ప్రపంచంలో 6వ స్థానంలో ఉంది. ఇక కార్ల్‌సెన్ ప్రపంచ నంబర్ 1 స్థానంలో కొనసాగుతున్నాడు. అతని తర్వాత అమెరికన్ గ్రాండ్‌మాస్టర్లు హికారు నకమురా మరియు ఫాబియానో కరువానా వరుసగా 2 మరియు 3 స్థానాల్లో ఉన్నారు. క్లాసికల్ రేటింగ్ అప్‌డేట్‌లో ఆర్ ప్రజ్ఞానంద కెరీర్‌లో అత్యధికంగా 2785ఎ లో స్కోరు సాధించాడు. దీంతో మొత్తం మీద అతన్ని 4వ స్థానంలో చేరుకున్నాడు. అంతేకాకుండా భారతదేశంలో అత్యధిక రేటింగ్ పొందిన క్లాసికల్ ఆటగాడిగా నిలిచాడు. ఆగస్టులో సింక్‌ఫీల్డ్ కప్‌లో ప్రజ్ఞానంద రెండవ స్థానంలో నిలిచాడు. ఇది అతనికి ఆరు రేటింగ్ పాయింట్లను సంపాదించిపెట్టింది. ఇక భారతదేశపు ఇతర అగ్రశ్రేణి క్లాసికల్ ఆటగాళ్లలో అర్జున్ ఎరిగైసి 5వ స్థానంలో (2771 ఎలో) మరియు ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ డి గుకేష్ 6వ స్థానంలో (2767 ఎలో) ఉన్నారు. గ్లోబల్ టాప్ 10లో చోటు దక్కించుకున్న ప్రముఖ ఆటగాడు జర్మనీకి చెందిన విన్సెంట్ కీమర్. అతను చెన్నై గ్రాండ్ మాస్టర్స్ 2025లో ఆధిపత్య ప్రదర్శన తర్వాత 21 రేటింగ్ పాయింట్లు సాధించి ఎలైట్ బ్రాకెట్‌లోకి దూసుకెళ్లాడు.

# రూ.1.05 లక్షలకు చేరిన తులం బంగారం!

**ముంబయి,సెప్టెంబరు 1:** బంగారం ధరలు, వెండి ధరలు భారీగా పెరుగుతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా భారత్‌లో రికార్డు స్థాయికి చేరుకుంటున్నాయి. ఎంసీఎక్స్‌లో బంగారం ధర పాత రికార్డులన్నీ బద్దలు కొడుతూ సరికొత్త రికార్డులను నెలకొల్పింది. సోమవారం పసిడి, వెండి ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ ప్రకారం.. సోమవారం బంగారం రూ.2,404 పెరిగి తులం ధర రూ.1,04,792కి చేరుకుంది. మరోవైపు, వెండి ధర రూ.5,678 పెరిగి కిలోకు రూ.1,23,250కి పెరిగింది. సోమవారం బంగారం, వెండి ధరలు పెరగడానికి కారణం యూఎస్ డాలర్ బలహీనపడడం, సెప్టెంబర్‌లో ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేటు తగ్గించే అంచనాలు, ట్రంప్ సుంకాలకు సంబంధించిన అనిశ్చితి నేపథ్యంలో బంగారం ధరలు పెరిగినట్లు తెలుస్తోంది. యూఎస్ సుంకాల కారణంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు బంగారానికి దన్నుగా నిలుస్తున్నాయని ఈ క్రమంలో డిమాండ్ పెరుగుతోందని నిపుణులు అంచనా. ఈ ఏడాది బంగారం తులానికి రూ.1.08లక్షల వరకు పెరిగే అవకాశం ఉందని, వెండి ధర కూడా కిలోకు రూ.1.30లక్షలు చేరుకునే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఒకటో తేదీ నుంచి ఇప్పటి వరకు 24 క్యారెట్ల బంగారం ధర రూ.76,162 నుంచి రూ.1,04,792కి పెరిగింది. ఈ సమయంలో మొత్తం బంగారం ధర రూ.28,360 వరకు పెరిగింది. అదే సమయంలో వెండి కిలోకు రూ.86,017 నుంచి రూ.1,23,250కి చేరుకుంది. ఏకంగా రూ.37,233 ధర పెరిగింది.



గతేడాది బంగారం రూ.12,810 పెరగడం విశేషం. ప్రస్తుతం ఢిల్లీలో 24 క్యారెట్ల తులం పసిడి ధర రూ.1,06,030 ఉండగా 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.97,200 గా ఉన్నది. ఇక ముంబయి నగరంలో 24 క్యారెట్ల పుత్తడి రూ.1,05,880 ఉండగా 22 క్యారెట్ల బంగారం ధర రూ.97,050 వద్ద ట్రేడవుతుంది. కోల్‌కతాలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,05,880 ఉండగా 22 క్యారెట్ల పసిడి ధర రూ.97,050 వద్ద కొనసాగుతుంది.

వాస్తవానికి గతవారంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఫెడరల్ అప్పీల్స్ కోర్టులో ఎదురుదెబ్బ తగిలిన విషయం తెలిసిందే. ట్రంప్ వాణిజ్య భాగస్వామ్య దేశాలపై విధించిన సుంకాలను కోర్టు తప్పుపట్టింది. ట్రంప్ అధ్యక్ష అధికారులను దుర్వినియోగం చేశారని కోర్టు పేర్కొంది. అయితే, సుప్రీంకోర్టులో అప్పీల్ చేసేందుకు కోర్టు అక్టోబర్ 14 వరకు అవకాశం ఇచ్చింది. ఆ క్రమంలో డాలర్ బలహీనపడింది. పెట్టుబడి దారులు బంగారం కొనుగోళ్లపై ఆసక్తి చూపించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల ప్రణాళిక, వాణిజ్య యుద్ధం భయం కారణంగా పెట్టుబడి దారులు బంగారం సురక్షితంగా ఉంటుందని భావించి కొనుగోలు చేస్తున్నారని బులియన్ వ్యాపారులు చెబుతున్నారు. డాలర్‌తో పోలిస్తే రూపాయి పతనం కూడా బంగారం పెరగడానికి కూడా మారడానికి ప్రధాన కారణం. మరో వైపు చైనా, రష్యా వంటి దేశాలు పెద్ద మొత్తంలో బంగారాన్ని కొనుగోలు చేయడంతో మార్కెట్లో బంగారం డిమాండ్ పెరిగింది. రష్యాఉక్రెయిన్ యుద్ధం ముగియకపోవడంతో అస్థిరత కారణంగా పెద్ద ఎత్తున బంగారంపై పెట్టుబడులు పెడుతున్నారు.

## రిలీజ్‌కు ముందే శాంసంగ్ ఎస్25 ఫీచర్లు లీక్!



**ముంబయి, సెప్టెంబరు 1:** ప్రముఖ స్మార్ట్‌ఫోన్ తయారీ సంస్థ శాంసంగ్ తన ఫ్లాగ్‌షిప్ ఎస్ సిరీస్‌లో గెలాక్సీ ఎస్25 ఫ్యాన్ ఎడిషన్ (ఎఫ్ఇ) 5జీ స్మార్ట్‌ఫోన్ ఫీచర్లు విడుదలకుముందే లీక్ అయ్యాయి. ఈనెల 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్న ఫోన్‌తో పాటు గెలాక్సీ ట్యాబ్ ఎస్11 సిరీస్‌కూడా విడుదల చేస్తోంది. ఫ్లాగ్‌షిప్ ఫీచర్లతో, కాస్త తక్కువ ధరలో ఈ ఫోన్ మార్కెట్లోకి రానుండటంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. భారత మార్కెట్లో శాంసంగ్ గెలాక్సీ ఎస్25 ఎఫ్ఇ ధర సుమారు రూ. 60,000 లోపు ఉండవచ్చని టెక్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. లాంచింగ్‌కు ముందే ఈ ఫోన్ ఫీచర్లు లీకయ్యాయి. ప్రధాన స్పెసిఫికేషన్లు లీకుల ప్రకారం ఈ స్మార్ట్‌ఫోన్‌లో శక్తిమంతమైన ఎక్సినోస్ 2400 చిప్‌సెట్‌ను ఉపయోగించనున్నట్లు తెలుస్తోంది. ఇదే ప్రాసెసర్‌ను గెలాక్సీ ఎస్24, ఎస్24 ప్లస్ మోడళ్లలో కూడా వాడారు. 12జీబీ వరకు ర్యామ్, 256జీబీ ఇంటర్నల్ స్టోరేజ్‌తో ఈ ఫోన్ రానుంది. ఇందులో 120హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్‌తో కూడిన 6.7 అంగుళాల ఫుల్ హెచ్‌డి ప్లస్ అమోలెడ్ డిస్‌ప్లే ఉంటుందని సమాచారం.

## బెంగళూరులో ఐఫోన్ మూడో స్టోర్!

**బెంగళూరు, సెప్టెంబరు 1:** యాపిల్ కంపెనీ ఇప్పుడు సౌత్ ఇండియాలో తన మొదటి స్టోర్‌ని ఓపెన్ చేయనుంది. బెంగళూరులోని ఫీనిక్స్ మాల్ ఆఫ్ ఏసియాలో యాపిల్ హెబ్బల్ స్టోర్ మంగళవారం ప్రారంభిస్తోంది. భారతదేశంలో యాపిల్‌కి ఇది మూడో ఆఫీషియల్ స్టోర్. ముంబైలోని యాపిల్ , ఢిల్లీలోని యాపిల్ సాకేత్ తర్వాత ఇప్పుడు సౌత్ ఇండియాలోని బెంగళూరుకు వచ్చింది. త్వరలో పూణేలో యాపిల్ కోరెగావ్ పార్క్ ప్రాంతంలో నాలుగో స్టోర్ ఓపెన్ కానుంది. యాపిల్ హెబ్బల్ స్టోర్ బెంగళూరులోని ఫీనిక్స్ మాల్ ఆఫ్ ఏసియాలో ఫస్ట్ ఫ్లోర్‌లో ఉంది. మీరు మాల్ లోపలికి వెళ్లిన తర్వాత కుడి వైపు ఎస్కలేటర్ కనిపిస్తుంది. దాన్ని ఎక్కి ఫస్ట్ ఫ్లోర్‌కి వెళితే యాపిల్ హెబ్బల్ స్టోర్ కనిపిస్తుంది. బెంగళూరు ఇన్నోవేషన్ స్పిరిట్‌ని సెలబ్రేట్ చేసే వేదికగా యాపిల్ దీన్ని రూపొందించింది. ఈ స్టోర్‌లో 15 రాష్ట్రాల నుంచి వచ్చిన 70 మంది టీమ్ మెంబర్స్ మీకు బెస్ట్ షాపింగ్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వడానికి రెడీగా ఉన్నారు. మీరు ఏ ప్రొడక్ట్ గురించి అడిగినా, సరైన సలహాలు, సపోర్ట్ అందిస్తారు. యాపిల్ హెబ్బల్ స్టోర్ పూర్తిగా రిన్యూవబుల్ ఎనర్జీతో నడుస్తుంది. ఇది ఎన్విరాన్‌మెంట్ ఫ్రెండ్లీ స్టోర్. ఫోటోగ్రఫీ, వీడియో ఎడిటింగ్, కోడింగ్ లాంటి టాపిక్స్‌పై ఈ సెషన్స్ ఉంటాయి. స్మాల్ బిజినెస్ ఓనర్స్ కోసం బిజినెస్ ప్రోస్ టీమ్ రెడీగా ఉంది. డివైస్ సపోర్ట్, టూల్స్, గైడెన్స్‌తో మీ బిజినెస్‌ని బూస్ట్ చేసుకోవచ్చు. ఐఫోన్ 16 సిరీస్, ఐఫోన్ 15, యాపిల్ వాచ్, ఎయిర్ పాడ్స్, మ్యాక్‌లు, ఐప్యాడ్‌లు, యాపిల్ పెన్సిల్, హోమ్‌పాడ్ లాంటి యాపిల్ డివైస్‌లు, యాక్సెసరీస్ ఇక్కడ అందుబాటులో ఉన్నాయి.

# జిఎస్‌టి వసూళ్లు రూ.1.86 లక్షలకోట్లు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్ఠంగా ఉందనడానికి సంకేతంగా వస్తు, సేవల పన్ను (జిఎస్‌టి) వసూళ్లు మరోసారి రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. ఆగస్టు నెలలో జిఎస్‌టి ద్వారా ప్రభుత్వ ఖజానాకు రూ. 1.86 లక్షల కోట్లు సమకూరినట్లు కేంద్ర ప్రభుత్వం సోమవారం గణాంకాలు విడుదల చేసింది. గత ఏడాదితో పోలిస్తే ఇది 6.5 శాతం అధికం. వరుసగా ఎనిమిదో నెల జిఎస్‌టి వసూళ్లు రూ. 1.8 లక్షల కోట్ల మార్కును దాటడం దేశంలో పెరుగుతున్న ఆర్థిక కార్యకలాపాలకు అద్దం పడుతోంది. ఆగస్టు నెలలో దేశీయ లావాదేవీల ద్వారా వచ్చిన ఆదాయం 9.6 శాతం పెరిగి రూ. 1.37 లక్షల కోట్లకు చేరింది. అయితే, దిగుమతులపై పన్ను 1.2 శాతం తగ్గి రూ. 49,354 కోట్లుగా నమోదైంది. రీఫండ్స్ మినహాయించిన తర్వాత నికర జిఎస్‌టి ఆదాయం రూ. 1.67 లక్షల కోట్లుగా ఉందని, ఇది గత ఏడాదితో పోలిస్తే 10.7 శాతం వృద్ధిని సూచిస్తోందని ప్రభుత్వం తెలిపింది.

ఈ సానుకూల పరిణామాల నేపథ్యంలో జిఎస్‌టి మండలి త్వరలో సమావేశం కానుంది. ఈ సమావేశంలో పన్నుల హేతుబద్ధీకరణపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. చాలా వస్తువులపై 5 శాతం, 18 శాతం చొప్పున రెండు శ్లాబులను ప్రవేశపెట్టడం, సిగరెట్లు, పొగాకు, చక్కెర పానీయాల వంటి 'సిన్ గూడ్స్'పై 40 శాతం ప్రత్యేక పన్ను విధించడం వంటి ప్రతిపాదనలపై చర్చించనున్నారు. ఇదే సమయంలో, ప్రముఖ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ మోర్గాన్ స్టాన్లీ భారత ఆర్థిక వ్యవస్థపై తన అంచనాలను మరింత మెరుగుపరిచింది. ఏప్రిల్‌జూన్ త్రైమాసికంలో దేశ జిఎస్‌టి 7.8 శాతం వృద్ధిని నమోదు చేయడంతో, 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను భారత వృద్ధి రేటు అంచనాను గతంలోని 6.2 శాతం నుంచి 6.7 శాతానికి పెంచుతున్నట్లు తన నివేదికలో పేర్కొంది. రాబోయే పండుగల సీజన్, జిఎస్‌టి పన్నుల్లో కోతల అంచనాలు దేశీయ డిమాండ్‌కు ఊతమిస్తాయని, ఇది ఎగుమతుల్లో తగ్గుదలను భర్తీ చేస్తుందని మోర్గాన్ స్టాన్లీ అభిప్రాయపడింది. జిఎస్‌టి రేట్ల తగ్గింపు వల్ల వృద్ధి రేటుకు సుమారు 50 బేసిస్ పాయింట్ల (0.5%) మేర ప్రయోజనం చేకూరుతుందని అంచనా వేసింది.

# రూ2వేల కోట్లు దాటిన యుపిఐ లావాదేవీలు!



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** భారతదేశ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ అంటే యూపీఐ చారిత్రక మైలురాయిని అధిగమించింది. చరిత్రలో తొలిసారిగా ఒకే నెలలో 20 బిలియన్ల అంటే భారతీయ కరెన్సీలో రూ.2 వేల కోట్లు లావాదేవీల మార్కును దాటి సరికొత్త రికార్డు సృష్టించింది. ఆగస్టు నెలకు సంబంధించిన గణాంకాలను నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) సోమవారం విడుదల చేసింది. ఎన్‌పిసిఐ గణాంకాల ప్రకారం, ఆగస్టులో మొత్తం 20.01 బిలియన్ల యూపీఐ లావాదేవీలు జరిగాయి. జులై నెలలో నమోదైన 19.47 బిలియన్ల లావాదేవీలతో పోలిస్తే ఇది 2.8 శాతం అధికం. వార్షిక ప్రాతిపదికన చూస్తే ఈ వృద్ధి 34 శాతంగా ఉంది. ఇక లావాదేవీల విలువ పరంగా ఆగస్టులో రూ. 24.85 లక్షల కోట్లు నమోదైంది. గత ఏడాదితో పోలిస్తే ఇది 24 శాతం పెరుగుదల కావడం విశేషం. సగటున రోజుకు 645 మిలియన్ల లావాదేవీలు జరిగాయని ఎన్‌పిసిఐ తెలిపింది. గత కొన్ని నెలలుగా యూపీఐ లావాదేవీలు స్థిరంగా పెరుగుతున్నాయి. ఈ ఏడాది జూన్‌లో 18.40 బిలియన్ల లావాదేవీలు వాటి విలువ రూ. 24.04 లక్షల కోట్లు నమోదు కాగా, జులైలో అది 19.47 బిలియన్లకు అంటే వాటి విలువ రూ. 25.08 లక్షల కోట్లకు చేరింది. ఇదే ఊపును కొనసాగిస్తూ ఆగస్టు 2న ఒకే రోజు 700 మిలియన్ల లావాదేవీలతో మరో రికార్డును కూడా యూపీఐ సాధించింది. ఇటీవల ఎస్బీఐ రీసెర్చ్ విడుదల చేసిన నివేదిక ప్రకారం, డిజిటల్ చెల్లింపుల్లో మహారాష్ట్ర అగ్రస్థానంలో నిలిచింది. జులై నెలలో మొత్తం లావాదేవీల్లో మహారాష్ట్ర వాటా 9.8 శాతంగా ఉండగా, కర్ణాటక 5.5 శాతం, ఉత్తరప్రదేశ్ 5.3 శాతంతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ముఖ్యంగా వినియోగదారుల నుంచి వ్యాపారులకు చేసే పీ2ఎం చెల్లింపులు గణనీయంగా పెరిగాయని ఈ నివేదిక వెల్లడించింది. 2020 జూన్ లో మొత్తం లావాదేవీల్లో వీటి వాటా కేవలం 39 శాతంగా ఉండగా, ఈ ఏడాది జులై నాటికి అది 64 శాతానికి పెరిగింది. దేశంలో చలామణిలో ఉన్న నగదు (సిఐసి) వృద్ధి కంటే యూపీఐ లావాదేవీల వృద్ధి చాలా వేగంగా ఉందని,



## లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబయి, సెప్టెంబరు 1:** నష్టాలబాటలో గతవారం మొత్తం కొనసాగిన స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాలతో మెరిసాయి. జిఎస్‌టి సంస్కరణలు, అంచనాలకు మించిన జిడిపి గణాంకాలువంటి అంశాలు మార్కెట్ సెంటిమెంట్‌కు మద్దతిచ్చాయి. దీనితో సెన్సెక్స్,నిఫ్టీసూచీలు లాభాల్లోనే ముగిసాయి. సెన్సెక్స్ 500 పాయింట్లకు పైగా లాభపడితే నిఫ్టీ 24,600కిపైగా దూసుకుపోయింది. ఉదయం 79,828.99 పాయింట్లవద్ద ప్రారంభం అయిన సెన్సెక్స్ తొలుత కొంత హెచ్చుతగ్గులకు లోనయింది. తర్వాత కీలక రంగాల షేర్లలో కొనుగోళ్లు మార్కెట్‌ను ముందుకు లాగాయి. దీనితో ఇంట్రాడేలో 80,406 పాయింట్ల గరిష్టానికి చేరిన సూచీ చివరకు 554.84 పాయింట్లు లాభపడి 80,364.49 వద్ద ముగిసింది. అటు నిఫ్టీ 198.20 పాయింట్లు పెరిగి 24,625.05 వద్దస్థిరపడింది. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 7.8శాతం జిడిపి వృద్ధినమోదయింది. షాంగై సహకార సదస్సులో ప్రధానిమోడీ పాల్గొనడం, ట్రంప్ టారిఫ్‌లు, రాజకీయ భౌగోళిక ఉద్రిక్తతల తరుణంలో ఈ పరిణామాలు ఆసక్తిగా మారాయి. ట్రంప్ ట్యారిఫ్‌లు చట్టవిరుద్ధం అంటూ అమె రికా కోర్టు ఇచ్చిన తీర్పుకూడా మార్కెట్లను ప్రభావితంచేసింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps